

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

29-7-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 179, పేజీలు : 10+4 వెల : 6.50


అంతరిక్ష పరిశోధనలో ఇస్రో ముందడుగు 5లో

నేడు మణిపూర్‌కు ఇండియా కూటమి బృందం

# వరద బాధితులకు పూర్తి సాయం



## ముంపు ప్రాంతాల వారిని సురక్షితంగా తరలింపు

## కచ్చా ఇళ్లు దెబ్బతింటే రూ.10 వేలు

## సహాయక చర్యలకు రూ.12 కోట్లు: సీఎం జగన్

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో గోదావరి,కృష్ణా నదులకు భారీ వచ్చిన చేరుతున్న వరదలు వచ్చిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని. ముంపు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సీఎంజగన్మోహనరెడ్డి ఆదేశించారు.తీవ్ర వర్షాలు, వరదలతో ప్రభావితమైన గోదావరి జిల్లాలకు అత్యవసర సహాయక చర్యలు నిమిత్తం రూ.12 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అల్లూరి సీతారామరాజు, అంబేద్కర్ కోనసీమ, ఏలూరు జిల్లాకు రూ.మూడు కోట్లు చొప్పున, పశ్చిమగోదావరికి రూ.రెండుకోట్లు, తూర్పుగోదావరి జిల్లాకు రూ.కోటి కేటాయించామన్నారు. సహాయక చర్యలు నిమిత్తం ఈ నిధులు కేటా యించినట్లు తెలిపారు.గోదావరి నదితో పాటు, కృష్ణానదికి వరద ఉధృతి పెరుగుతున్నందున ఆ తీరవాసులను విషయంలో పూర్తి శ్రద్ధను పెట్టాలన్నారు. వరదల వలన ప్రాణనష్టం జరుగకూడదన్నారు. ఎక్కడిక్కడి అక్కడ ఆశ్రిత ప్రాంతాలను ఏర్పాటు చేసి,అన్ని సదుపాయాలు బాధితులకు కల్పించాలన్నారు. భారీ వర్షాలు,ప్రభావిత జిల్లాల్లో తాజా పరిస్థితులపైన,అధికారులు తీసుకుంటున్న సహాయక చర్యలపైన సీఎం జగన్ తన వ్యక్తిగత కార్యాలయంలో వర్చువల్ విధానంలో అన్ని జిల్లా కలెక్టరులతో సమీక్షలను నిర్వహించారు. ఆయా ప్రాంతాల వరద పరిస్థితులను,వానలకు దెబ్బతిన్న రోడ్లు,పొలాలు,ఇతర ఆస్తినష్టం వివరాలు తెలుసుకుంటున్నారరు.గోదావరి వరదల విషయంలో అప్రమత్తంగా ఉండాలనారు.దాదాపు 15లక్షలకుపైగా కూసెక్కుల నీరు నదిలో చేరుతున్నందున లోతట్టు గ్రామాలకు ముంపు అవకాశం ఉన్నందున వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. అధికారులు అంత బాధ్యతగా బాధితులకు రక్షణ కల్పించాలన్నారు. ఎన్టీఆర్ఎఫ్ బృందాలు ఉన్నాయన్నారు.లైన్ డిపార్ట్‌మెంట్లు ప్రత్యామ్నాయాలతో సిద్ధంగా ఉండాలన్నారు.కంట్రోల్ రూమ్ ్స సమర్ధవంతంగా పనిచేయాలన్నారు.ఇవి 24గంటలు పనిచేయాలన్నారు.ముంపు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలను సురక్షితంగా తరలించాలన్నారు.సహాయక శిబిరాల్లో మంచి నీరు, మంచి ఆహారం,ఇతర సౌకర్యాలతో ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.బాధితుల పట్ల మావనతా దృక్పథంతో వ్యవహరించాలన్నారు.సహాయక శిబిరాల్లో ఆరోగ్యకార్యకర్తలు అన్ని మందులతో సిద్ధంగా ఉండి వైద్యసేవలు అందించాలన్నారు.ప్రతి విలేజీ క్లినిక్,పీహెచ్‌సీ.సీహెచ్‌సీల్లో అన్ని మందులు ఉండాలన్నారు.నిత్యావసర సరుకులు సంబంధించి కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అవసరమైన సరుకులు నిల్వ ఉంచేలా చూసుకోవాలన్నారు.పారిశుధ్యం బాగుండేలా చర్యలు తీసుకోవాలన్నారు.కరెంటు సరఫరాకు అంతరాయం వచ్చిన నేపథ్యంలో అత్యవసర సర్వీసులు నడిచేందుకు వీలుగా జనరేటర్లను అందుబాటులో ఉంచుకొండి,మంచినీటి కోసం ట్యాంకర్లును సిద్దం చేసుకోవాలన్నారు.శిధిలావస్థలో ఉన్న నిర్మాణాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. చెరువులు,ఇరిగేషన్ కాల్వలు ఎక్కడ బలహీనంగా గమనించి వాటిని ≫2

# వర్షాలు తగ్గుముఖం

## పలు జిల్లాల్లో పొడి వాతావరణం

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో అల్పపీడనం బలహీనపడటంతో ఏపీలో వర్షాలు తగ్గుముఖం పట్టాయి. శుక్రవారం రాష్ట్రంలో పలుజిల్లాల్లో పొడి వాతావరణం నెలకొంది.అక్కడక్కడ తెలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి.విజయవాడ(అమరావతి) వాతావరణం కేంద్రం తెలిపిన సమాచారాన్ని అనుసరించి ఉత్తరాంధ్రకు అనుకుని దక్షిణ ఒడిశా, దాని పొరుగు ప్రాంతాలపై విస్తరించిన అల్పపీడనం క్రమంగా బలహీనపడుతుంది.ఇది ప్రస్తుతందక్షిణ ఒడిశా,దానికి అనుకుని ఉన్న ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్‌పై కేంద్రీకృతమైంది.దీని ప్రభావంతో తేలిక పాటి వానలు పడే అవకాశాలున్నాయి. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో రాష్ట్రంలో క్రమంగా వాగులు,వంకలు,ఉపనదులు నిండుగా ప్రవహిస్తున్నా,వరద ఉధృతి బాగా తగ్గాయి. గత ఐదురోజుల పాటు కురిసిన వర్షాలకు గోదావరినది సమీప ప్రజలు ఇబ్బందులు పడ్డారు,బహ్యాప్రపంచంతో సంబంధాలు లేని స్థితిలో కొన్ని గ్రామాలు జలదిగ్బంధనమయ్యాయి. క్రమంలో ఆ పరిస్థితుల్లో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఎన్టీఆర్, కృష్ణా, అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదా వరి,ఏలూరు,కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి జిల్లాల్లోని 42 మండలాల్లో పలు గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి.వర్షాలు తగ్గుముఖం పట్టి,వరద నీరు తీసివేయడంతోఈ గ్రామాలకు తిరిగి సంబంధాలను పునరుద్దరిచే ప్రయత్నాలను ఈ గ్రామాలకు విద్యుత్తు సరఫరాను పునరుద్దరించే ప్రయత్నం ≫2



శుక్రవారం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్‌చే ప్రమాణం చేయిస్తున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

# హైకోర్టు కొత్త సిజె ధీరజ్‌సింగ్ ప్రమాణం

## ఘనంగా సన్మానించిన సీఎం జగన్

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి(సీజే)గా జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రమాణ స్వీకారం చేసారు. విజయవాడలో తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారానికి ముందు గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం జగన్‌లు జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్‌కు పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపారు.ప్రమాణం చేసిన అనంతరం జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ బాధ్యతల పత్రాలపై సంతకం చేసారు. ఆపై సీఎం జగన్ నూతన సీజెగా బాధ్యతలు చేపట్టిన ధీరజ్‌సింగ్ ఠాకూర్‌కు శాలువా కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఏపీ శాసనసభలో విపక్షనేత నారా చం ద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, హోంమంత్రి తానేటి వనిత, జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు శాసనమండలి చైర్మన్ కొయ్యేమోషన్‌రాజు,డిప్యూటీ చైర్మన్ జకియా ఖానం, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.అనంతరం హైటీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం జగన్‌లతో జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రత్యేకంగా ముచ్చటించారు,ఏపీ హైకోర్టు నూతన సిజెగా బాధ్యతలను స్వీకరించిన జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ జమ్మూ కాశ్మీరుకు చెందిన వారు. ఆయన బాంబే హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తూ పదోన్నతిపై సీజెగా ఏపీ హైకోర్టుకు వచ్చారు. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ టీఎస్ ఠాకేర్‌కు జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ తమ్ముడు.ఆయన 1964 ఏప్రిల్ 25న జన్మించారు.1989 అక్టోబరు 18న ఢిల్లీ జమ్ము కాశ్మీరు బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు.2011లో సీనియర్ న్యాయవాది హోదా పొందారు.2013 మార్చి8న జమ్మూ కాశ్మీర్ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.2022 జూన్10న బాంబే హైకోర్టుకు బదిలీ అయ్యారు. అక్కడ ఆయన సేవలను అందించారు. ఏపీ హైకోర్టులో నిబంధనలను అనుసరించి 37మంది న్యాయమూర్తులుఉండవచ్చు.సీజెగాజస్టిస్ ధీరజ్‌సింగ్‌ఠాగూర్ రాకతో న్యాయమూర్తుల ≫2



అయితవరం వద్ద రోడ్డుపైకి మున్నేరు వరద చేరిన కారణంగా నిలిచిన రాకపోకలు

# జాతీయ రహదారిపై ఇంకా వరద

## హైదరాబాద్-విజయవాడ నడుమ నిలిచిన వాహనాల రాకపోకలు

## నందిగామశివారు అయితవరం వద్ద బారులు తీరిన వాహనాలు

**విజయవాడ,జూలై28, ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ,హైదారాబాద్ నడుమ 65వ జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు రెండురోజులుగా నిలిచిపోయాయి.మున్నేరు జాతీయరహదారిపై పొంగి ప్రవహించడంతో ఈ పరిస్థితి ఏర్పడింది.ఎగువ ప్రాంతాలను భారీగా వస్తున్న వాన నీటితో కృష్ణ ఉపనది మున్నేరు ఉప్పొంగుతుంది. మున్నేరు వరద ఉధృతిభారీగా పెరిగడంతో ఎన్టీఆర్ జిల్లా నందిగామ సమీపంలో అయితవరం వద్ద 65వ జాతీయ రహదారిపై భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది.ఈ ప్రాంతంలో మున్నేరు పొంగేంత వర్షాలు లేనప్పటికి ఎగువ ప్రాంతాల్లో వానలకు ఉపనదికి నీటి వెల్లువగా భారీగా వస్తుంది.వత్స వాయి.పెనుగంచిప్రోలు,నందిగామల దగ్గర మున్నేరు వరద ఉధృతి అధికంగా ఉంది.నిన్న వరద ఉధృతి తగ్గుతుందనుకుంటున్న నేపథ్యంలో మధ్యాహ్నాం నుంచి వరద ఉధృతి బాగా పెరిగింది. కీసర దగ్గర వంతెన దిగువన భారీగా వరద నీరు చేరి,కృష్ణానది వైపుకు వెళ్తుతుంది.మున్నేరు వరద అంతంతకు పెరిగి అయితవరం వద్ద వరద నీరు మూడు అడుగులకుపైగా ప్రవహిస్తుంది.సమీప పంటపొలాలు ముంపునకు గురయ్యాయి.ఈ క్రమంలో ప్రమాదాన్ని పసిగట్టిన ఇరిగే షన్ అధికారులు,జిల్లా కలెక్టరు ఆదేశాలను అనుసరించి దిగువన ప్రకాశం బ్యారేజీ వద్ద ≫2

# ఆధ్యాత్మిక నగరానికి వరద ముప్పు తప్పదా?



## ఆక్రమణల్లో కాలువలు, గుంటల్లో కాలనీలు

**తిరుపతి,జులై 28ప్రభాతవార్తప్రతినిధి:** వరుసగా నాలుగైదు రోజులు భారీ వర్షాలు కురిస్తే తిరుపతిలో వరదనీరు ప్రవహించలేని దుస్థితి ఉంది. ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త.ప్లాస్టిక్ కవర్లతో ప్రధాన మురికికాలువలు పేరుకుపోవడం, కాలనీల్లో మురికినీటి కాల్వలు చాలావరకు వెడల్పులేకపోవడం వంటి ప్రధాన సమస్యలు నేటికీ ఎదురవుతున్నాయి. కుచించికుపోయినకాల్వలు, ప్లాస్టిక్‌తో పేరుకుపోయిన కాల్వలతో ప్రమాదం తప్పదనే సంకేతాలు,హెచ్చరికలు ఉన్నాయి. ఈ విషయం ఇప్పుడు అటు నగరవాసులను, ఇటు నగరపాలక అధికారులను కలవరపరుస్తోంది. తెలంగాణారాష్ట్రం హైదరాబాద్ నగరంలో వరదలకు నీరు రోడ్లపై మనిషిలోతులో నిల్వతో ఇళ్ళన్నీ నీళ్ళలోనే ఉండటం వింటున్నాం. ఈ నేపథ్యంలో తిరుపతిపుణ్యక్షేత్రంలో కూడా వరదనీటితో ముప్పు తప్పదనే ఆందోళన సీనియర్ సిటిజన్లు, పర్యావరణ ≫2


# వరదలకు భారీగా పంట నష్టం 2లో

# 5 కోట్ల ప్రజల కల దుర్మార్గుల చేతిలో బలి

## రివర్స్ పోకడలతో 'పోలవరం' సర్వనాశనం

## ముంపు బాధితులను ముంచేసిన ప్రభుత్వం

## మీడియా సమావేశంలో చంద్రబాబు ధ్వజం



**అమరావతి, జూలై 28, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధ నిర్ణయాలు, రివర్స్ పోకడల కారణంగా జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు సర్వనాశనం అయ్యిందని తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు. పోలవరం ప్రాజెక్టుకు జగనే శని అని ఆయన ఆరోపించారు. రివర్స్ టెండర్లు అంటూ ప్రాజెక్టులను, రాష్ట్రాని రివర్స్ చేశారని చంద్రబాబు మండిపడ్డారు.శుక్రవారం పార్టీ కేంద్రకార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. డయాఫ్రం వాల్ కొట్టుకుపోవటానికి జగన్ మూర్ఖపు నిర్ణయాలే కారణమని, రాష్ట్ర ప్రభుత్వ తప్పిదాలను అన్ని వ్యవస్థలు తప్పుపట్టాయని ఆధారాలతో సహా వివరిం చారు. పోలవరం విధ్వంసంపై మా ప్రశ్నలకు ఎదురుదాడి చేయటం కాదని, సమాధానం చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టిడిపి హయాంలో పోలవరం ప్రాజెక్టు రూ.11,537 కోట్లు ఖర్చు చేస్తే, వైకాపా ప్రభుత్వం రూ.4611 కోట్లు మాత్రమే ఖర్చుచేసిందన్నారు. ప్రతిపక్ష నేతగా పోలవరం ముంపు బాధితులకు పరిహారంపై ప్రగల్బాలు పలికిన జగన్ నేడు ముందపు బాధితులను ముంచేశారని మండిపడ్డారు. నదుల నుసంధానంతో రాష్ట్రం మెడలో మణిహారం వేద్దాం అని తాను భావిస్తే ఆ కలను జగన్ నాశనం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో నాటి నుంచి నేటి వరకు జరిగిన సంఘటనలను, ప్రోగ్రెస్‌ను చంద్రబాబు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. 2020కి పూర్తి కావాల్సిన ప్రాజెక్టు ఎందుకు ఆలస్యం అవుతోంది.. సాంకేతికంగా జరిగిన తప్పులకు కారకులు ఎవరు.. ≫2






హైకోర్టు కొత్త ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్‌ను సన్మానిస్తున్న సీఎం జగన్

# హైకోర్టు కొత్త సిజె ధీరజ్‌సింగ్ ప్రమాణం

>> సంఖ్య 28కి చేరింది. ఏపీ హైకోర్టు సీజెగా వ్యవహరించిన ప్రశాంతకుమార్ మిశ్రా సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఆయన స్ధానంలో యాక్టింగ్ సీజెగా నిన్నటి వరకు ఆకుల వెంకట శేషసాయి వ్యవహరించారు. పూర్తిస్దాయి సీజెగా జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ నేటి నుంచి వ్యవహరిస్తారు.

# వరద బాధితులకు పూర్తి సాయం

>> పటిష్టం చేయాలన్నారు. వరద కారణంగా జరిగే నష్టాలపై ఎప్పటికప్పుడు నివేదికలుండాలన్నారు. నది తీరాల్లో, ముంపు ప్రాంతాల్లో పడవలు అందుబాటులో ఉండాలన్నారు. ఈ విషయంలో ప్రకృతి విపత్తుల శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. కృష్ణానది వరదల విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉందన్నారు. మున్నేరు వరద ఉధృతికి జాతీయ రహదారిపై ఏర్పడిన పరిస్దితులపై అధికారులు తీవ్ర స్ధాయిలో స్పందించాలన్నారు. మున్నేటి తీరంలోని కంచల గ్రామ ప్రజలను సురక్షిత ప్రాంతాలకు అవసరాన్ని అనుసరించి తరలించాలన్నారు. కృష్ణానది తీర ప్రాంతాలను అప్రమత్తం చేయాలన్నారు. గోదావరి, కృష్ణా వరద ప్రాంత ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు, వారికి నిత్యావసర వస్తువులు, ఆర్దికసహకారాన్ని అందించాలని సీఎం జగన్ ఆదేశించారు. వరద ముంపు ప్రాంతాల ప్రజలను అవసరయమైతే హెలికాప్టర్ల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సీఎం జగన్ ఆదేశించారు. నిత్యావసరాలు అందరికి అందజేయాలన్నారు. ఇప్పటికే లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇళ్ళుఖాళీ చేసి పునరావాస కేంద్రాలకు పంపించాలన్నారు. అవసరం అనుకుంటే పరిస్దితిని అంచనా వేసుకొని మిగిలిన ప్రజలను కుడా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సీఎం జగన్ తెలిపారు. సహాయక శిబిరాలనుంచి తిరిగిఇళ్ళకు పంపించేటప్పుడు కుటుంబానికి రూ.2వేలు, వ్యక్తులైతే వారికి రూ.1000లు ఇవ్వాలన్నారు. కచ్చా ఇళ్ల విషయంలో కలెక్టర్లు మానవీయ దృక్పథంతో ఉండాలన్నారు. కచ్చా ఇళ్ళు ఉన్న ప్రతి ఒక్కరికి రూ.10వేలు ఇవ్వాలన్నారు. హోంమం త్రి తానేటి వనిత, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, టీజీపీ కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ జి, సాయి ప్రసాద్, పురపాల పట్టణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి వై. శ్రీలక్ష్మి, వ్యవసాయ శాఖ ఎస్‌సీఎస్ గోపాలకృష్ణదివ్వేది, ఇంధనశాఖ ఎస్‌సీఎస్ కె, విజయానంద్, పౌరసరఫరాల కమిషనర్ హెచ్, అరుణ్‌కుమార్, అండ్‌అండ్‌బీ కార్యదర్శిసీఎస్ ప్రధ్యుమ్న తదితరులుసమావేశంలో పాల్గొన్నారు.

# 5 కోట్ల ప్రజల కల దుర్మార్గుల చేతిలో బలి

>> ప్రాజెక్టు విషయంలో జగన్ ప్రభుత్వం వరుసగా తీసుకుంటున్న నిర్ణయాలతో నష్టాలు జరిగాయని వివరిస్తూ ప్రభుత్వాన్నిప్రశ్నించారు. రాష్ట్ర ప్రజల తరతరాల ఆకాంక్ష పోలవరం అని అన్నారు. బ్రిటీష్ పాలకులు 1941లో పోలవరం నిర్మాణంపై ఆలోచన చేశారని అన్నారు. ఎక్కువ ఖర్చు అవుతుందని కొన్ని కారణాలతో విరమించుకున్నారని అన్నారు. దేశంలోని పుణ్య నదుల్లో పవిత్ర గోదావరి ముఖ్యమైందని, గంగా, కావేరి అనుసంధానంతో దేశానికి మంచి జరుగుతుందని వాజ్‌పేయ్ ప్రభుత్వానికి చెప్పానని అన్నారు. దానిపై ఎన్డీఏ ప్రభుత్వం సురేష్ ప్రభు ఆధ్వర్యంలో ఒక టాస్క్‌ఫోర్స్ కమిటీ వేసిందన్నారు. ఏ పైనా శ్రద్ధ పెట్టిచేస్తే ఫలితాలు అద్భుతంగా ఉంటాయన్నారు. రాష్ట్రంలో నదుల అనుసంధానం చేయాలన్న ప్రగాఢ ఆకాంక్షతోన పోలవరం నిర్మాణానికి సిద్ధపడ్డానని అన్నారు. అలాంటి ప్రాజెక్టును దుర్మార్గులు అహంకారంతో చేజేతులా నాశనం చేశారన్నారు..

194 టిఎంసీల నీటి సామర్ధ్యంతో పోలవరం నిర్మాణం మొదలు పెట్టామన్నారు. మరో 200 టిఎంసిల నీటిని సద్వినియోగం చేసుకునే అవకాశం ఉందన్నారు. 7.2 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని, 28.50 లక్షల మంది జనాభాకు మంచినీరు అందుతుందన్నారు. 23.50 లక్షల ఎకరాలను ఆయకట్టును స్థిరీకరించవచ్చున్నారు. 960 మెగావాట్ల జలవిద్యుత్ ఉత్పత్తి, పరిశ్రమలకు సమృద్ధిగా నీరు అందించటంతోపాటు, వాటర్ టూరిజం, అభివృద్ధికి అపార అవకాశాలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లకు నీళ్ల అందించవచ్చున్నారు. ఎపికి పోలవరం లైఫ్‌లైన్‌అని.. పెద్దఆస్తి అన్నారు. 5కోట్లప్రజల కలని ఆకల సాకార మయ్యే వేళ దుర్మార్గుల చేతిలో బలపోయిం దన్నారు.

**టిడిపి హాయాంలోనే పోలవరం పురోగతి:** తాను సిఎం అవుతూనే పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై ఆలోచించానని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వాన్ని కలిసి ప్రాజెక్టు నిర్మాణానికి అత్యంత కీలమైన 7 ముంపు మండలాలను తెలంగాణ నుంచి ఎపిలో కలపాలని కేంద్రప్రభుత్వాన్నికోరారని అన్నారు. ఆ 7 మండలాలు రాకపోతే ప్రాజెక్టు పూర్తికాదని, ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయలేను అని భావించానని అన్నారు. అందుకే ముంపు మండలాలను విలీనం చేస్తే తప్ప సిఎంగా ప్రమాణ స్వీకారం చేయనని చెప్పానన్నారు. 7 మండలాలను ఎపిలో కలుపుతూ ఆర్డినెన్స్ జారీచేశారన్నారు. తెదేపా చిత్తశుద్ధికి, ఎన్డీఏ సహకారానికి ఇదే నిదర్శనమన్నారు. పాలనా పగ్గాలు చేపట్టాక అనేక సమస్యలున్నాయని, కానీ వాటిని అధిగమించి ప్రాజెక్టు నిర్మాణాన్ని 72శాతం పూర్తిచేశామన్నారు. రూ.11,537 కోట్లు ఖర్చుపెట్టామన్నారు. డిపిఆర్ -2 రూ.55,548 కోట్లకు సాంకేతిక కమిటీ ఆమోదం పొందేలా చేశామన్నారు. నెలకు రెండు పర్యాయాలు ప్రాజెక్టును తాను సందర్శించానని అన్నారు.

**వైఎస్ నిర్వాకంతో ప్రాజెక్టు పదేళ్లు ఆలస్యం:** 2004లోరాజశేఖర్‌రెడ్డి సిఎం అయ్యాక ప్రాజెక్టు నిర్మాణ పనులను మధుకాన్, శీనయ్య అండ్ కంపెనీకి కట్టబెట్టారని, 2009లో రెండు సంస్థల్ని రద్దు చేశారని, ప్రాజెక్టు హెడ్ వర్క్స్ పనులు నిర్లక్ష్యం చేశారన్నారు.. కేవలం కాలువల తవ్వకంపై దృష్టిపెట్టారన్నారు. రైతులకు, నిర్వాసితులకు రూపాయి పరిహారం ఇవ్వలేదన్నారు. పొరుగు రాష్ట్రాలతో ఏర్పడ్డ వివాదాలిను పరిష్కరించలేదన్నారు. 2004 నుంచి 2014 వరకు కేవలం 5శాతం పనులే జరిగాయన్నారు.

**జగన్ అడుగుపెట్టాక పోలవరంకు దుర్గతి:** ఈ సిఎం వచ్చీరాగానే రివర్స్ టెండరింగ్ అంటూ ప్రాజెక్టు వ్యయం తగ్గిస్తానని ఇన్ని వందల కోట్లు తగ్గాయని ప్రగల్బాలు పలికారని, అలా చేయవద్దని చెప్పినా వినలేదన్నారు.. పాత అనుభవాలను దృష్టిలోపెట్టుకుని ఆలోచించాలని చెప్పినా ఖాతరు చేయకుండా, మూర్ఖత్వంతో ముందుకెళ్లారని అన్నారు. పనులు చేస్తున్న కాంట్రాక్టు సంస్థ పనితీరు సంతృప్తికరంగా ఉందని మార్చవద్దని 2019 ఆగస్టు 13న పోలవరం ప్రాజెక్టు అథారిటీ పిపిఏ చెప్పిందన్నారు. 2009లో వైఎస్ కాంట్రాక్టు సంస్థను మార్చటం వల్ల పనులు నిలిచిపోయాయని చెప్పిం దన్నారు. చివరకు ఒక దుర్మార్గుడి మూర్ఖత్వానికి పోలవరం బలైందన్నారు.

# ప్రకాశం బ్యారేజీకి భారీగా వచ్చి చేరుతున్న వరద

**విజయవాడ, జూలై 28, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద నీరు వచ్చి చేరుకుంటుంది. బ్యారేజ్ వద్ద 12 అడుగుల నీటి మట్టాన్ని నిలువ చేస్తూ అదనపు నీటిని అధికారులు సముద్రంలోకి విడుదల చేస్తున్నారు, డెల్టా కాలువలకు పూర్తిగా నీటి సరఫరాని అధికారులు నిలిపివేసారు. అధికారులు ప్రకాశం బ్యారేజీ 50 గేట్లు ఆరు అడుగులు మేరకు ఎత్తివేసారు. 20గేట్లను 5 అడుగులు మేరకు ఎత్తి 2,50,000 వేల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేసారు. ప్రకాశం బ్యారేజీ దిగువన ఉన్న లంకభూములను నదీ పరివాహక ప్రాంత అధికారులను రెవెన్యూ అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజీకి నీరు విడుదలవుతున్న నేపథ్యంలో దిగువ లోతట్టు ప్రాంతాల్లో అధికార యంత్రాంగం భద్రతా చర్యలు తీసుకుంది. ఇక కృష్ణా నది ఉప నది మున్నేరు వరద పెరుగుతూనే ఉందని సీడబ్ల్యూసీ అధికారులు తెలిపారు. కృష్ణకు వరద వస్తున్న నేపథ్యంలో నదీ ఘాట్‌ల్లోకి ప్రజలను అనుమతించడం లేదు. భవానీ ఐ ల్యాండ్‌కు పర్యాటకులను అనుమతించడం లేదు. కృష్ణనది బ్యారేజీ ఎగువన ఏటూరు, కోడవటికల్లు, కాసర బాదా, రామన్నపేట సమీపంలో పొంగి ప్రవహిస్తుంది. ఈ తీరాలకు ప్రజలను అనుమతించడంలేదు.



శుక్రవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరై అభినందనలు తెలుపుతున్న టిడిపి అధినేత చంద్రబాబు



నందిగామ శివారుల్లో అయితవరం వద్ద 65వ జాతీయ రహదారిపై పొంగి ప్రవహిస్తున్న మున్నేరు

# జాతీయ రహదారిపై ఇంకా వరద

>> కృష్ణానది నీటి సముద్రంలోకి నీటి వదిలేసారు. దాదాపు అన్ని గేట్లు పూర్తిస్దాయిలో ఎత్తేసారు. అయితే మున్నేటి వరద ఉధృతి ఎగువ నుంచి వస్తున్న నీటితో ఇంకా భారీగానే కొనసాగుతుంది. అయితవరం వద్ద నీరు రోడ్డుపైన భారీగా నీటి పారుదల ఉంది. రోడ్డుపై నుంచి వరద నీరు భారీగా పెరుగుతుండటంతో వాహనాల రాకపోకలను నిలిపివేసారు. దీంతో విజయవాడ నుంచి హైదారాబాద్‌తో సహా తెలంగాణా ప్రాంతాలకు వెళ్ళే బస్సులు, భారీ వాహనాలన్ని కీసర వంతెన నిలిచిపోయాయి. ఇటు అయితవరం నుంచి నందిగామ వరకు వాహనాలు నిలిచిపోయాయి. వివిధ ప్రాంతాలనుంచి వచ్చే, వెళ్ళే విద్యార్దులు వాహనాల్లోనే ఉండి పోయారు. వారికి నందిగామ ఎంఎల్ఏ మొండితోక జగన్మోహనరావు, ఎంఎల్‌సీ మొండితోక అరుణ్‌కుమార్‌లు స్వయంగా వైకాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి సహాయక చర్యలు అందిస్తున్నారు. కొన్ని వాహనాలను మధిర మీదుగా తరలించే ఏర్పాట్లుచేసారు. అటువైపు నిలిచిన వాహనాలను కంచికచర్ల మీదుగా తెలంగాణా ప్రాంతాలకు మరలిస్తున్నారు, శుక్రవారం మున్నేటి వరద తగ్గుముఖం పడుతున్నప్పటికి వాహనాల రాకపోకలకు అనువగా లేదు, ఈ పరిస్దితులలో ఆర్టీసీ బస్సులను నందిగామ నుంచి విజయవాడ, హైదారాబాద్‌లకు మధిర రోడ్డు మీదుగా మళ్ళిస్తున్నారు. మధిర మీదుగా వాహనాలు వైరా రోడ్డు నుంచి చిల్లకల్లు చేరుకుని హైదారాబాద్‌కు వైపుకు వెళ్తున్నాయి. మధిర నుంచే ఎర్రుపాలెం మీదుగాను, కంచికచర్ల మీదుగాను వాహనాలను మళ్ళిస్తున్నారు. కీసర దగ్గరనుంచి నందిగామకు వచ్చే వారిని కొత్త కంచల, ముప్పాళ్ళ దారిలో వాహనాల్లో తరలిస్తున్నారు. అత్యవసర పరిస్దితుల్లో వైద్యసేవలకు వచ్చే వారిని జాతీయరహదారి అధీకృత సంస్దకు చెందిన ఉద్యోగులు టాక్టర్ క్రేన్‌పై దిగువ కీసర నుంచి అయితవరం శివారులకు తరలిస్తున్నారు. 65వ జాతీయ రహదారిపై రాకపోకలు బంద్ అయినప్పటికి బస్సులు, కార్లు, ఆటోలను వేరే దారుల్లో వెళ్ళేందుకు పోలీసులు అనుమతిస్తున్నారు. లారీలు, ట్యాంకర్లు, ఇతర భారీ వాహనాలను మాత్రం నందిగామ, అటు కీసర దగ్గర నిలిపివేస్తున్నారు. జాతీయరహదారిపై మున్నేరు వరద పరిస్థితి ఇలా ఉంటే నందిగామ, గ్రామీణ ప్రాంతాల్లోని పొలాలు నీటమునిగాయి. పట్టణంలోని శివారు ప్రాంతాల్లో మున్నేరు వాగునీరు చేరడంతో ఇళ్ళు నీట మునిగాయి. నందిగామ ఎంఎల్ఏ మొండితోక జగన్మోహనరావు, ఎంఎల్‌సీ మొండితోక అరుణ్‌కుమార్‌లు స్వయంగా జాతీయ ప్రకృతి వైపరీత్యాలు. విపత్తుల సిబ్బందితో కలిసి సురక్షిత ప్రాంతాలకు పడవల్లోను. భుజాలపైన వేసుకుని తీసుకుని వచ్చారు. ఎగువ ప్రాంతాలనుంచి వరద నీరు రావడం తగ్గుతున్నందున జాతీయరహదారిపై ప్రవహాం ఈ సాయంత్రానికి తగ్గే అవకాశం ఉందని అధికారులు తెలిపారు

**వాహనాల రాకపోకలకు అనుమతి**

హైదారాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై వరద ప్రవహిం తగ్గింది, మున్నేరు ఉపనదికి వరద ఉధృత్తి తగ్గడంతో అయితవరం దగ్గర ఆగిన వాహనాలను శుక్రవారం రాత్రి నుంచి పునరుద్ధరించారు. వరద తగ్గుముఖం పట్టడంతో జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలను అనుమతిస్తున్నారు. మొదట హైదారాబాద్ నుంచి విజయవాడ వెళ్లే వాహనాలను అనుమతించారు. పోలీసులు దగ్గరుండి ఒక్కో వాహనాన్ని పంపిస్తున్నారు.

# వరదలకు భారీగా పంట నష్టం

**విజయవాడ, జూలై 28, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఎడతెరిపిలేని వానలు, గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, ఉత్తరాంధ్ర జిల్లాల్లో భారీపంట నష్టం వాటిల్లింది. కోస్తాలోను, కృష్ణాజిల్లాల్లో భారీగా వారి నారుమళ్ళు దెబ్బతిన్నాయి. అరటితోటలు నీటి మునిగి ధ్వంసమయ్యాయి. ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో పత్తి చేలు మొక్కదశలో వాననీటి మునిగి కుళ్ళిపోయాయి. పసుపు, జీడిమామిడితోటలకు తీరని నష్టమే వాటిల్లింది. అస్సలే గత నెలలో కురిసిన వానలకు భారీగా కూరగాయల పంటలు దెబ్బతింటే. ఈ సారి పూర్తి వాన నీట తడిచి తుడిచిపెట్టుకుని పోయాయి. మొట్ట ప్రాంతాల్లో పునాస పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. మొక్కజొన్న, కంది పంటల సాగుకు వరదలు నష్టం కలిగించాయి. కొన్ని చోట్ల నారు దశలో ఉన్న మిర్చితోటలు దెబ్బతిన్నాయి. గోదావరి వరద నీట మునిగి ఉభయగోదావరి జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నాయి. వాణిజ్య అవసరాల దృష్ట్యా సాగు చేస్తున్న మునగతోటలకు వానలు, వరద వల్ల భారీ నష్టం వాటిల్లింది. ఈ సీజన్‌లో విరివిగా కాపు అందుబాటులో ఉండే వంకాయ, బెండ తోటలు నష్టం వాటిల్లింది. తమలపాకు తోటలు అనుహ్యంగా దెబ్బతిన్నాయి. ఖరీఫ్ సీజన్ ఆరంభంలోనే వర్షాలు ఈ స్ధాయిలో పంట నష్టం కలిగించడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు. భారీ వర్షాలు ఆక్వారంగానికి తీరని నష్టం వాటిల్లింది. చేపలు, రోయ్యలు చెరువులు మునిగి ఏర్లను తలపించాయి. వాన వెలిసినా, వరద తగ్గినా ఆయా జిల్లాల్లో పంటల చేలన్ని చెరువులను తలిపిస్తున్నాయి. పలు చోట్ల వాగుల కట్టలు తెగడంతో ఆయకట్టులో ఉన్న ఆకుమడి దెబ్బతింది. వానలు వెలిసిన వెంటనే పంట నష్టాన్ని అంచనా వేసే పనిలో అధికారులు పడ్డారు.

## వర్షాలు తగ్గుముఖం

>> చేస్తున్నారు. ప్రకృతి విపత్తుల నియంత్రణాధికారులు, సిబ్బంది ప్రారంభించారు. రాష్ట్రంలో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో అధికారులు ముంపు బాధితులకు నిత్యావసర వస్తువులు, ఇతరత్రా అవసరతలను అందిస్తోంది. రాష్ట్రంలో అల్పపీడనం బలహీనపడినందున వర్షాలు తగ్గుముఖం పట్టాయని, అక్కడక్కడ జల్లు వానలు కురిసే అవకాశం ఉందని విజయవాడ వాతావరణ శాఖాధికారి స్టెల్లా తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాను అతాకుతలం చేసిన మున్నేరు. కట్టలేరు వరద తగ్గుముఖం పట్టింది. అయితవరం వద్ద జాతీయ రహదారిపై ప్రవహిస్తున్న వరద నీరు క్రమంగా తగ్గుతుంది.

# వరద ముప్పు తప్పదా?

>> శాస్త్రవేత్తల్లో వ్యక్తమవుతోంది. ఆధ్యాత్మిక నగరంగా విరాజిల్లుతున్న తిరుపతికి వరదముప్పు పొంచి వుందా!? భారీగా వరదలు వచ్చి ఊహించనిరీతిలో వర్షాలు కురిస్తే వరద నీరు ప్రవహించడానికి సరైన కాలువలు లేక ఆక్రమణలకు గురయ్యాయి. ఇప్పటికే నగరంలో చాలావరకు కాలనీల్లో తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి చొరవతో నగరపాలక సంస్థ అధికారులు ప్రధాన మార్గాల్లో మురికినీటి కాలువల వెడల్పుచేయడం, వరదనీరు సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకున్నారు. అయినా నగరంలో చాలావరకు కాలనీలు మురికికాల్వలు ఆక్రమణలకు గురవడం, కాల్వలపైనే అపార్టుమెంట్లు నిర్మించేయడం, చెరువులు, గుంటల ప్రాంతాల్లో కాలనీలు ఏర్పడి భవనాలు వెలిశాయి. దీంతో వరదనీరు బయటకు వెళ్ళలేని పరిస్థితి ఉంది. రెండేళ్ళ క్రిందట తిరుపతినగరంలో కురిసిన భారీ వర్షాలకు పాత రేణిగుంటరోడ్డు, తిరుచానూరురోడ్డు, లక్ష్మీపురం కూడలి ప్రాంతాల్లో ప్రధాన రోడ్లు మినీచెరువులుగా దర్శనమిచ్చాయి. వరదనీరు బయటకు వెళ్ళే అవకాశం లేక నిలచిపోవడం, వరదనీటి కాల్వలో ఓ ప్రైవేటు ఉద్యోగి కొట్టుకుపోవడం, చివరకు మృతదేహంగా తేలడం వంటి దుర్ఘటనలు చోటుచేసుకున్నాయి. ఇంకా పలుప్రాంతాల్లో ఇళ్ళు గోడలు పడి, నేలకూలిపోయాయి. సరిగ్గా పదేళ్ళక్రిందట తిరుపతి నగరంలో భారీగా కురిసిన వరదలకు నగరం జలమయంగా మారింది. రోడ్లు, కాలనీలు పూర్తిగా నీటితో నిండిపోయాయి. అప్పట్లోనే మురికినీటి కాల్వల ఆక్రమణలపై, వరదనీరు సక్రమంగా ప్రవహించేందుకు చర్యలు చేపట్టేప్రతిపాదనలు సిద్ధం చేశారు. కాల్వల ఆక్రమణలు తొలగించాలని అధికారులు నిర్ణయించారు. అయితే అవి కార్యరూపం దాల్చలేదు. వరదల్లోస్తే మాత్రం తిరుపతి నగరంలో పరిస్థితి ఏంటనేది ఇప్పుటు అన్ని వర్గాల్లోనూ ఆలోచన చేయాల్సి వస్తోంది. తిరుపతినగరంలో ప్రధానంగా శేషాచలంకొండల్లో తిరుమల అడవులపైనుంచి వచ్చే వరదనీరు కపిలతీర్థం నుండి తిరుపతి కెటిరోడ్డు, అన్నారావుకూడలి, ఖాదీకాలనీ, అక్కారాంపల్లి మీదుగా వెళ్ళేందుకు 60అడుగుల నీటికాల్వ ఉండేదని, ఆ కాల్వ ఇప్పుడు పూర్తిగా ఆక్రమణలకు గురై పోవడంతో వరదనీరు ప్రవహించలేని దుస్థితిలో ఉంది. తిరుపతినగరంలో దాదాపు 16చెరువులు పూర్తిగా కాంక్రీట్ జంగిల్‌గా మారిపోయి పెద్దపెద్ద భవనాలు, అపార్టుమెంట్లుగా మారిపోయాయి. వరదలు వస్తే తిరుపతి నగరం ముప్పుఉందనే ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది. నగరంలో డిఆర్‌మహల్‌రోడ్డు, ఆర్‌సిరోడ్డు, ఎంఆర్‌పల్లి, గాంధీరోడ్డు, బండ్లవీధి, కెటిరోడ్డు, ఏఐఆర్‌బైపాస్‌రోడ్డు, పెద్దకాపులేఔట్, తాతయ్యగుంటకట్ట, తుడ కార్యాలయం వెనుక వైపు, ఇంకా లోతట్టు కాలనీలు వరదనీటికి గురయ్యే ప్రమాదం వుంది. దీనిపై నగరపాలక సంస్థ అధికారులు, ప్రజాప్రతినిధులు ముందుచూపుతో కాల్వల ఆక్రమణలు తొలగించి వరదనీటి కాల్వలను వెడల్పుచేయడం, పూడికతీయడం వంటి పనులు చేస్తే తప్ప వరదలొచ్చినా కాపాడుకోలేమని బిజెపి జిల్లా మీడియా సమన్వయకర్త ఎం.సతీష్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.

## వారం - వర్జ్యం

**29-7-2023 శనివారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె పుష్యమి
ఏకాదశి ఉ.08-17; జ్యేష్ఠ రా.08-30
వర్జ్యం లేదు
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** సామాన్యంగా ఉంటుంది. రుణాలు చేయాల్సి వస్తుంది.

**వృషభం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. అన్ని వ్యవహారాల్లో విజయం.

**మిథునం:** అధిక ధనం ఖర్చు చేస్తారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కర్కాటకం:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. వృత్తి వ్యవహారాలు సానుకూలం.

**సింహం:** వివాదాలకు దూరంగా వుంటే మంచిది. ప్రశాంతత కరువవుతుంది.

**కన్య:** ఆర్థిక లాభాలుంటాయి. కుటుంబ సభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు.

**తుల:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** సామాన్య ధన లాభం. అనుకోని వార్తలు వింటారు. స్త్రీలకు శుభ యోగం.

**ధనుస్సు:** వృత్తి రంగాల్లో వున్నవారికి యథాతథం. స్త్రీలకు బాగుంటుంది.

**మకరం:** వ్యాపారులకు సమస్యలు. కోర్టు వ్యవహారాలు సానుకూలంగా ఉంటాయి.

**కుంభం:** సాహస యాత్రలు చేస్తారు. కుటుంబ సౌఖ్యం.

**మీనం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. ఆరోగ్య సలహాలు పాటించండి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:28/07/23

DAY - SINGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 823175
2nd Prize Rs.7000/- 38328
3rd Prize Rs.3500/-
08301 08880 24614 29641 42396
44076 47962 55208 85482 99151
4th Prize Rs.200/-
1543 1833 1990 2382 6559 6577 6662
7421 8552 8949
5th Prize Rs.100/-
3356 3652 4863 5152 5439 6721 8056
9134 9382 9444
6th Prize Rs.50/-
0098 1704 2435 5053 6278 7852 9152
0228 1791 2573 5261 6289 7980 9164
0247 1804 2577 5391 6536 8019 9494
0274 1831 2701 5495 6805 8037 9521
0550 1877 2989 5506 6822 8050 9597
0566 1883 3097 5626 6831 8213 9721
0638 1959 3147 5759 6951 8262 9746
0648 2004 3998 5764 6957 8420 9974
0652 2050 4125 5812 7075 8465 9982
0895 2124 4141 5883 7250 8486 9998
0909 2175 4166 5939 7362 8488
1013 2177 4335 5990 7375 8513
1073 2304 4439 6003 7467 8699
1398 2320 4492 6046 7725 8963
1650 2370 4892 6132 7832 9147

DAY - KUIL SERIES Dr No:197
1st Prize Rs.100000/- 184759
2nd Prize Rs.7000/- 27162
3rd Prize Rs.3500/-
00108 05405 09952 34206 41698
53620 63421 63832 70640 82930
4th Prize Rs.200/-
0027 1801 2099 4287 4625 6037 7496
8309 8966 9695
5th Prize Rs.100/-
0002 1453 1745 2533 4533 5387 6969
7328 7406 7579
6th Prize Rs.50/-
0001 1105 3130 4860 5860 7172 9397
0082 1146 3290 4862 5921 7295 9428
0208 1158 3365 4871 6019 7653 9429
0256 1180 3430 4873 6085 7744 9465
0337 1230 3674 4894 6201 7789 9488
0411 1324 3810 4939 6205 7945 9585
0659 1436 3983 5136 6288 7976 9689
0786 1489 4149 5154 6459 8095 9691
0788 1531 4214 5170 6518 8428 9751
0789 1533 4217 5307 6548 8600 9886
0923 1908 4239 5325 6773 8812
0930 2536 4340 5379 6852 8983
1035 2665 4366 5428 6869 9064
1040 2969 4391 5489 6925 9344
1066 3071 4580 5711 7054 9345

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:28/07/23

DAY - ROSA SERIES Dr No:197
1st Prize Rs.100000/- 549131
2nd Prize Rs.7000/- 52416
3rd Prize Rs.3500/-
12902 31568 31852 45671 48867
56686 56986 57036 64571 97153
4th Prize Rs.200/-
0267 0316 2145 3532 3808 7233 7490
7983 8088 9890
5th Prize Rs.100/-
0585 1514 1565 2150 3451 3466 3685
8569 9566 9923
6th Prize Rs.50/-
0182 1622 3048 4961 6285 7511 9040
0201 1650 3235 5102 6347 7574 9086
0362 1676 3385 5149 6370 7658 9127
0381 1928 3519 5368 6551 7682 9198
0392 2280 3783 5442 6591 7707 9319
0402 2303 3809 5545 6810 7744 9324
0588 2365 3896 5622 6881 7771 9462
0752 2443 4092 5674 6888 7945 9500
0809 2500 4272 5930 6910 7981 9662
1043 2580 4474 5976 6983 8072 9700
1095 2652 4737 6093 7015 8157
1262 2666 4766 6112 7033 8458
1271 2842 4807 6133 7120 8472
1455 2876 4880 6235 7279 8486
1605 2998 4919 6242 7439 8645

DAY - DEAR SERIES Dr No:197
1st Prize Rs.100000/- 722786
2nd Prize Rs.7000/- 86702
3rd Prize Rs.3500/-
26489 36133 50955 51186 60111
66026 83502 87847 88743 98580
4th Prize Rs.200/-
0659 1188 1213 2909 3941 4746 6902
6934 7360 7619
5th Prize Rs.100/-
0091 0261 0292 2014 2361 3202 5871
5923 8776 9784
6th Prize Rs.50/-
0274 1130 2602 4546 5846 6987 8835
0328 1144 2661 4654 6003 7158 9176
0339 1236 2683 4698 6164 7187 9309
0419 1326 2740 4721 6169 7588 9347
0424 1387 2795 4836 6188 7668 9379
0538 1436 2821 4861 6252 7903 9540
0540 1503 2970 4907 6311 8000 9626
0550 1722 3099 5088 6390 8041 9840
0601 1852 3233 5313 6391 8142 9900
0610 1904 3273 5426 6484 8305 9917
0644 2088 3338 5482 6545 8499
0762 2111 3392 5655 6564 8508
0920 2140 3473 5666 6688 8710
1058 2416 3527 5687 6771 8734
1067 2583 3530 5712 6954 8811

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:28/07/23

DAY - THANGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 239540
2nd Prize Rs.7000/- 91846
3rd Prize Rs.3500/-
05728 08343 29840 57515 60485
71705 72004 78530 98936 99370
4th Prize Rs.200/-
0458 1763 2778 3171 3855 5304 6355
6777 9065 9492
5th Prize Rs.100/-
0079 1417 1505 3632 4061 5460 6274
6723 8814 9132
6th Prize Rs.50/-
0054 1166 2492 4671 6205 7755 9283
0069 1320 2516 4706 6250 7872 9387
0178 1539 2634 4717 6276 7899 9445
0250 1810 2876 5311 6788 8183 9528
0432 1910 2990 5343 6849 8202 9694
0532 1928 3279 5350 6897 8223 9701
0594 2073 3483 5445 6941 8327 9716
0628 2093 3666 5566 6958 8407 9908
0631 2166 3727 5698 7000 8646 9926
0690 2251 3777 5705 7027 8647 9956
0725 2264 3899 5724 7306 8669
0760 2312 4082 5856 7326 8681
0787 2320 4091 5929 7410 8761
0975 2417 4284 5999 7620 8941
1022 2474 4542 6043 7668 9280

DAY - VAIRAM SERIES Dr No:56
1st Prize Rs.50000/- 718462
2nd Prize Rs.7000/- 41687
3rd Prize Rs.3500/-
05850 12722 20427 36060 47748
49239 55203 69884 78309 91881
4th Prize Rs.200/-
3475 3668 5405 6054 6428 8206 9423
5th Prize Rs.100/-
2785 2972 3205 4270 5189 5767 7151
7240 7270 8023
6th Prize Rs.50/-
0185 1783 3584 4920 6332 7500 8977
0248 1835 3594 5122 6338 7611 9402
0293 1886 3748 5253 6452 7676 9417
0548 2226 3795 5534 6586 7693 9565
0609 2232 3963 5695 7005 7826 9609
0772 2466 4314 5714 7070 8178 9653
1124 2498 4324 5787 7079 8275 9843
1141 2607 4325 5912 7101 8298 9845
1144 2794 4335 5920 7105 8342 9897
1199 2913 4355 5963 7334 8474 9907
1262 3016 4446 5970 7342 8605
1354 3021 4578 6092 7351 8742
1423 3262 4598 6122 7359 8752
1759 3374 4762 6237 7434 8901
1774 3540 4869 6250 7445 8909

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:28/07/23

DAY - NALLANERAM SERIES Dr No:197
1st Prize Rs.50000/- 234773
2nd Prize Rs.7000/- 36688
3rd Prize Rs.3500/-
00941 26013 31367 63247 72045
73120 73592 74438 76008 93318
4th Prize Rs.200/-
1814 2054 2157 2396 2406 3562 4728
8663 9324 9651
5th Prize Rs.100/-
0329 1869 2737 3630 4167 5417 6595
8686 8908 8952
6th Prize Rs.50/-
0012 1808 3522 5264 6672 7888 9474
0177 1972 3633 5299 6739 7900 9490
0193 2131 3684 5330 6797 8134 9507
0281 2236 3875 5409 6821 8167 9523
0325 2282 3916 5424 6831 8178 9602
0452 2332 3977 5449 7106 8191 9655
0515 2415 4014 5602 7157 8214 9717
0548 2474 4119 5692 7158 8318 9847
0593 2823 4544 5964 7303 8366 9953
0902 3018 4626 6025 7622 8402 9995
0925 3111 4713 6267 7716 8455
0928 3281 4826 6356 7766 8462
1015 3322 4834 6508 7810 8512
1446 3343 5074 6587 7816 9064
1795 3446 5220 6629 7825 9326

DAY - MANI SERIES Dr No:56
1st Prize Rs.50000/- 435281
2nd Prize Rs.7000/- 77619
3rd Prize Rs.3500/-
08416 08778 14145 20401 40771
48612 48827 77153 84852 88087
4th Prize Rs.200/-
0527 0967 1841 2252 3273 5975 7535
7752 8321 9529
5th Prize Rs.100/-
2467 3041 3100 4771 7159 7706 8016
8175 8511 8639
6th Prize Rs.50/-
0067 1865 3634 5464 6586 7644 9337
0220 1981 3688 5685 6612 7739 9375
0308 2053 3790 5824 6694 7741 9415
0341 2185 3857 5878 6789 7884 9530
0614 2619 3938 5976 6885 8079 9669
0646 2660 3948 6032 7053 8134 9708
0703 2673 3993 6047 7200 8487 9732
0810 2794 4119 6195 7292 8503 9750
0858 2809 4340 6328 7313 8600 9974
0948 2871 4364 6357 7324 8872 9990
1210 2948 4432 6406 7423 8894
1397 2962 4435 6417 7437 9066
1527 3130 4887 6428 7443 9173
1542 3164 4916 6479 7568 9185
1633 3411 5187 6559 7616 9203

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:28/07/23

DAY - KUMARAN SERIES Dr No:197
1st Prize Rs.50000/- 923182
2nd Prize Rs.7000/- 63890
3rd Prize Rs.3500/-
02123 03840 05363 31997 37086
46188 49335 52180 79670 96632
4th Prize Rs.200/-
0002 0309 1246 2311 2578 2980 4878
5361 7631 8818
5th Prize Rs.100/-
1268 2103 2171 3005 5278 6463 8682
9114 9794 9942
6th Prize Rs.50/-
0182 1897 3441 4843 6243 7138 8578
0218 2048 3473 4849 6288 7246 8690
0348 2072 3508 4856 6301 7313 8788
0377 2114 3767 4953 6327 7609 9104
0434 2152 3883 5105 6426 7667 9192
0521 2419 3886 5122 6477 7781 9403
0649 2435 4040 5126 6619 7874 9701
0823 2662 4167 5189 6729 7912 9737
0895 2885 4229 5198 6742 7913 9759
1169 3000 4379 5337 6777 7988 9937
1213 3013 4435 5613 6791 8069
1257 3027 4575 5727 6836 8252
1375 3076 4581 5891 6879 8354
1766 3159 4748 5972 6889 8446
1892 3287 4827 6073 6890 8501

DAY - VISHNU SERIES Dr No:197
1st Prize Rs.50000/- 134848
2nd Prize Rs.7000/- 74427
3rd Prize Rs.3500/-
29012 29721 31368 34867 74046
74481 88533 90615 90724 96703
4th Prize Rs.200/-
1638 3501 3607 5527 6337 6494 7116
8490 8934 9340
5th Prize Rs.100/-
1361 1819 2631 3872 4328 5769 6947
7308 9149 9937
6th Prize Rs.50/-
0016 1859 4106 5390 6566 7829 8833
0050 1936 4433 5478 6606 7840 8899
0131 2493 4491 5524 6734 7907 9018
0252 2754 4584 5568 6795 7985 9141
0678 3050 4586 5811 6942 7996 9297
0737 3165 4658 5827 6968 8147 9432
0758 3245 4668 5877 7128 8157 9475
0777 3284 4702 5910 7145 8322 9542
0853 3333 4752 5933 7197 8328 9555
1136 3379 4799 5945 7276 8458 9846
1400 3672 4919 6189 7288 8539
1658 3769 4975 6213 7362 8568
1776 3818 4989 6326 7465 8741
1790 3820 5057 6401 7593 8750
1834 3863 5210 6565 7804 8816

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:28/07/23

SWARNALAXMI SERIES Dr No:197
1st Prize Rs.50000/- 139834
2nd Prize Rs.7000/- 52802
3rd Prize Rs.3500/-
17922 28286 39134 41431 52318
63606 74641 74988 85531 96609
4th Prize Rs.200/-
0562 1705 2058 2132 2444 3102 5623
5766 7508 9239
5th Prize Rs.100/-
0710 1385 2305 4547 5373 6011 7082
7188 8397 8931
6th Prize Rs.50/-
0021 2304 2795 4575 5359 7110 8792
0260 2348 2980 4618 5540 7135 8802
0606 2363 2987 4671 5611 7173 8868
0624 2371 3376 4691 5645 7251 9458
0941 2390 3552 4849 5704 7493 9742
0960 2397 3661 4873 5723 7533 9787
1067 2399 3664 4878 5956 7816 9864
1093 2428 3738 4891 6009 7866 9900
1096 2476 3812 4966 6041 7973 9996
1283 2496 4007 4982 6497 7999 9997
1367 2522 4022 5045 6600 8094
1499 2544 4027 5093 6767 8157
1919 2607 4090 5174 6932 8242
1978 2644 4128 5322 7005 8412
1993 2656 4330 5331 7064 8580

DAY - LION SERIES Dr No:56
1st Prize Rs.50000/- 816137
2nd Prize Rs.7000/- 62287
3rd Prize Rs.3500/-
16771 27529 27867 38717 49149
49681 62830 73962 84364 95496
4th Prize Rs.200/-
0420 1622 2046 2452 2496 5013 6874
6975 9483 9682
5th Prize Rs.100/-
0117 0516 1082 4013 4679 4725 6597
8260 9396 9433
6th Prize Rs.50/-
0074 2176 3419 4636 6024 8111 9111
0083 2316 3441 4683 6221 8115 9127
0088 2619 3533 4767 6310 8185 9244
0317 2638 3624 4878 6366 8190 9452
0359 2685 3897 4923 6405 8213 9462
0900 2700 3905 4926 6472 8285 9563
1027 2762 3946 5128 6608 8456 9679
1052 2767 4092 5228 6663 8493 9764
1078 2863 4125 5280 6691 8555 9836
1251 3003 4281 5329 6847 8589 9964
1295 3066 4320 5487 6891 8625
1460 3134 4345 5570 7084 8664
1581 3142 4402 5692 7102 8700
2098 3226 4423 5845 7581 8720
2164 3415 4463 6004 7635 8975

# బిసిల అభ్యున్నతిపై చర్చకు తండ్రీకొడుకులు సిద్ధమేనా?

**చంద్రబాబు, లోకేష్‌లకు ఎంపి మోపిదేవి సవాల్**

**అమర్నాథ్ హత్యకేసులో పోలీసులు సత్వరమే స్పందించారు**

**24గంటల్లో నిందితులను కోర్టులో హాజరుపరిచారు**

**బాధిత కుటుంబానికి ట్రైనింగ్ ఇప్పించి అబద్ధాలు మాట్లాడించారు**

**సిఎం జగన్ నాలుగేళ్లపాలనలో బిసిల సంక్షేమానికి రూ.1,63,334 కోట్లు కేటాయింపు**

**అమరావతి, జులై 28, ప్రభాతవార్త ప్రతినిధి:** 'యువగళం' పేరుతో చంద్రబాబు తనయుడు లోకేష్ పెయిడ్ ఆర్టిస్టు లతో కలిసి యాత్రలు చేయటం, కుల సంఘాల సమావే శాలు పెట్టి వాస్తవాలను వక్రీకరిస్తూ, అబద్ధాలు చెప్ప టంతో తండ్రిని మించిన తనయుడుగా తయారయ్యారని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ విమర్శిం చారు. శుక్రవారం ఢిల్లీలోని ఎపి భవన్‌లో వైకాపా ఎంపిలు నిర్వహించిన మీడియా సమావేశంలో మోపిదేవి మాట్లాడారు. చిరంజీవి అమర్నాథ్ కుటుంబాన్ని ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆదుకుందని, నిందితులను 24 గంటల్లోనే పోలీసులు కోర్టులో హాజరుపరిచారని అన్నారు. వాస్తవాలను వక్రీకరిస్తూ బాధిత కుటుంబానికి ట్రైనింగ్ ఇప్పించి ఏమీ అందలేదని చెప్పించే ప్రయత్నం లోకేష్ చేశారని అన్నారు. తెదేపా ఐదేళ్ల పాలనలో బిసిల అభ్యు న్నతికి చంద్రబాబు చేసిన నిర్ణయాలు, ప్రస్తుత నాలుగేళ్ల సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బిసిల ఆర్థిక, రాజకీయ, సామాజిక అభ్యున్నతికి చేస్తున్న కార్యక్రమాలపై చర్చలు వచ్చే దమ్ముందా? అని ప్రశ్నించారు. ఒంగోలులో బిసి సమ్మేళనం పేరుతో సమావేశం పెట్టి రేపల్లె నియోజకవ ర్గంలో జరిగిన సంఘటనను ప్రస్తావించారనానరు. మే 16న ఉప్పాలవారిపాలెం గ్రామంలో చిరంజీవి అమర్నాథ్ దారుణహత్యకు గురయ్యాడని, ఇందుకు ప్రత్యేకించి రాజ కీయ కారణాలు లేవని అన్నారు. అమర్నాథ్ మృతికి కారకులైన నలుగురిని కస్టడీలోకి తీసుకున్నారన్నారు. సంఘటన ఉదయం 5.30 గంటలకు జరిగితే 11 గంటల కల్లా ముగ్గురు నిందితులను కస్టడీలోకి తీసుకున్నారని చెప్పారు. 17న కోర్టులో హాజరుపరిచారని, 20న నాల్గవ నిందితుడిని కస్టడీలోకి తీసుకున్నారని అన్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వం నుంచి రూ.10 లక్షల ఆర్థికసాయం 24 గంటల్లో బాధిత కుటుంబానికి అందించటం జరిగిందన్నారు. వాస్తవాలు ఇలా ఉంటే తెదేపా బిసి సమ్మేళనానికి మృతుడు అమర్నాథ్ తల్లి, చెల్లితో పోలీసులు స్పందించలేదు.. నిందితులను అరెస్టు చేయలేదు, ఏ విధమైన సహకారం అందలేదు' అంటూ పచ్చి అబద్ధాలు మాట్లాడించారని ధ్వజమెత్తారు. వాస్తవా లన్నీ రేపల్లె నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసునని అన్నారు. చంద్రబాబు సిఎంగా ఉన్నపుడు ఆచార్య నాగా ర్జున వర్సిటీలో ఓ విద్యార్థిని అతిదారుణంగా మృతిచెం దితే కనీసం తల్లిదండ్రులను కలుసుకునేందుకు అపాయిం ట్‌మెంట్ ఇవ్వలేని పరిస్థితి చంద్రబాబుది అని అన్నారు. బిసిలను ఉద్ధరిస్తున్నామని ఇష్టానుసారంగా లోకేష్ మాటా డారని, 2014 నుంచి 2019 వరకు తెదేపా అధికారంలో ఉన్నపుడు బిసి సామాజిక వర్గాల అభ్యున్నతికి చంద్ర బాబు తీసుకున్న నిర్ణయాలేంటి? అని ప్రశ్నించారు. జగన్ సిఎం అయ్యాక బిసిసామాజిక వర్గాలను ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా గౌరవ ప్రదమైన జీవితాన్ని కొనసాగించేందుకు తీసుకున్న నిర్ణయాలను ఆధారాలతో సహా వివరిస్తామన్నారు. రాజకీయపరంగా చూస్తే శాశ్వతం గా ఒక బిసి కమిషన్ ఏర్పాటు, శాసన సభ స్పీకర్ బిసి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి, కేబినేట్‌లో 45శాతం మంది బిసి సామాజిక వర్గానికి చెందిన మంత్రులున్నారని అన్నారు. రాజ్యసభ సీట్ల కోసం బేరాలు పెట్టటం చంద్ర బాబు నైజమని అన్నారు. సిఎం జగన్ పార్టీ కోసం పని చేసిన బిసి సామాజిక వర్గాలకు చెందిన నలుగురు వ్యక్తు లను రాజ్యసభలో ప్రవేశించే అవకాశం కల్పించారని మోపి దేవి అన్నారు. లోకసభలో వైకాపా ఎంపిల్లో ఆరుగురు బిసిసామాజిక వర్గానికి చెందినవారు ఉన్నారని, శాసన సభ్యులు 31 మంది, 12 మంది ఎమ్మెల్సీలు, 56 మంది బిసి కార్పొరేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికల్లో మునిసిపల్ కార్పొరేషన్‌లో 98, జడ్పీ చైర్మన్లు 9మంది ఉన్నారని తెలిపారు. జడ్పీటిసీలు 215 మంది, మేయర్లు 9 మంది బిసిలే అన్నారు. ఉద్యోగ నియామకాల్లో కూడ సచివాల యం ద్వారా సుమారు 1.50 లక్షల మందికి శాశ్వత ఉద్యోగాలు కల్పిస్తేవారిలో 60శాతం మంది బిసి సామా జిక వర్గాలకు చెందిన వారికి ఉద్యోగావకాశాలు లభించా యని అన్నారు. ఏనాడైనా ఇలాంటి నిర్ణయాలు చంద్ర బాబుపాలనలోజరిగాయా?అంటూమోపిదేవి ప్రశ్నించారు. అంతేకాకుండా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాల్లో డైరెక్టు, ఇన్‌డైరెక్టుగా రూ.1,63,334 కోట్లు వివిధ పథకాల ద్వారా బిసి సామాజిక వర్గాలకు ఆర్థిక ప్రయోజనం చేకూ రిందని తెలిపారు. వీటిలో 30 శాతం అయినాచంద్రబాబు ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు.బడ్జెట్ కేటాయింపులో చూస్తే బిసి సామాజిక వర్గాల అభ్యున్నతికి ఐదేళ్లలో చంద్రబాబు కేటాయించింది రూ.16వేల కోట్లు మాత్రమే అని, అదే సిఎం జగన్ పాలనలో నాలుగేళ్లలో రూ.82 వేల కోట్లను బిసి సామాజిక వర్గాల అభ్యున్నతికి బడ్జెట్‌లో కేటాయించటం జరిగిందని గుర్తుచేశారు. మీరు ఎన్ని పాద యాత్రలు, విహారయాత్రలు చేసినా రాష్ట్ర ప్రజలు మిమ్మ ల్ని నమ్మేస్థితిలో లేరన్నారు.సిఎం జగన్ పాల నపై రాష్ట్ర ప్రజానీకం పూర్తి విశ్వాసంతో ఉందన్నారు. ఇక్కడ అమల వుతున్న సంక్షేమపథకాలు, పాలనా సంస్కరణపై ప్రజలం దరూ సంతృప్తిగా ఉన్నారని, మళ్లీ వైఎస్ జగన్‌మోహా న్‌రెడ్డి సిఎం కావాలని ప్రజలంతా ముక్తకంఠంతో కోరు కుంటున్నారని మోపిదేవి వ్యాఖ్యానించారు.



శుక్రవారం న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ

## వంగలపూడి అనితకు హైకోర్టులో ఊరట



**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగల పూడి అనితకు హైకోర్టులో పోలీసులు దాఖలు చేసిన కేసులో ఊరట లభించింది. తనపై అనుచితంగా వార్తలు రాసి,సామాజిక మాధ్యమా ల్లో పెట్టారంటూ నందిగామకు చెందిన ఒక పాత్రికేయుని ఇంటిముందు అనిత, మాజీ ఎంఎల్ఏ తంగిరాల సౌమ్య తో కలిసి ధర్నా చేసారు.తానులేని సమయంలో అనిత, సౌమ్య తమ ఇంటిపై దాడి చేసి,తన కుటుంబ సభ్యుల పట్ల అనుచితంగా ప్రవర్తించారంటూ ఆ పాత్రికేయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నందిగామటౌన్ సివి హనీఫ్ నాన్‌బెయిల్‌బుల్ ఐపిసీ సెక్షన్లతో కేసు నమోదు చేసారు. దీనిపై అనిత హైకోర్టును ఆశ్రయించారు.ఈ కేసును విచారించిన హైకోర్టు అనితపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దని నందిగామ పోలీసులను ఆదేశించింది. 41ఏ సీఆర్పీసీ కింద నోటీసులు జారీ చేసిన తరువాత విచారణ జరపాలని ఆదేశించింది.

## రిజర్వు ఫారెస్ట్ భూములను ఇళ్ల స్థలాలకు కేటాయించడంపై హైకోర్టు ఆక్షేపణ

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** రిజర్వుఫారెస్ట్ పరిధిలోని కొండ ప్రాంతానికి చెందిన 40 ఎకరాలను నవరత్నాలు పేదలందరికి ఇళ్ల పథకం కింద గృహాలు నిర్మించేందుకు నెల్లూరుజిల్లా దగదర్తి తహసీల్దార్, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థకు అప్పగించడాన్ని ఏపీ హైకోర్టు ఆక్షేపించింది.ఈ భూమి విషయంలో యథా తథస్థితి పాటించాలని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. పూర్తి వివరాలు సమర్పిం చాలని రెవెన్యూశాఖ ముఖ్యకార్యదర్శి,నెల్లూరు జిల్లా కలెక్టర్, కావలి ఆర్డీవో,దగదర్తి తహసీల్దార్, ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటర్, నెల్లూరు జిల్లా అటవీశాఖాధికారి, ఏపీ గృహ నిర్మాణ సంస్థ కావలి కార్యనిర్వాహణ ఇంజనీర్‌ను ఆదేశించింది. తదుపరి విచారణను ఆగస్టు28 వాయిదా వేస్తూ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఏవీ శేషసాయి, జస్టిస్ రఘునందన్‌రావుతో కూడిన ధర్మాసనం ఉత్తర్వులిచ్చింది.

## జప్తు చేసిన అగ్రిగోల్డ్ ఆస్తులపై విచారణ 31కి వాయిదా

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** అగ్రిగోల్డ్ ఆస్తుల జప్తు వివాదంపై ఏపీ హైకోర్టు విచారణను వచ్చే సోమవారానికి వాయిదా వేసింది.ఈ వ్యాజ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, సీఐడీ తరఫున అడ్వొకేట్ జనరల్ ఎస్.శ్రీరామ్ ఈ కేసులో వాదనలను పూర్తి చేసారు. డిపాజిటర్ల ప్రయోజనాలను కాపాడటం ప్రభుత్వం విధి అన్నారు. ఏపీ డిపాజిటర్ల రక్షణచట్టం కింద రాష్ట్ర ప్రభుత్వం,సీఐడీ ఆస్తులను జప్తు చేసిన్నారు.ఆ ఆస్తులనే పీఎంఎల్ఏ చట్టం కింద ఈడీ జప్తు చేయడం సరికాదన్నారు.డిపాజిటర్లకు సొమ్ము తొలిగించడంకోసం జప్తుచేసిన ఆస్తులపై ప్రథమ హక్కు రాష్ట్రానికే ఉంటుంది అన్నారు. అగ్రిగోల్డ్‌కు రూ.20వేల లోపు సొమ్ము చెల్లించిన డిపాజిటర్లకు ప్రభుత్వం ఇప్పటికే రూ.900కోట్లు చెల్లించిందన్నారు.డిపాజిటర్ల ప్రయోజనాలు కాపాడేందుకు పీఎంఎల్ఏ,దివాలా చట్టంలో నిబంధనలు లేవన్నారు.డిపాజిటర్ల రక్షణ చట్టం కింద సీఐడీ చేసిన జప్తు చెల్లుబాటు అవుతుందన్నారు.ఏజీ వాదనలను పూర్తి చేయడంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) తరపు న్యాయవాది వాదనల కోసం విచారణను ఈనెల31వతేదీకి హైకోర్టున్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవి ఉత్తర్వులు ఇచ్చారు.

## ఇద్దరు ఉన్నతాధికారులకు హైకోర్టు నోటీసులు జారీ

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యార్థులను అమ్మఒడి సభకు తరలించడం చట్టవిరుద్ధమంటూ దాఖలైన కేసులో ఇద్దరు ఉన్నతాధికారులకు ఏపీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది.విజయనగరం జిల్లా కురుపాంలో జరిగిన అమ్మఒడి సభకు విద్యార్థులను భారీగా తరలించారని ఆరోపిస్తూ న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ పిటిషన్‌దాఖలు చేసారు.విద్యార్థుల విషయంలో అధికారులు నిబంధనలు ఉల్లంఘిం చారని పిటిషనర్ తరపున్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ కోర్టు దృష్టికి తీసుకు వెళ్లారు. జడ శ్రావణ్‌కుమార్ వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం స్పందిస్తూ విద్యా ర్థులను రాజకీయసభలకు తరలించడం చట్టవిరుద్ధమని వ్యాఖ్యానించింది.ఈ మేరకు ఏపీ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాశ్,పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌కు హైకోర్టు నోటీసులను జారీచేసింది. తదుపరి విచారణను నాలుగువారాలకు హైకోర్టు వాయిదా వేసింది.అయితే ఈ అంశంపై విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ కీలక వ్యాఖ్య లు చేసినట్లు సమాచారం.అమ్మఒడి కార్యక్రమం ప్రభుత్వ కార్యక్రమన్నారు. ఈ సభకు విద్యార్థులు,తల్లిదండ్రుల రావడం తప్పు కాదని భావిస్తున్నామన్నారు.ఇది రాజకీయ సభ కాదని కోర్టుకు వివరిస్తామని తెలిపారు.విద్యార్థులు,వారి తల్లిదండ్రుల రాకపై న్యాయస్థానం సూచనలు ఇస్తే పాటిస్తామన్నారు.

## పలువురు ఐఎఎస్ అధికారుల బదిలీ

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పలువురు ఐఏఎస్ అధికారు లను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేసారు.వీరిలో పలువురిని ఆయా ప్రభుత్వరంగ సంస్థల్లో నియమించింది. ఉద్యానశాఖ డైరెక్టర్ గంధం చంద్రుడు, గ్రామ,వార్డు సచివాలయం అసిస్టెంట్ డైరె క్టరుగా ఉన్న హెచ్ఎం ధాన్యచంద్ర, సీసీఎల్ఏ జాయింట్ సెక్రటరీగా నిశాంతిని, అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీవాస్ నూపూర్,నంద్యాల జెసీగా రాహుల్‌కుమార్‌రెడ్డి, కేఆర్‌పురం ఐటీడీఏ పీవోగా సూర్యతేజలను నియమిం చింది.ఎస్ఎస్ శ్రీధర్‌ను జీఏడీకి రిపోర్టు చేయాలని ప్రధాన కార్యదర్శి ఆదేశిం చారు.గత కొద్దినెలలుగా ప్రభుత్వం ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తుంది.ఆయా విభాగాల్లో అధికారులను సర్దుబాటు చేస్తోంది.పార్వతీపురం మన్యంజిల్లా జెసీగా ఆర్.గోవిందరావు,అన్నమయ్య జిల్లా జేసీగా పర్మాన్ అహ్మద్‌ఖాన్, వెనుకబడిన తరగతుల ఆర్థిక కార్పొరేషన్‌కు వీసీ.ఎండీ క్రిస్టీకిశోర్,ఏపీ భవన్ అదనపు రెసిడెంట్ కమీషనర్‌గా హిమాన్షు కౌశిక్,కర్నూలు మున్సిపల్ కమీషనర్‌గా ఎ.భర్గవ్ తేజ, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ డిపార్టుమెంట్ డైరెక్టర్‌గా వి.ఆంజనేయులు, స్వామిత్వ స్పెషల్ కమీషనర్‌గా ఎ.సిరి,ఆయుష్ కమీషనర్‌గా ఎస్‌బిఆర్‌కుమార్‌లకు బాధ్యతలు అప్పగించారు.రాష్ట్రంలోని 13 కొత్త జిల్లాల్లో స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (కోనేరు రంగారావు కమిటీ) పోస్టులను నూతనంగా ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.పార్వతీపురం మన్యం,అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి,కాకినాడ, కోన సీమ,ఏలూరు, ఎన్టీఆర్ ,బాపట్ల.పల్నాడు,తిరుపతి,అన్నమయ్య, శ్రీసత్యసాయి, నంద్యాల జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ పోస్టులు ఉంటాయి. కొత్తగా ఏర్పడిన తాడేపల్లి గూడెం రెవెన్యూ డివిజన్‌కు 17, ఒంగోలు, అనంతపురం, నం ద్యాల, చిత్తూరు, మచిలీపట్టణం సౌత్, విజయనగరం, ఏలూరు రూరల్ మండలా లకు అవసరాలకు తగినట్లుగా 77పోస్టులను కొత్తగా మంజూరు చేస్తూ రెవెన్యూ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

## రాష్ట్రంలో డబ్లింగ్ రైలు మార్గం పనులు

**పలు రైళ్ల రద్దు, మరికొన్ని పాక్షిక రద్దు..**

**గుంతకల్లు రైల్వే, జులై 28 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లోని, దక్షిణ మధ్య రైల్వే గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో జరుగుతున్న డబ్లింగ్ రైలు మార్గం పనుల నేపథ్యంలో రైల్వే శాఖ పలు రైళ్లను రద్దు చేయడంతోపాటు, మరొకిన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేసినట్లురైల్వే వర్గాలు తెలిపాయి. గుంటూరు డివిజన్ పరిధి లోని గుంటూరు-నంద్యాల సెక్షన్‌లోని శావల్యపురం-వినుకొండ-చీకటిగల పాలెం రైల్వే స్టేషన్ల మధ్య 16.91 కిలోమీటర్ల మేర యుద్ధ ప్రాతిపాదికన చేపట్టిన డబ్లింగ్ రైలు మార్గం ప్రాజెక్టు పనులు తుది దశకు చేరుకున్నాయి. **రద్దు చేసిన రైళ్లు :** గుంటూరు నుంచి ద్రోణాచలం వెళ్లే నెంబర్ 17228 ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు రెండు వరకు రద్దు చేశారు. ద్రోణాచలం నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17227ఎక్స్‌ప్రెస్ ఆగస్టు3 వరకు, గుంటూరునుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 17251 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 31నుంచి ఆగస్టు 2వరకు కాచిగూడ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17252 ఎక్స్‌ప్రెస్ ఆగస్టు1 నుంచి3 వరకు, కాచిగూడ-మెదక్-కాచిగూడలమధ్యతిరిగే నెంబర్ 07577/78 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆగస్టు 1 నుంచి 3 వరకు,గుం టూరు- సికింద్రాబాద్-గుంటూరుల మధ్య తిరిగే నెంబర్ 17253/54 ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 31నుంచి ఆగస్టు 2వరకు రద్దు చేశారు. అలాగే రేపల్లె నుంచి మార్కాపురం వెళ్లే నెంబర్ 07889 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు2 వరకు, మార్కాపురం నుంచి తెనాలి వెళ్లే నెంబర్ 07890 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 2 వరకు గుంటూరు-మార్కాపురం మధ్య పాక్షికంగా రద్దుచేశారు. హుబ్లీ నుంచి విజ యవాడ వెళ్లే నెంబర్ 17329 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 30 నుంచి ఆగస్టు 1 వరకు, విజయవాడ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 17330 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 31 నుంచి ఆగస్టు 2 వరకు నంద్యాల-విజయవాడ-నంద్యాల మధ్య పాక్షికంగా రద్దు చేశారు.



## టిటిడి ట్రస్టులకు రూ.30లక్షలు విరాళాలు

**తిరుమల,జులై 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 11 ట్రస్టులకు దాతలు విరాళాలందిస్తుంటారు. శుక్రవారం ఉదయం తిరుమలలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డికి దాతలు 30లక్షలు రూపాయలు విలువైన చెక్కులను పలు ట్రస్టులకు అందజేశారు. బెంగళూరుకు చెందిన దాతలు మంజునాథరెడ్డి, కృష్ణారెడ్డి కలిసి ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు 20లక్షలు రూపా యలు,బాలాజీ ఆరోగ్యవరప్రసాదినికి ఆనంద్‌కుమార్ 10లక్షలు రూపాయలు విరా ళాల చెక్కులను అందించారు.



## ఆగస్టు 1న కోడందరామాలయంలో అష్టోత్తర శత కలశాభిషేకం

**తిరుమల,జులై 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతిలో ఉన్న కోదండరామస్వామి ఆలయంలో ఆగస్టు 1వతేదీ మంగళవారం అష్టోత్తరశతకలశాభిషేకం జరగనుంది. శ్రావణపౌర్ణమి సందర్భంగా ఈ సేవ నిర్వహి స్తున్నారు. అదేరోజు సాయంత్రం 5.30గంటలకు సీతాలక్ష్మణసమేత కోదండరామ స్వామి ఉత్సవమూర్తులను ఆలయ నాలుగుమాఢవీధుల్లో ఊరేగింపు ఉంటుంది. అనంతరం అక్కడ నుంచి రామచంద్రపుష్కరిణికి తీసుకెళ్ళి ఆస్థానం చేపడతారు. పుష్కరిణి హారతి ఇస్తారు.



## ఆగస్టు 27నుండి వెంకన్న పవిత్రోత్సవాలు

**తిరుమల,జులై 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తుల వల్ల, అర్చకులు,అధికారుల వల్ల కైంకర్యాల్లో, పూజల్లో ఏదేని పొరబాట్లు జరి గినా క్షమించాలని వేడుకుంటూ మలయప్పస్వామి ఉత్సవర్లకు పవిత్రోత్సవాలు నిర్వ హించడం పరిపాటి. ఆగస్టు 27వతేదీ నుంచి 29వతేదీ వరకు మూడురోజులుపాటు వైఖానస ఆగమోక్తంగా నిర్వహించే ఈ పవిత్రోత్సవాల్లో మలయప్పస్వామి ఉత్స వర్లకు శాస్త్రోక్తంగా విశేష స్నపనతిరుమంజనం, పవిత్ర సమర్పణ చేపడతారు. ఇం దుకు 26వతేదీ సాయంత్రం అంకురార్పణ జరుగుతుంది.

**ఆగస్టులో రెండు గరుడసేవలు:** తిరుమల తిరుపతి దేవస్థానం గత ఐదేళ్ళ నుంచి ప్రతినెలా పౌర్ణమి రోజు ఘడియల్లో గరుడసేవ నిర్వహించి భక్తులకు మోక్షం కలిగి స్తున్నారు. ఇప్పుడు రానున్న ఆగస్టునెలకు సంబంధించి రెండు గరుడసేవలు తిరు మలలో టిటిడి అధికారులు నిర్వహించనున్నారు. ఆగస్టు 1వతేదీ మంగళవారం పౌర్ణమిఘడియరోజు ఏడుకొండలవాడికి గరుడసేవ జరుగుతుంది. అలాగే అదేనెలలో 21వతేదీ సోమవారం గరుడపంచమిపురస్కరించుకుని ఆ రోజు కూడా తిరుమలలో గరుడవాహన సేవ నిర్వహిస్తారు.

## మేఘవరం సముద్రతీరానికి కొట్టుకొచ్చిన తిమింగలం



**సంతబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా) జులై 28 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం పాత మేఘవరం సముద్రతీరానికి గురువారం సాయంకాలం భారీ నీలి తిమింగలం తుపాన్‌కి కొట్టుకు వచ్చింది. తుపాన్ ప్రభావంతో ఎగిసి పడుతున్న పెద్దపెద్ద కెరటాలకు 32.5 అడుగుల పొడవు గల తిమింగలం ఒడ్డుకు కొట్టుకొచ్చింది. సుమారు 5 టన్నుల బరువు ఉం టుందని స్థానిక మత్స్యకారులు అంచనా వేశారు. ఈ విషయాన్ని స్థానిక సర్పంచ్ ప్రతినిధి పరపటి శ్రీనివాస్‌రెడ్డి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఈ మేరకు టెక్కలి రేంజ్ అటవీ సిబ్బంది శుక్రవారం మేఘవరం సముద్రతీరానికి చేరుకుని కొట్టుకు వచ్చిన తిమింగలం పరిశీలించారు. దీని కొలతలు బట్టి చూస్తే ఇది పిల్ల తిమింగలంగా భావిస్తున్నామని చెప్పారు. ఇటు వంటి జీవులు మన బంగాళాఖాతంలో అరుదుగా కనిపిస్తాయని, ఎక్కువగా నార్త్ అట్లాంటిక్, పసిఫిక్ సముద్రాలలో సంచరిస్తాయని అన్నారు. అయితే ఇవి గుంపులుగుంపులుగా సంచరిస్తుంటాయని ఈ తిమింగలం సముద్రంలో చనిపోయి కొట్టుకు వచ్చిందా, ఒడ్డుకుచేరి చనిపోయిందా పోస్టుమార్టం ద్వారా తెలుస్తుందని అటవీశాఖ అధికారులు అన్నారు. ఇదిలా ఉండగా పాత మేఘవరం సముద్రతీరానికి కొట్టుకు వచ్చిందని వార్త తెలియడంతో పరిసర గ్రామాల ప్రజలు వేలాది మంది మేఘవరం సముద్ర తీరానికి వెళ్లి తిమిం గలాన్ని తిలకించారు. మరికొందరు ఉత్సాహంగా మృతిచెందిన ఆ తిమింగలం పక్కన నిలబడి ఫోటోలు, వీడియోలు తీసుకున్నారు.

## దేశంలోనే మొదటి సారి ఏరియల్ సర్వే ఘనత జగన్మోహన్‌రెడ్డిదే!

**ఐఐటిటి విద్యార్థులకు ఒక్కరోజు శిక్షణ**

**శ్రీకాళహస్తి,జూలై 28 ప్రభాతవార్త:** భారత దేశంలోని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఏరియల్ సర్వేను నిర్వహిస్తున్నట్లు నవ విష్కార్ ఐ హబ్ ఫౌండేషన్ డైరెక్టర్ రోషన్ శ్రీవాత్సవ్ వివరించారు. శుక్రవారం ఏర్పే డులోని తిరుపతి ఐఐటిటి ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత దేశంలోనే మొట్టమొదట సర్వే నిర్వహణకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అనుమతించడం ఆయన సాంకేతిక పరిజ్ఞానంపైగల అవగాహనకు నిదర్శనమని అభివర్ణించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన జగనన్న 'శాశ్వత భూహక్కు రక్షణ' పథకంలో భాగంగా హెలికాప్టర్ ద్వారా ఖచ్చి తమైన సర్వేను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఆయన మాట్లాడుతూ మ్యాపింగ్ ఏరియల్ సర్వే అసోసియేట్స్ డైరెక్టర్ బివి రెడ్డి పిలుపు మేరకు ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మాట్లాడుతూ మ్యాపింగ్ ఏరియల్ సర్వేపై ఐఐటిటి విద్యార్థులు పట్టు సాధించాలని పిలుపు నిచ్చారు. తిరుపతిలో ఏరియల్ సర్వేకు సంబంధించి బివిరెడ్డి విద్యార్థులకు అవగాహన కల్పించటమే కాకుండా విలేకరులకు సర్వే ప్రాధాన్యతను వివరించారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

**నూతన ఆవిష్కరణలకు తిరుపతి ఐఐటిటి శ్రీకారం:** భారత ప్రభుత్వం చేపట్టిన ఏరియల్ సర్వే,మ్యాపింగ్, ల్యాడర్ తదితర వాటిపై విద్యార్థులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమాలను నిర్వహించారు. తిరుపతి ఐఐటిటి నవ విష్కార్ ఐ హబ్ ఫౌండేషన్ సహకారంతో డైరెక్టర్ కె.ఎస్. సత్యనారాయణ అభ్యర్థన మేరకు అర్వేఅసోసియేట్స్ సంస్థ ఈ కార్యక్రమాలను నిర్వహిస్తు న్నట్లు బివి రెడ్డి వివరించారు. ప్రస్తుతం దేశంలోనే అత్యంత ఖచ్చితత్వంతో మొట్టమొదటిగా ఆంధ్ర ప్రదేశ్‌లో ఐఐటిటి విద్యార్థులకు స్వయంగా భూసర్వే చేస్తున్నట్లు వివరించారు.ఈ భూ సర్వేలో అత్యంత ఆధునాతన టెక్నాలజీ వినియోగిస్తున్నట్లు చెప్పారు. తాము చేస్తున్న సర్వేను తమ విద్యార్థులకు స్వయంగా చూపించి వారికి అవగాహన కల్పించాలని ఐఐటిటి డైరెక్టర్ సత్యనా రాయణ కోరటంతో విద్యార్థులకు కోసం ఒక రోజు శిక్షణ నిర్వహిస్తున్నట్లు వివ రించారు. విద్యార్థులకు నేరుగా విద్యార్థులకు సర్వేవిధానాన్ని వాడుతున్న పరి కరాలను గురించి చెప్పటం ద్వారా విద్యార్థులు ఎంతో పట్టు సాధించగలరని ఆశిస్తున్నట్లు వివరించారు. గతంలో రోజుల తరబడి సర్వేలు చేసేవారని ప్రస్తుతం కొత్త టెక్నాలజీతో ప్రాంతాలకు ప్రాంతాలను గంటల్లోనే సర్వే చేస్తు న్నామని విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు వివరించారు. ఐఐటి తిరుపతి నవ విష్కార్ ఐ హబ్ ఫౌండేషన్ డైరెక్టర్ సంస్థ డైరెక్టర్ రోషన్ శ్రీ వాత్సవ సంస్త గురించి ఆన్‌లైన్ ద్వారా వివరించారు.

**నూతన ఆవిష్కరణలకు డైరెక్టర్ చొరవ:** తిరుపతి ఐఐటిటి ని ఏర్పేడు వద్ద ఏర్పాటు చేయ టమే కాకుండా పూర్తి స్థాయిలో సదుపా యాల కల్పన బోదనా సామగ్రిని భవనాలను రూపొందించిన డైరెక్టర్ సత్యనారాయణ నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుడుతు న్నారు.అంది వచ్చే ప్రతి అవకాశాన్ని విద్యా ర్థులకు అందించుటకు తద్వారా విశేష స్పందన కల్పించి భారత దేశంలోని ఐఐటిల జాబితాల్లో తిరుపతి ఐఐటికి సాధించుటకు ఆహర్నిశలు కృషి చేస్తు న్నారు. ఇప్పటికే అడ్మిషన్లలో తమదైన శైలిలో తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి తమ సంస్థ ప్రాధాన్యతను ఎంతో మందికి అందించారన్నారు. ప్రస్తుతం భూఏరియల్ సర్వేకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వెం టనే డైరెక్టర్ సత్యనారాయణ రావు తమ విద్యార్థులకు అవగాహనకు సంస్థను ఆహ్వానించటం సంస్థ ప్రగతికి ఆయన చేపడుతున్న కృషికి నిదర్శనం. ఈ కార్యక్రమాల్లో అధ్యాపకులు మురళీకృష్ణ,రామకృష్ణగోర్తి, పంచాక్షరమ్ తది తరులు పాల్గొన్నారు.

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించాలి: ఎఎన్‌యు విద్యార్థుల శాంతిర్యాలీ

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై28, ప్రభాతవార్త:** మణిపూర్‌లో జరుగుతున్న వివిధ ఆకృత్యాలపై ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని విద్యార్థులు, పరిశోధకులు శుక్రవారం శాంతిర్యాలీ నిర్వహించి సంఘీభావం తెలియజేశారు. వర్సిటీలోని గాంధీ విగ్రహంనుంచి జాతీయ రహదారిపై ఉన్న మెయిన్ గేట్ వరకు ఈ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో సుమారు 600మంది విద్యార్థులు మణిపూర్‌లో మహిళలను కాపాడాలని, ప్రజాస్వామ్యాన్ని నిలబె ట్టాలని, సేవ్ ఇండియా-సేవ్ డెమోక్రసీ- సేవ్ మణిపూర్- ప్రొటెక్ట్ వుమెన్ అంటూ నినదించారు. అనంతరం విద్యార్థి, పరిశోధకులు బి.హర్ష, పావన మూర్తి, కోటియాదవ్, పి.అభిషేక్ తదితరులు మాట్లాడారు. గడిచిన రెండు నెలలుగా మణిపూర్‌లో రెండువర్గాల మధ్య జరుగుతున్న ఆదిపత్య పోరు అక్కడ నివసించే ఒక వర్గంపై దాడిచేసి వారిని అమానవీయంగా హింసి స్తుండటం బాధాకరమన్నారు. దేశంలో జరుగుతున్న ఇంటువంటి సంఘట నలతో భారతదేశ ప్రజాస్వామ్యాన్ని ప్రపంచదేశాల ముందు తలదించుకునేలా చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళలను నడిరోడ్డుపై వివస్త్రలను చేసి ఊరేగించడం, వారిని శారీరకంగా, మానసికంగా, లైంగికంగా వేధించడం ఆపై హత్యలు గావించడం కడు శోచనీయమని వాపోయారు. ఇటు వంటి సంఘటనలు జరుగుతున్నా ప్రభుత్వాలు స్పందించకపోవడం ప్రజా స్వామ్యానికి మాయనిమచ్చగా మిగులుతుందన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం ఫరిడవిల్లాలంటే ఇలాంటి అఘాయిత్యాలు పునరావృతం కాకుండా ప్రభు త్వాలు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. తక్షణమే మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించి అక్కడి బాధితులుగా వారికి ప్రత్యేక ఏర్పాట్లుచేసి సురక్షిత ప్రాంతాల్లో ఉంచాలని ఈ సందర్భంగా కోరారు. మణిపూర్‌లో మహిళలపై అఘాయిత్యాలు చేసిన వారినికఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని వేడుకు న్నారు.మణిపూర్ ఘటనలపై కేంద్రంలో ఉన్న ప్రభుత్వాలు, పార్టీలు, మహిళా సంఘాలు, మహిళా కమిషన్లు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా విద్యార్థులు, పరిశోధకులు కోరారు.



ఎఎన్‌యు వద్ద శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థి, పరిశోధక సంఘాల నాయకులు



వాసవి అమ్మవారి అష్టోత్తర పూజల్లో పాల్గొన్న భక్తులు

## భక్తులు పరిమితం:సుదర్శనం

**శ్రీకాళహస్తి,జూలై 28 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారం భక్తులు పరిమితంగా ఉన్నారు.అధికారులుఅందించిన సమాచారంమేరకు సుమారు 20వేల మంది దర్శించుకున్నట్లు ప్రకటించారు.దాంతో వచ్చిన ప్రతి భక్తుడు స్వామి అమ్మవార్లను సుదర్శనం చేసుకున్నారు. శుక్రవారం ఇక్కడ వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి బంగారుచీర వజ్రవైఢూర్యాలు పొదిగిన కిరీటం ప్రత్యేక అలంకారంగా దర్శనమిచ్చింది. కాగా బెంగుళూరు కు చెందిన అమృతవస్తు నిర్మాణాలసంస్థఅధినేత రాజ సుధాకర్‌బాబు రూ.5.7 లక్షల విలువచేసే బంగారు పొదిగిన రుద్రాక్షల హారాన్ని బహూ కరించారు.ఇక రాహుకేతుదోష నివారణ పూజలు పరిమితంగా జరిగాయి. 2067 పూజలు జరుగగా మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 15 జరిగాయి, స్వామి అమ్మవార్ల అభిషేకాలు 45 జరిగినట్లు ఆలయాధికారులు ప్రకటించారు.

**వాసవి అమ్మవారికి అష్టలక్ష్మీ అష్టోత్రం పూజలు:** శ్రీకాళహస్తి లోని బజారువీధిలో వెలసిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో అధిక శ్రావణ మాసం సందర్భంగా శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. ప్రతి శుక్రవారం ఇక్కడ ఒక్కొక్క రకం పూజలు నిర్వహిస్తున్నారు. రెండవ శుక్రవారం లక్ష్మీనారాయణ విగ్రహాలు, అష్టలక్ష్మీ విగ్రహాలను ఏర్పాటు చేసి అష్టలక్ష్మీఅష్టోత్రం పూజలను నిర్వహించారు. అమ్మవారి మూల విరాట్టుకు ప్రత్యేక అలంకారాలతో కన్నులుమిరుమిట్లు కల్గునట్లు అలంకారం చేసారు. సాయంత్రం ఆలయంలో సుమారు 100 మంది ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్ని అష్టోత్రం పూజలు నిర్వహించారు.ఏర్పాట్లను దేవస్థానం పాలక మండలి, వాసవి మహిళా మండలి, వాసవి సేవకులు,వాసవి యువసేన పర్యవేక్షించారు.ఈ సందర్భంగా పలువురికి అన్నదానం నిర్వహించారు.


**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**

Short Tender Notice No:24/2023-24/SE(W-IV)/EE-VII/DB/Dt : 27-07-2023 (Sl No.1 to 7)
And
Short Tender Notice No:25/2023-24/SE(W-IV)/EE-VII/DB/Dt : 27-07-2023 (Sl No.1 to 5)

| | | | |
|---|---|---|---|
| 01 | No. of Works | : 07 Ns (Seven) | 05 Nos (Five) |
| 02 | Value of Works (ECV) | : Rs.5,28,41,162/- | Rs.6,70,19,916/- |
| 03 | Downloading Starting Date | : 28-07-2023 @ 11.00 PM | 31-07-2023 @ 11.00 PM |
| 04 | Downloading End Date | : 04-08-2023 @ 02.30 PM | 07-08-2023 @ 02.30 PM |
| 05 | Last date of Submission of bid | : 04-08-2023 @ 03.00 PM | 07-08-2023 @ 03.00 PM |
| 06 | Date of Opening Tenders | : 04-08-2023 @ 03.30 PM | 07-08-2023 @ 03.30 PM |
| 07 | Date of Opening CQ (Commercial Bid) | : --- | 08-08-2023 @ 03.00 PM |
| 08 | Date of TQ opening date & Time | : 07-08-2023@ 03.00 PM | 09-08-2023 @ 03.00 PM |

Further Details at http://www.apeprocurement.gov.in, O/o the Executive Engineer - VII, GVMC. For Commissioner, GVMC

వార్త

వృద్ధులు యుద్ధం ప్రకటిస్తే పోరాడేది, మరణించేది మాత్రం యువకులే.

- హెర్బర్ట్ హూవర్

# ఆచరణకు నోచుకోని చట్టాలెందుకు?

జాగ్రత్తలు తీసుకోవడానికి భయపడటానికి చాలా వ్యత్యాసం ఉంది. జాగ్రత్తల పేరుతో భయపెట్టడం, భయపడడం ఏమాత్రం సమంజసంకాదు. తెలుగు రాష్ట్రాలను అతలాకుతలం చేస్తున్న వానలు, వరదలతోపాటు సీజనల్‌గా వచ్చే వ్యాధులు ప్రజారోగ్యంపై దాడిచేసేందుకు పొంచి ఉన్నాయని పాలక పెద్దలు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఈసారి అధిక వర్షాల వల్ల రకరకాల వ్యాధులతోపాటు డెంగ్యూ,స్వైన్‌ఫ్లూ, చికెన్‌గున్యా లాంటి జ్వరాలు వ్యాపించే అవకాశాలున్నట్లు వైద్యులు కూడా ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా కూడా సీజనల్ వ్యాధులు విస్తరిస్తున్నట్లు వార్తలు అందుతున్నాయి. అయితే ప్రజలకు కనీస ఆరోగ్యవసతులు కల్పించే విషయంలో అటు కేంద్రం కానీ, ఇటు రాష్ట్రాల పాలకులు కానీ అంతగా శ్రద్ధచూపడం లేదేమోననిపిస్తున్నది. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా నేటికీ అందరికి వైద్యసదుపాయం అందించలేకపోతున్నారు. ఎందుకోఏమోకానీ వైద్యరంగానికి నిధులు కేటాయించడంలో కానీ మౌలికవసతులు కల్పించడంలో కానీ విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. మొన్న కరోనా సమయంలో మన వైద్యరంగం డొల్లతనం స్పష్టంగా బయటపడింది. ఇక వైద్యం సంగతి దేవుడెరుగు కనీసం వ్యాధులు రాకుండా ముందుజాగ్రత్తలు తీసుకోవడంలో కూడా అధికారగణం విఫలమవుతున్నదేమోననిపిస్తున్నది. పొగ తాగడంవల్ల యేటా ఎనభైలక్షల మందికిపైగా మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. పొగతాగేవారేకాదు వారు పీల్చివదలే సిగరెట్ పొగను పీల్చినవారు కూడా అధిక సంఖ్యలో రోగాలబారిన పడి ఇలా పరోక్షంగా దాదాపు పదిలక్షల మందికిపైగా మరణిస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ లెక్కలే వెల్లడిస్తున్నాయి. దీనికితోడు పొగాకు, దాని ఉత్పత్తులు ఏ రూపంలో తీసుకున్నా ఊపిరితిత్తులు, కేన్సర్ వంటి రోగాలు విజృంభించిపోతున్నాయి. పొగాకు ఉత్పత్తులను పూర్తిగా నిషేధించాలని ఏనాటి నుంచో ప్రయత్నాలు జరుగుతున్నాయి. కానీ అవి కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఇందులో ప్రధాన కారణం పాలకుల్లో త్రికరణశుద్ధి లేకపోవడం. అలాని పొగాకు ఉత్పతుల నిషేధం విషయంలో చర్యలు తీసుకోవడం లేదని చెప్పడం లేదు. చట్టాలు చేస్తున్నారు. కానీ వాటి అమలు గురించి పట్టించుకోవడం లేదు. చట్టాలు చేసేముందు సమగ్రమైన అధ్యయనం చేసి తాము చేసే చట్టాల వల్ల ఎవరికి నష్టం? మరెవరికి ఉపయోగం? నష్టపోయిన వారిని ఎలా ఆదుకోవాలి? అమలులో సాధకబాధకాలు, సాధ్యాసాధ్యాలు అసలు చట్టాన్ని అమలు చేసే సామర్థ్యం, అందుకు తగిన సిబ్బంది ఉందా? తదితర అంశాలను పరిశీలించి చట్టం చేయాలి. బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగడం నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం ఏనాడో చట్టం చేసింది. ఇప్పటికీ అమలుకు నోచుకోలేదనే చెప్పొచ్చు. మద్యపానం, ధూమపానం రెండూ మానవజాతిని పట్టి పీడిస్తున్న భూతాలు. ఒకటి బ్రహ్మారాక్షసి అయితే మరొకటి పిశాచం. ఇందులో మరో వాదనకు తావులేదు. ఊపిరితిత్తుల కేన్సర్ మరెన్నో రోగాలకు ఈ మద్యం, ధూమపానం కేంద్ర బిందువు అని వైద్యనిపుణుల అధ్యయనాల్లో తేలింది. ఆదాయం కోసం మద్యాన్ని పెంచి పోషిస్తున్న పాలకులు ధూమపానం విషయంలో చర్యలు తీసుకుంటున్నట్లు చెప్తున్నారే కానీ అవి ఆచరణలో చూపలేకపోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ధూమపానంలో దాదాపు 130 కోట్ల మందికిపైగా మునిగి తేలుతున్నారు. భారతదేశానికి సంబంధించి ఇరవై కోట్లమందికిపైగా పొగాకుకు అలవాటుపడ్డారు. ఇందులో బీడీలు తాగేవారే ఎక్కువ. బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల వయసులోనే ఇది ఆరంభంకావడం ఆందోళన కలిగించే అంశం. సిగరెట్ పొగలో 4వేల800 ప్రమాదకర విష వాయువులున్నట్లు గుర్తించారు. ఇవి అనేక రోగాలకు కారణమవుతున్నాయి. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ఏనాడో పొగాకును పారద్రోలేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. బీడీ కట్టల మీద భయం గొలిపే పుర్రెబొమ్మ ముద్రించాలని ఉత్తర్వులు జారీ చేశారు. క్రమేణా పొగాకును నిషేధిస్తామని ప్రకటించారు. కానీ అందువల్ల జీవనోపాధి కోల్పోతున్న వారి కుటుంబాల గూర్చి పట్టించుకోకపోవడం దురదృష్టకరం. దీంతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది బీడీకార్మికుల నుంచి వ్యతిరేకత వ్యక్తమయింది. జీవనోపాధి కోల్పోతున్నామని అప్పట్లో ఆందోళనకు దిగి రోడ్లపైకి వచ్చారు. వాస్తవంగా చూసినా బీడీ పరిశ్రమ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కోట్లాది మందికి బతుకు తెరువు ఇస్తున్నదనేది కాదనలేని వాస్తవం.అడవుల్లో ఉన్న లక్షలాది మంది గిరిజన కుటుంబాలకు బీడీఆకు సేకరణ ప్రధాన ఆదాయ వనరు ఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. ఈ వాస్తవాలు పట్టించుకోకుండా బీడీ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నాలు చేయడం అవివేకం అనిపిస్తున్నది. దీంతో వారంతా సంఘటితమై ఎదురు తిరగడం, బీడీఆకుల కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకుల ఒత్తిడి తోడుకావడంతో విరమించుకోవాల్సి వచ్చింది. దీనికి తోడు చట్టం అమలు చేసేందుకు అవసరమైన యంత్రాంగం లేదు. ఆదాయం కోసమే ప్రభుత్వం లైసెన్సులు ఇచ్చి ప్రోత్సహిస్తూ మరొకపక్క నిషేధిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం ఎంతవరకు సమంజసమో ఆత్మపరిశీలన చేసుకోవాలి. పొగాకు ఉత్పత్తులు, అమ్మకాలు వ్యాపారాలపై ప్రత్యేక్షంగా, పరోక్షంగా కొన్ని కోట్ల కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి. వారికి ముందుగా ప్రత్యామ్నాయం చూపించాలి. అంతేకానీ కాగితాల మీద చట్టాలు చేసి చేతులు దులుపుకుంటే ప్రయోజనం ఉండదు.



కలాలు చాలా ప్రమాదకరమైన పరికరాలు. కత్తుల కంటె పదునైనవి. కొరడాలు, కడ్డీల కంటె లోతుగా గాయపరుస్తాయి.

జాన్ టేలర్



ఒక జాతి బలం, ప్రగతి ఆ జాతి యువత తెలివి తేటల మీద, సౌశీల్యం మీద ఆధారపడి ఉంటాయి.

వావెన్

## ప్రజావాక్కు



### ప్రబలుతున్న సీజనల్ వ్యాధులు

**రాష్ట్రవ్యాప్తంగా** వర్షాలు కురుస్తున్నాయి. వర్షాకాలంలో అపరిశుభ్రతకు ఏమాత్రం తావుఇచ్చినా మనంమలేరియా, టైఫాయిడ్,జ్వరం, డెంగ్యూ, చికెన్‌గున్యా వంటి ప్రాణాంతక వ్యాధుల బారినపడటం జరుగుతోంది. వర్షాకాలం రానే వచ్చింది. ఇక మనమంతా వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతోపాటు మన ఇంటిని, పరిసరాలను సైతం అత్యంత శుభ్రంగా పెట్టుకోవాలి. ఎందుకంటే ఈ వర్షాకాలంలో ఏమాత్రం అపరిశుభ్రతకు తావు ఇచ్చినా ఇంటి ఆవరణలోని గుంతలలోను, తీసి పారేసిన వస్తువులలోను మురికినీరు నిల్వ ఉండేందుకు ఏమాత్రం అవకాశం ఇచ్చినా అవి దోమలకు ఆనవాలుగా మారడంతోపాటు ఇంట్లో తిష్టవేసి తద్వారా డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా, డయేరియావంటి వ్యాధులు మనపై దాడిచేసి మన రోగనిరోధక వ్యవస్థను అత్యంత దారుణంగా తీసేందుకు ఎక్కువగా అవకాశం ఉంటుంది. ముఖ్యంగా దోమకాటు వల్ల ప్రబలే డెంగ్యూ వ్యాధి అత్యంత ప్రమాదకరమైనది. చికిత్స సకాలంలో జరగకపోతే ప్రమాదం పొంచి ఉంటుంది.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### గ్రామీణ వైద్యులను గుర్తించాలి

గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు మెరుగైన వైద్యసేవలు అందచేస్తున్న ఆర్ఎంపి,పిఎంపిలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి శిక్షణతరగతులు నిర్వహించి సర్టిఫికెట్లు అందచేయాలి. కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు చేరువగా ఉండి, వైద్యసేవలు అందించి సుమారు యాభైమంది ఆర్ఎంపి, పిఎంపిలు ప్రాణాలు కోల్పోయారు.టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో శిక్షణ తరగతులు నిర్వహించి గుర్తింపు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సరికాదు.

-ఎన్.రాజేష్, నిజామాబాద్‌జిల్లా

### భద్రతా మండలిని విస్తరించాలి

**ఐక్యరాజ్యసమితి** భద్రతా మండలిలో కేవలం ఐదు దేశాలను మాత్రమే శాశ్వత సభ్యదేశాలుగా ప్రకటించి వాటికి వీటో అధికారాన్ని ఇవ్వడం జరిగింది. ఈ అధికారంతో ఈ దేశాలు ప్రపంచాన్నే శాసించాలని చూస్తున్నాయి. న్యూక్లియర్ టెస్టులు కూడా ఈ సూపర్‌పవర్ దేశాలు చేసుకోవచ్చు. వీటితోపాటు పదితాత్కాలిక సభ్య దేశాలు కూడా ఉంటాయి.వాటికి వీటోఅధికారం ఉండదు. కేవలం నామ మాత్రంగానే తాత్కాలిక దేశాలు వ్యవహరిస్తాయి. సభ్య దేశాలు చేసే తీర్మానాలను వీటో అధికారం గల దేశాలు తమకి అనుకూలంగా లేకపోతే అడ్డుకుంటున్నాయి.

-చింతమేకల నరేంద్ర, సత్యసాయిజిల్లా

### ఎందుకిన్ని పార్టీలు!

**ఒకప్పుడు** కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు మాత్రమే ఉండేవి. ఆ పార్టీనాయకులు పదవులకోసం అధికారం కోసం పాకులాడే వారుకాదు. ప్రజలకోసం నిజాయితీగా పనిచేసేవారు.విలువలకు కట్టుబడి ఉండేవారు. కాని ఇప్పుడు పరిస్థితుల్లో చాలా మార్పు వచ్చింది.నాయకులకు అధికారదాహం,పదవీవ్యామోహం బాగా ఎక్కువయ్యాయి.వీటికోసం ఎవరు పడితే వారు రాజకీయాల్లోకి వస్తున్నారు.పార్టీలు పెట్టుకుంటున్నారు. తమ చేతులతో మాటలతో పాలన చేస్తున్న వారిని డిస్ట్రబ్ చేస్తున్నారు. ప్రజలను కన్‌ఫ్యూషన్‌లో పడేస్తున్నారు.ఏలికలపై ఉన్న కోపాన్ని అయిష్టతని అడుగడుగునా ప్రదర్శిస్తున్నారు. ముఖ్యమంత్రిని తిట్టడమే గొప్పని ఫీలైపోతున్నారు. ఇలా చేయడం ఎంతవరకు సమంజసమో పార్టీ నాయకులు ఆలోచించుకోవాలి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### దళారుల చేతుల్లో నిరుద్యోగులు

**వివిధ** ప్రభుత్వ శాఖల్లో విద్యాలయాల్లో ఖాళీలున్నాయని, ఉద్యోగాలు ఇప్పిస్తామని పలువురు నేతలు, దళారులు నిరుద్యోగుల వద్ద పెద్ద మొత్తంలో డబ్బు గుంజుతున్న వార్తలు నిత్యం పత్రికల్లో వస్తున్నాయి. నిరుద్యోగులు ఇలాంటి వారి ఉచ్చులో పడి డబ్బులు పోగొట్టుకోవద్దు.ఉన్న ఉద్యోగులకే జీతాలు చెల్లించే పరిస్థితి లేదు. ఇంకా కొత్తగా నియామకాలు ఎండమావే. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న దుర్బుద్ధితో నిరుద్యోగులకు వలవేస్తున్నారు.పోలీసుస్టేషన్ల చుట్టూ తిరిగినా పోయిన డబ్బు తిరిగి రాదు. ఎదురు కేసులు పెట్టే దుస్థితి నెలకొంది. వాస్తవ పరిస్థితి గుర్తెరిగి నిరుద్యోగులు అప్రమత్తంగా ఉండాలి.

-పి.నాగేంద్ర, కర్నూలు జిల్లా

### ఇళ్ల స్థలాల పంపిణీ మాటలకేనా?

**ఇళ్ల స్థలాల** పంపిణీకి రాష్ట్రపాలకులు కుటీల ఆలోచనలతో ప్రజాధనం వృధాతప్ప ఎటువంటి ప్రయోజనంలేదు. అమరావతిలో ఎటువంటి మౌలిక వసతులు లేకుండా ఉపాధి లేకుండా సెంటు స్థలం ఇచ్చి ఎవరిని మోసం చేస్తున్నారు. భూములు ఇచ్చిన రైతులకు కౌలుడబ్బులు కూడా ఇవ్వలేని దౌర్భాగ్యస్థితికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీసుకొచ్చారు. రాష్ట్ర హైకోర్టుకు వెళ్లే మార్గంలో వీధి దీపాలు కూడా ఏర్పాటు చేయని పాలకులు పేదలకు స్థలం ఇవ్వడం వలన ఎటువంటిఉపయోగం ఉండదు.నాలుగు సంవత్సరాలుగా దురాలోచనలతోపాలన సాగిస్తున్నారు.ప్రజావేదిక కూలగొట్టారు. కనీసంఆవ్యర్థాలను కూడా తొలగించలేదు.పాలకుల విధ్వంసాన్ని రాష్ట్ర ప్రజలంతా అసహ్యించుకుంటున్నారు.

-కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మిస్టరీగా మిగులుతున్న మిస్సింగ్ కేసులు!

**కొందరు సంఘవిద్రోహశక్తుల బారినపడి మాయమైపోతున్నారు. మాయమాటలతో నమ్మించి మోసంతో తీసుకువెళ్లి మూడోకంటికి తెలియకుండా మట్టుపెట్టి శవాన్ని దొరకకుండా చేస్తే చట్టం నుంచి తప్పించుకోవచ్చనే నమ్మకం నేరస్తుల్లో రోజురోజుకు పెరిగిపోతున్నది. శవం దొరికితే హత్యకేసు కింద నేరం నమోదు అవుతున్నది. దొరకకుండా చేయగలిగినా, ఒకవేళ దొరికినా శవాన్ని గుర్తుపట్టకుండా చేస్తే మిస్సింగ్ కేసుకే పరిమితమై ఎఫ్ఐఆర్‌తో రికార్డుల్లో ఉంటుంది. అందుకే గుర్తుతెలియని శవాల సంఖ్య పెరుగుతున్నది. ఇక పోలీసు వర్గాలు అన్నట్లు అదృశ్యమైనవారు తిరిగి వస్తే ఆ సమాచారాన్ని సేకరించి రికార్డుల్లో నమోదు చేయడం పెద్దకష్టమైన పనికాకపోవచ్చు. అలా చేయగలిగితే వాస్తవంగా ఎంత మంది అదృశ్యమైపోయారో స్పష్టంగా తెలుస్తుంది.**

దామెర్ల సాయిబాబ

దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న మిస్సింగ్‌కేసుల పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతుంది. ఈ కేసుల్లో దర్యాప్తులో అధికారులు అంతగా శ్రద్ధచూపడం లేదనే విమర్శలు కూడా వెల్లుబుకుతున్నాయి.వీటిపై పటిష్టమైన చట్టంకూడా లేకపోవడం మరో కారణంగా చెబుతున్నారు. మహిళలను పూజ్యభావంతో చూసి గౌరవించే భారతావనిలోనే గతమూడేళ్లలో పదిలక్షల అరవైఒక్క వేల మంది మహిళలు అదృశ్యమయ్యారని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి అజయ్‌కుమార్ మిశ్ర బుధవారం రాజ్యసభలో వెల్లడించారు.ఎన్‌సిపిఎంపి ఫౌజియాఖాన్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ విస్తుపోయే విషయాలు వెల్లడించారు. జాతీయ నేర రికార్డుల బ్యూరోగణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా గత మూడేళ్ల కాలంలో రెండులక్షల ఇరవైఒక్కవేల మంది బాలికలు అదృశ్యమైనట్లు వెల్లడించారు. తెలంగాణలో 2019 నుంచి 2021 వరకు 34వేల495 మంది మహిళలు ఎనిమిదివేల 66 మంది బాలికలు అదృశ్యమయ్యారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో ఆ మూడేళ్లలో 22వేల 278మంది మహిళలు, ఏడువేల తొమ్మిదివందల పద్దెనిమిది మంది బాలికలు మిస్స్అయినట్లు ఆయన స్పష్టం చేశారు. ఇదేకాదు అంతకుముందు నుంచి కూడా ఈఅదృశ్యాలు పెరిగిపోతూనే ఉన్నాయి. 2015-19 మధ్య బాలల అదృశ్య ఘటనలు పదహారుశాతం పెరిగినట్లు రికార్డులే వెల్లడిస్తున్నాయి. అయితే పోలీసువర్గాలు మాత్రం ఈ అంకెలను అంగీకరించడం లేదు. మొన్న కేంద్రమంత్రి రాజ్యసభలో వెల్లడించిన వివరాలను విబేధిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి కొంతమేరకు వివరణ ఇచ్చారు. అదృశ్యమైనవారిలో అధికశాతం తిరిగి వస్తున్నారని అయితే వారు అలా తిరిగి వచ్చిన విషయాన్ని బాధిత కుటుంబాలు పోలీసులకు తెలియచేయకపోవడం వల్ల రికార్డుల్లో అదృశ్యాల సంఖ్య అంతగా పెరిగిపోతున్నదని వివరించారు. ఎవరు ఏమన్నా ఈ అదృశ్యాల సంఖ్య అంతకంతకు పెరిగిపో తున్నదనేది కాదనలేని వాస్తవం. ఇందుకు రకరకాల కారణాలు ఉండొచ్చు. కొన్ని సందర్భాల్లో బాధితులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు.పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకున్న దేశంలోని అనేక హైకోర్టులు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. కోర్టులు జోక్యం చేసుకున్నప్పుడు పోలీసులు ఆగమేఘాలపై ప్రత్యేకబృందాలతో దర్యాప్తు చేయించి తప్పిపోయిన వారిని న్యాయస్థానాల్లో హాజరుపరిచిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. న్యాయస్థానాలు జోక్యం చేసుకుంటేనే ఏమైన ఫలితం ఉంటుందనే విశ్వాసం సామాన్యుల్లో రానురాను పెరిగిపోతున్నది. పోలీసులకు ఫిర్యాదు చేస్తే అంతగా పట్టించుకోరనే విమర్శలు కూడాఉన్నాయి.ఇది పోలీసులకు ఇబ్బందికర పరిస్థితే. అదృ శ్యమైన తమ కుటుంబ సభ్యుల కొరకు తెలుగురాష్ట్రాల్లో వేలాది కుటుంబాలు ఏళ్లతరబడి కళ్లలో ఒత్తులు పెట్టుకొని ఎదురుచూస్తున్నాయి. అనారోగ్యంతోనో, ప్రమాదంతోనో ఇతర కారణాలతో మరణిస్తే బాధ ఉంటుంది. కానీ కాలంగడిచే కొద్దీ రోజువారీ కార్యక్రమంలో నిమగ్నం కావడం, ఇతర పనుల ఒత్తిడితో క్రమేపీ ఆ బాధను మరిచిపోతే ఆ వ్యక్తిలేని లోటును పూర్తిగా మరచిపోతారని చెప్పలేంకానీ మృతిచెందిన వ్యక్తులకు సంబంధించి జ్ఞాపకాలను అప్పుడప్పుడు నెమరవేసుకుంటూనే ఉంటారు. కొన్నివర్గాల్లో అయితే చనిపోయిన రోజును గుర్తుంచుకొని తిథి లాంటి కార్యక్రమాలు పిండప్రదానాలు చేస్తుంటారు. ఇంకొందరు పెద్దలో,ప్రముఖులను గుర్తుంచుకొని వర్ధంతి కార్యక్రమాల పేరున సభలు, సమావేశాలుపెట్టి వారు చేసిన సేవలను తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటుంటారు. కానీ ఆకస్మికంగా ఎవరైనా అదృశ్యమైతే నెలలతరబడి,ఏళ్లతరబడి ఆచూకీ తెలియకపోతే ఆ కుటుంబం అనుభవిస్తున్న నరకయాతనను మాటల్లో వర్ణించలేం. చనిపోయారో, బతికిఉన్నారో తెలియదు. ఎలాంటి కష్టాలు అనుభవిస్తున్నారో, తిరిగివస్తారో,రారో తదితర ఆలోచనలతో కుటుంబం అనుభవించే మానసికక్షోభ వర్ణనాతీతం. దురదృష్టవశాత్తు తెలుగురాష్ట్రాల్లో యేటా వేలాదిమంది అదృశ్యమైపోతున్నారు. దశాబ్దాలు దాటిపోతున్నా ఆచూకీ దొరకకుండాపోతున్నారు. కుటుంబ సభ్యులు గుడులు, గోపురాల చుట్టూ తిరుగుతున్నారు. కన్పించిన ప్రతిస్వామికి, బాబాలకు మొక్కుతున్నారు. ఆ బాబాలు

**ఒక్క మాట**

చెప్పేదంతా అమలు చేస్తున్నారు.ఇందుకు ఎంత డబ్బు ఖర్చుచేస్తున్నారో చెప్పలేం, ఎన్నోకేసులు అసలు పోలీసులదృష్టికే రాకుండా పోతున్నాయి. తీవ్రవాద ప్రాబల్యం ఉన్నప్రాంతాల్లో మారుమూల గ్రామాల్లో యువతీయువకుల అదృశ్యాల గురించి పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెనుకంజ వేస్తున్నారు.ఆ అదృశ్యం అటుంచి తీవ్రవాదులతో కలిసి ఉంటారనే అనుమానంతో మిగిలిన కుటుంబ సభ్యులను వేధింపులకుగురి చేస్తారనే భయంతో ఫిర్యాదు చేయడానికి కూడా కొన్నిప్రాంతాల్లో ముందుకు రావడంలేదు. మరికొన్ని ప్రాంతాల్లో యువతులు అదృశ్యమైనప్పుడు తమ కుటుంబ గౌరవ ప్రతిష్టకు ఎక్కడ భంగం కలుగుతుందనే భయంతో పక్కవారికి కూడా తెలియకుండా జాగ్రత్తలు పడుతున్నసంఘటనలు కోకొల్లలు. యువతిపోయి తిరిగి వచ్చినా,వివాహం, తదితర విషయాల్లో సమస్యలు ఎదురవుతాయని, రాకపోయినా మిగిలిన వారికి పెళ్లి సంబంధాలు కుదరడంలో కష్టాలు ఎదురవుతాయని నోరు విప్పలేకపోతున్నారు.ఇలా ఎన్నోకేసులు నమోదు కావడం లేదు.అయితే నమోదు అయిన కేసులు కూడా పోలీసులు అంతగా పట్టించుకోవడం లేదు.వారికి ఉన్న పనులఒత్తిడి ప్రాధాన్యత దృష్ట్యావీటిపై దృష్టి సారించలేక పోతున్నారు. అసలే సిబ్బంది కొరతతోఉన్న పోలీసు విభాగానికి నేరాలతోపాటు ముఖ్యంగా అన్నింటికంటే మించి వివిఐపి భద్రత లాంటి కార్యక్రమాలు పెరగడంతో వీటిపై శ్రద్ధచూపడం లేదు.అయితే వివిఐపిలోలేక వారి కుటుంబ సభ్యులు మిస్స్ అయినప్పుడు అప్పుడు మాత్రంకొద్దిగా పట్టించుకొని దర్యాప్తు చేస్తున్నట్టు కన్పించినా అంతగా ఫలితాలు రావడంలేదు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వెంకటస్వామి మనువడు వికాస్ గతంలో అదృశ్య మైన కేసులో రాష్ట్రపోలీసులు ఆనాడు ప్రతిష్టాకరంగా తీసుకున్నారు. ఆ తర్వాత కేసును సిబిఐకి అప్పగించారు. ఇప్పటికీ ఫలితం లేకుండాపోయింది.ట్రాన్స్‌పోర్టు విభాగంలో అడిషనల్ కమిషనర్‌గా పదవీ విరమణ చేసిన సైదులు ఇంటి నుంచి వెళ్లి తిరిగిరాలేదు. ఆయన కుటుంబసభ్యులు కాళ్లకు బలపం కట్టుకొని హోంమంత్రి, ముఖ్యమంత్రి పోలీసు అధికారులచుట్టూ తిరిగినా ఇప్పటికీ ఆచూకిలేదు. అంతకు ముందు కరీంనగర్ జిల్లాలో ఒక పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ తన కుమారుడితోసహా అదృశ్యమైపోయారు. ఇలా ఎందరో అదృశ్యమైపోతున్నారు. ఆ కుటుంబాలు అనుభవిస్తున్న బాధవర్ణనాతీతం. భర్త బతికిఉన్నాడో లేదో చెప్పలేరు. హిందూసంప్రదాయం ప్రకారం కర్మకాండలు నిర్వహించాలో లేదో తెలియదు. ముత్తయిదువుగా ఉండాలో లేదోతెలియని అయోమయం. ఏ శుభకార్యలకు వెళ్లినా అవమానాలు తప్పవు. ఇవన్నీ ఒకరోజు కాదు, రెండురోజులు కాదు, వారం కాదు సంవత్సరాల తరబడి వేలాదికుటుంబాలు అనుభవిస్తున్న మానసిక వేదన ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇక అదృశ్యమైన వ్యక్తికి సంబంధించి వారసత్వ హక్కులు ధృవీకరణ పత్రంరాదు. పింఛన్ లాంటి అవకాశాలు అంత సులభం కాదు. చట్టం ప్రకారం ఏడు సంవత్స రాలు ఎదురుచూడాల్సిందే. ఏడేళ్ల తర్వాత అప్పటికీ ఆచూకి తెలియకపోతే మరణించినట్లుగా భావించి పింఛన్ ఇతర సౌకర్యాలు ఆ కుటుంబంలోని వారసులకు ప్రభుత్వంఅందిస్తుంది. కొందరు సంఘవిద్రోహశక్తుల బారినపడి మాయమైపోతున్నారు. మాయమాటలతో నమ్మించి మోసంతో తీసుకువెళ్లి మూడోకంటికి తెలియకుండా మట్టుపెట్టి శవాన్ని దొరకకుండా చేస్తే చట్టం నుంచి తప్పించుకోవచ్చనే నమ్మకం నేరస్తుల్లో రోజురోజుకు పెరిగిపోతున్నది.శవం దొరికితే హత్యకేసు కింద నేరం నమోదు అవుతున్నది. దొరకకుండా చేయగలిగినా ఒకవేళదొరికినా శవాన్ని గుర్తుపట్టకుండా చేస్తే మిస్సింగ్ కేసుకే పరిమితమై ఎఫ్ఐఆర్‌తో రికార్డుల్లో ఉంటుంది.అందుకే గుర్తుతెలియని శవాల సంఖ్య పెరుగుతున్నది. ఇక పోలీసు వర్గాలు అన్నట్లు అదృశ్యమైనవారు తిరిగి వస్తే ఆ సమాచారాన్ని సేకరించిరికార్డుల్లో నమోదు చేయడం పెద్దకష్టమైన పనికాకపోవచ్చు. అలా చేయగలిగితే వాస్తవంగా ఎంత మంది అదృశ్యమైపోయారో స్పష్టంగాతెలుస్తుంది. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈవిషయంలో శ్రద్ధచూపాలి. అంతేకాని ఇది రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతఅని కేంద్ర పెద్దలు తోసివేయడం ఏమాత్రం న్యాయంకాదు.చట్టంలో అవసరం అనుకుంటే మార్పులు చేయాలి. పోలీసు శాఖలో దీనికో ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలి. ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం చేసినా ప్రజాస్వామ్యవ్యవస్థపైనే విశ్వాసం సన్నగిల్లే ప్రమాదం ఉంది. ●

# మేనిఫెస్టోలు, సంక్షేమ పథకాలకే ఓట్లు రాలవు!

తిరుమలశెట్టి సాంబశివరావు

మన తెలుగు రాష్ట్రాల్లో జనాకర్షక పథకాలతో గెలుపొందవచ్చని కొందరునేతలు భావిస్తున్నారు. ఎన్ని పథకాలు పెట్టి, వరాలు ప్రకటించినా ప్రజలుమాత్రం ఆనాటి ప్రభుత్వపనితీరు, అవినీతి, అక్రమాలను కూడా దృష్టిలో పెట్టుకొని ఓటేస్తారని గత ఎన్నికలు నిరూపిస్తూనే ఉన్నాయి. ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ గతంలో త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ వంటి వారు 20 సంవత్సరాలకుపైగా ఏకధాటిగా అధికారంలో ఉండటానికి కారణం వారి నిజాయితీ,నిరాడంబర పాలనేగాని పంచుడు పథకాలు కావు. ఇక 2014సంవత్సరం ఎన్నికల్లో పరిపాలనాదక్షుడు, హైటెక్ ముఖ్యమంత్రిగా పేరొందిన చంద్రబాబుని గెలిపిస్తే తానూ సంక్షేమ పథకాల మాయలోపడి, గతంలో వలె పరిపాలనపై దృష్టిపెట్టకుండా కుల,మత, ఉద్యోగ వర్గాలకు ఎన్నో ప్రయోజనాలు కల్పించినా ఓడిపోయాడు. అంటే లబ్ధిదారులు కూడా అధికశాతం ఓట్లు వేయలేదు. బాధ్యతారాహిత్యం, తాగుడు, గంజాయి వంటి మత్తుపదార్థాలు, అక్రమాలను పెంచుతున్న ఈ జనాకర్షక పథకాలని, చైతన్యవంతులు హర్షించరు. పాలాభిషేకాలు,పాదపూజలు చేసే వారికంటే ఈ సైలెంట్ ఓటర్ల సంఖ్య వారి ప్రభావం కూడా ఎక్కువే. ఎన్నికల్లో ముంచేది, తేల్చేది వారే. మన ప్రభుత్వ పెద్దలు నిజాయితీ, నిరాడంబరంగా ఉంటే ప్రజానీకం కూడా ఉచితాలు ఆశించరు. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయాల్లోకి దిగి సొంత ఆస్తులు, పొలాలు పోగొట్టుకునే వారు అధికంగానే ఉన్నారు. అయితేనేటి విలాస సంస్కృతిలో, నేతలు మేస్తుంటే మనమెందుకు గట్టున ఉండాలనే ధోరణి కొంత పెరిగి స్థితిపరులు కూడా వృద్ధాప్యపు పింఛన్ల వంటి ప్రలోభాలకు లొంగిపోతుంటే సమాజం క్రమంగా అవినీతి మయమైపోతుంది. అందుకే విద్యుత్, పెట్రోల్, గ్యాస్ వంటి పన్నుపోట్లను రాజకీయనాయకుల అవినీతి, అక్రమాలను గట్టిగా వ్యతిరేకించలేని రాజీధోరణిలోకిపోతున్నారు. కొందరు నేతలు కోరేది కూడా అదే. క్రమశిక్షణ లేని జాతి పునాది లేని భవనం వంటిది.ఈ జనాకర్షక పథకాలతో ఒక విపక్షనేత చెప్పినట్లు చాక్లెట్ ఇచ్చి చైన్ లాక్కున్న విధంగా మన వద్ద నుండి పన్నుపోట్లతో రెట్టింపు లాక్కుంటున్నారు. సక్రమ పరిపాలన, పురపాలన లేక అవినీతి,అరాచకాలు పెరిగిపోతున్నాయి.గుడిలో గోల చేయకపోతే గుగ్గిలం వేసినంత పుణ్యం అనే సామెతలా, సమర్థత కలిగిన నేతలైనా నిజాయితీ పాలనతో దుబారా తగ్గించి అవసరమైన సంక్షేమ పథకాలను పేదలకే అందిస్తూ పెంచిన పన్నుల భారం తగ్గించి బీహార్, కేరళలో వలె మద్యపాన నిషేధం విధిస్తామని హామీలిస్తే సమాజం మొత్తానికి ప్రయోజనం గనుక ప్రజలు ముఖ్యంగా మహిళలు తప్పక ఆదరిస్తారు. ఇక ఎన్నికల పొత్తు విషయానికొస్తే టిడిపి పార్టీ కొంత ఊగిసలాటలోఉన్నా,జనసేన, వామపక్షాలతో పొత్తుపెట్టుకుంటే మంచిది. గతంలోవలె బిజెపితో శతృత్వం, ఇప్పుడు స్నేహంగాని అవసరంలేదు. అప్పుడు బిజెపిపై విద్యావంతులు, ప్రజానీకంలో ఇంత వ్యతిరేకత లేదు. గోలగోవింద స్వామి ముడుపులు వెంకటేశ్వర స్వామికి అనే సామెతలా అభివృద్ధి, దేశభక్తి, నిజాయితీ అని గోలచేస్తూ పేద, సామాన్య ప్రజానీకం, అద్వానీ బాట వీడి కార్పొరేట్ పెద్దలకు నిజాయితీగా ప్రజాసంపద,ప్రకృతి సంపదలను చౌకగా కట్టబెట్టుతుందనే అపఖ్యాతి వచ్చింది.బ్రిటిష్ వారి ఈస్ట్ ఇండియా కంపెనీ పోయి వెస్ట్ ఇండియా కంపెనీల హవా పెరిగిపోతుంది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సామాన్యులపై ఇంత పన్నుల భారం లేదు. ఓట్లుపోతాయనే భయంతో ఉచిత విద్యుత్,ప్రత్యేకహోదా,ప్రత్యేకప్యాకేజీ వంటి వాటిపై యూటర్న్‌లతో టిడిపి దెబ్బతిన్నది. మళ్లీ యూటర్న్ సమంజసంకాదు. నిర్ణయాలు మంచివైతే, సహేతుకంగా వివరిస్తే ప్రజలు క్రమంగా గ్రహిస్తారు. తాత్కాలిక ప్రయోజనాలకంటే శాశ్వత ప్రయోజనాలే ముఖ్యం.నాయకుని వెంట ప్రజలు నడవాలి గాని,ప్రజల వెంట నాయకుడు కాదు.చివరిగా మన ప్రతిపక్షనేతలు కూడాబాధ్యతగా మాట్లాడాలి.అధికారం కొరకు ఎన్నికల వేళ నేతలు మేనిఫెస్టోల్లో ఎన్నో చెబుతారు. ప్రజలు వాటిని నమ్మిగుడ్డిగా ఓట్లు వేయరు. ఇప్పటికే రాష్ట్రంపై 12లక్షల కోట్లరూపాయల అప్పులభారంఉన్నదని విపక్షాలే ఆరోపించాయి.అన్నీ అమలుచేయాలంటే ఆభారం మళ్లీ ప్రజలే గదామోసేది. లేకపోతే కొన్ని పథకాలైనా రద్దు చేయాలి. కనుక ఇకనైనా మన నేతలు అనుచిత పథకాల వల్ల పెరుగుతున్న దుష్పరిణామాలపై ప్రజలను చైతన్యపరచాలి. ●

# అంతరిస్తున్న పులులను రక్షించుకోలేమా?



రుద్రరాజు

అటవీ ఆవరణ వ్యవస్థకే పులి ఒక శిఖరాయమానం. పర్యావరణ వ్యవస్థ శ్రేయస్సుకు పులులు ఎంతో కీలకం. అనేక జీవరాశుల మనుగడకు పులులు మూలం. అడవులు మన గలగాలన్నా, ఆవరణ వ్యవస్థ సమతౌల్యంగా ఉండాలన్న పులులు ఉండాల్సిందే. ముఖ్యంగా ఆహారగొలుసులో పులుల స్థానానికి చాలా ప్రాముఖ్యత ఉంది. ఆహార గొలుసులో సమతుల్యలతను స్థిరంగా ఉంచుతూ వాతావరణ పరిరక్షణలో పులులు కీలకపాత్ర పోషిస్తాయి.పులుల సంఖ్య తగ్గితే శాకాహార జంతువులు పెరిగి అవన్నీ చెట్లను అతిగా మేయవచ్చు. దీనివల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుంది. అందుకే పులులను సంరక్షించడం అత్యావశ్యకం. అంటే పులులు ఉంటేనే అడవులు బాగుంటాయి.అడవులు బాగుంటేనే జంతుజాలం బాగుంటుంది. పులులు ఆరోగ్యకరమైన జీవావరణ వ్యవస్థకు సూచికలు. పులి చూపే గాంభీర్యం దాని నడక ఒక రాజసం. వన్యప్రాణి పులి మన జాతీయ జంతువు కూడా. అంతేకాదు ప్రపంచంలోనే పులుల జనాభాలో మనదేశానిదే అగ్రస్థానం. వందేళ్లక్రితం వరకు ఈభూమి మీద పులిరాజ్యాలు ఉండేవి. పులులు గణనీయంగా ఉండేవి. అటువంటి పులుల మనుగడ నేడు ప్రశ్నార్థకంగా మారింది. దీనికి పులుల ఆవాసాల ఆక్రమణ, ప్రకృతి విపత్తులు వలన పులుల ఆవాసాలు దెబ్బతినడం, విచక్షణరహితంగా పులులను వేటాడటం, అడవుల నరికివేత, మానవ-వన్యప్రాణి సంఘర్షణ, ఆహార లభ్యత తగ్గడం. అడవుల్లో అగ్నిప్రమాదాలు, పశువుల మేతను నియంత్రించకపోవడం, కలపేతర అటవీఉత్పత్తులను అధికంగా సాగుచేయడం,గనుల తవ్వకం, మౌలిక వసతుల విస్తరణతోపాటు పులి చర్మం, పులి ఎముకలు, గోర్లు, వెంట్రుకలు ఇలా దాని శరీరంలోని అన్ని భాగాలకూ అంతర్జాతీయ మార్కెట్లో మంచి డిమాండ్ ఉండడంతో వాటిని విశృంఖలంగా వేటాడుతున్నారు. వీటన్నింటి ఫలితంగానే పులుల జనాభా క్షీణించడం ఆరంభమై క్రమేపీ అవి అంతరించిపోయే జాతుల జాబితాకు చేరిపోయాయి. ప్రపంచ వ్యాప్తంగా1913లో దాదాపు లక్షవరకు పులులు ఉండేవి. అయితే ప్రస్తుతం వాటి సంఖ్య 3200గా మారిపోయింది. ఈ వందేళ్ల కాలంలో దాదాపు 93శాతం పులులు అంతరించిపోయాయి. ఈ కారణంగానే 1986లోనే పులిని అంతరించిపోతున్న జాబితాలో చేర్చారు. ఈనేపథ్యంలో పులుల సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు 2020 నుంచి యేటా జులై 29న గ్లోబల్ టైగర్ డేగా పాటిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా 13 దేశల్లో పులులు ఉన్నాయి. ఈ దేశాల్లోని



మొత్తం పులుల్లో 75 శాతం భారత్‌లోనే ఉన్నాయి. బంగ్లాదేశ్, భూటాన్, కంబోడియా, చైనా, ఇండోనేషియా, మలేసియా, మయన్మార్ వంటి దేశాల్లో పులులు బాగా కనిపిస్తాయి.2010లో ప్రపంచవ్యాప్తంగా 3200పులులు ఉండగా 2020 ఆనాటికి ఆ సంఖ్య 3,900కి చేరింది. పులుల జనాభాలో పెరుగుదల సుమారు 22శాతం ఉందని గణాంకాల ద్వారా తెలుస్తోంది. అయితే ప్రపంచంలో 690 పులులు పెరగగా, ఒక్క భారత్‌లోనే వాటిసంఖ్య 500 పెరగడం విశేషం. జాతీయ జంతువైన పులి 1947లో 15వేల వరకూ ఉండగా 1972 నాటికి వీటి సంఖ్య 1827కు పడిపోయింది. ఈ సమయంలో పర్యావరణ పిరమిడ్‌లో పెద్దపులిని అగ్రసూచిగా భారత్ గుర్తించింది. ఈ నేపథ్యంలో కేంద్రప్రభుత్వం 'ప్రాజెక్టు టైగర్'ను ప్రారంభించింది. ప్రాజెక్టులో భాగంగా పులులు అంతరించిపోయే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్న ఇతర జంతువుల వధపై నిషేధాన్ని దేశవ్యాప్తంగా అమలులోకి తెచ్చారు. దానిని ఉల్లంఘించినవారికి జైలు శిక్షలు, పెద్ద మొత్తాలలో జరిమానాలు విధించారు. 1970సంవత్సరం వరకు పులుల వేటకు వ్యతిరేకంగా ఎటువంటి చట్టాలులేవు. దీంతో వివిధ కారణాల కోసం వేలల్లో వాటిని మట్టుపెట్టారు. 1940లో 40వేల పులులుండగా 1970ప్రారంభం ప్రాంతంలో వాటిసంఖ్య1800కు చేరింది. దాంతో కేంద్రప్రభుత్వం 1971లో పులులను వేటాడటంపై జాతీయస్థాయిలో నిషేధం విధించారు.పర్యావరణ పరిరక్షణకు, ప్రకృతి సమతుల్యతకి పులులు ఎంత ముఖ్యమో గ్రహించిన అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ 1973 ఏప్రిల్ 1న ఈ ప్రాజెక్టుకి శ్రీకారం చుట్టింది. అప్పట్లో అంతరించడానికి సిద్ధంగా ఉన్న జాబితాలో పులులు చేరిపోయాయి. తొలిదశలో 18,278 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో తొమ్మిది టైగర్ రిజర్వ్‌లుఉండేవి. ప్రస్తుతం 75 వేల చదరపు కిలోమీటర్లు (దేశ భౌగోళిక విస్తీర్ణంలో 2.4 శాతం) విస్తీర్ణంలో 53కిపైగా టైగర్ రిజర్వులున్నాయి. పులుల సంఖ్యలో అన్ని రాష్ట్రాల కంటే మధ్యప్రదేశ్ ముందుంది. 2018 గణాంకాల ప్రకారం మధ్యప్రదేశ్ భూభాగంలో 526 పులులు ఉన్నాయి. కర్ణాటక 524 పులులతో రెండవస్థానంలో ఉండగా, ఉత్తరాఖండ్ 444 పులులతో మూడవస్థానంలో నిలిచింది. ప్రపంచంలో మొత్తం పులుల్లో మనదేశంలో 70 శాతం ఉన్నాయంటే ఈ టైగర్ ప్రాజెక్టు ఎంత విజయాన్ని సాధించిందో తెలుస్తోంది. భారత్‌లో పులులసంఖ్య పెరుగుతుందా లేదా అనేది తెలుసుకుని సంరక్షణ చర్యలు చేపట్టడానికి పులుల గణనఅనేది 2006 నుంచి ప్రతి నాలుగేళ్లకోసారి లెక్కిస్తున్నారు.సుమారు ఐదులక్షల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఈ గణన సాగుతుంది. సృష్టిలోని ప్రతి జీవి విలువైనదే. ప్రతిదాని వల్ల అవసరం. ప్రయోజనం ఉన్నాయన్నది సత్యం. అన్ని జీవరాసులతోపాటు పులులను కూడా సంరక్షించుకోవాలి. జీవవైవిధ్యాన్ని కాపాడుకోవాలి. ఆ దిశగా ప్రభుత్వాలు ప్రజలుకలిసి సాగాలి. దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకునే పులుల దినోత్సవం జరపడం జరుగుతూఉంది.ఇది పులులసహజ ఆవాసాలను సంరక్షించడం, ప్రాముఖ్యతను గుర్తుచేస్తుంది. ●

## మణిపూర్, అవిశ్వాసంపై చర్చకు విపక్షాల పట్టు

# వారమైనా అదే వాయిదాల పర్వం!

**న్యూఢిల్లీ, జులై 28:** పార్లమెంటు వర్షాకాల సమావేశాలు మొదలై వారమైనా ఉభయసభల్లో పూర్తిస్థాయిలో కార్యకలాపాలు జరగడం లేదు. మణిపూర్ అంశంపై చర్చ జరపాలని ప్రతిపక్షాల డిమాండ్లు, అధికార పక్షం ప్రతివాదనలతో వాయిదాల పర్వం కొనసాగుతోంది. శుక్రవారం లోక్‌సభ మొదలైన వెంటనే, అవిశ్వాస తీర్మానంపై



తక్షణమే చర్చ జరపాలని డిమాండ్‌చేస్తూ విపక్ష సభ్యులు నిరసన చేపట్టారు. దీనిపై స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ, ఎంతో కీలకమైన ప్రశ్నోత్తరాలను అనుమతించాలని కోరుకోవడం లేదా? అని సభ్యులను ప్రశ్నించారు. ఈ సమయంలో కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌదరి మాట్లాడుతూ 1978 మే 10న పెట్టిన అవిశ్వాస తీర్మానంపై స్పీకర్ అనుమతించిన వెంటనే చర్చ జరిగిందని గుర్తుచేశారు. దీనికి పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి బదులిస్తూ, అన్నీ నిబంధనల ప్రకారమే జరుగుతున్నాయని, 10 రోజుల్లోగా అవిశ్వాసంపై ఎప్పుడైనా చర్చించవచ్చన్నారు. ఈ క్రమంలో విపక్ష సభ్యుల నిరసన కొనసాగడంతో తొలుత మధ్యాహ్నం 12 గంటలకు,ఆ తర్వాత కొద్దిసేపు చర్చ అనంతరం సభను స్పీకర్ సోమవారానికి వాయిదా వేశారు.

రాజ్యసభలోనూ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్, ఎంపి డెరెక్ ఓబ్రియన్ మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. మణిపూర్ అంశంపై చర్చించాలని విపక్ష పార్టీలకు చెందిన 47 మంది ఎంపీలు శుక్రవారం నోటీసులు ఇచ్చారు. వారి పేర్లను చదివి వినిపించిన ధన్‌ఖడ్, దీనిపై స్వల్ప చర్చకు అంగీకరిస్తున్నానని అన్నారు. దీనిపై సభ్యుల అభిప్రాయాన్ని చెప్పాలని కోరారు. విపక్ష సభ్యులు అనేక నోటీసులు ఇవ్వడాన్ని ప్రస్తావిస్తూ, ప్రశ్నోత్తరాలు కూడా ఎంతో ముఖ్యమని వివరించారు. ఈ క్రమంలోనే తృణమూల్ నేత డెరెక్ ఓబ్రియన్ కలుగజేసుకొని, ఆ విషయాలు 'తమకు తెలుసు'నని, విపక్షాలు ఇచ్చిన నోటీసులపై చర్చ జరగాలన్నారు. దీనిపై స్పందించిన చైర్మన్ ఓబ్రెయిన్ తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. 'అంశాన్ని లేవనెత్తిన ప్రతిసారీ మీరు ఇలాగే ప్రవర్తిస్తున్నారు. చైర్మన్‌పై కనీస గౌరవం లేకుండా వ్యవహరిస్తున్నారు' అని ఓబ్రెయిన్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంశాన్ని లేవనెత్తిన ప్రతిసారీ మీరు ఇలాగే ప్రవర్తిస్తున్నారు. చైర్మన్‌పై కనీస గౌరవం లేకుండా వ్యవహరిస్తున్నారు' అని ఓబ్రెయిన్ తీరుపై ఆగ్రహం వ్యక్తంచేశారు. అనంతరం సభను సోమవారానికి వాయిదా వేశారు. జులై 20న వర్షాకాల సమావేశాలు మొదలైన తొలిరోజు నుంచి మణిపూర్ అంశంపై లోక్‌సభ, రాజ్యసభలు విపక్షాల నినాదాలతో హోరెత్తుతున్నాయి. దీనిపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పార్లమెంట్‌లో ప్రకటన చేయడంతో పాటు ఆ రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈక్రమంలోనే ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. ఇలా అధికార, విపక్షాల మధ్య వాదోపవాదాలు కొనసాగుతున్న నేపథ్యంలో ఉభయసభలు మరోసారి వాయిదా పడ్డాయి.

## అంతరిక్ష పరిశోధనలో మరో చరిత్రకు

# ఇస్రో ముందడుగు

- పిఎస్ఎల్‌వి సి-56 రాకెట్‌లో నాలుగో దశ మరింత కిందికి
- ఉపగ్రహాలను విడిచిపెట్టిన తర్వాత డీఆర్బిటింగ్ ఎక్స్‌పెరిమెంట్
- అంతరిక్ష వ్యర్థాల నిర్మూలనకే ఈ పరిశోధన
- రేపే షార్ నుంచి రాకెట్ ప్రయోగం
- ఏడు సింగపూర్ ఉపగ్రహాలతో రోదసి పయనం
- నేటి ఉదయం 5 గంటల నుంచి కౌంట్‌డౌన్ ప్రారంభం



**శ్రీహరికోట (తడ), జూలై 28 ప్రభాతవార్త**

అంతరిక్ష పరిశోధనలో ఎప్పటికప్పుడు కొత్త తరహా ప్రయోగాలు చేపడుతున్న ఇస్రో మరో సరికొత్త పరిశోధనకు సిద్ధమైంది. ఆదివారం ఉదయం జరగనున్న పిఎస్ఎల్‌వి సి-56 రాకెట్‌లో డీఆర్బిటింగ్ ఎక్స్‌పెరిమెంట్ చేస్తున్నారు. ఈ రాకెట్ నాలుగో దశ ఉపగ్రహాలను విడిచిపెట్టిన తర్వాత మరింత కిందికి దిగేలా ప్రణాళిక సిద్ధం చేశారు. ఇటీవల అంతరిక్షంలో వ్యర్థాల సమస్య ప్రపంచ శాస్త్రవేత్తలకు సైతం ఇబ్బంది కలిగిస్తోంది. ఉపగ్రహాలను విడిచిపెట్టిన తర్వాత అదే ప్రాంతంలో నాలుగో దశ పరిభ్రమిస్తుండటం వల్ల లేదా ఒకచోటే ఉండటం వల్ల ఆ మార్గంలో తిరిగే ఉపగ్రహాలకు అడ్డంకి ఏర్పడుతోంది. ఫలితంగా అంతరిక్షంలోనే కొన్నిసార్లు ఢీకొనడం, ఉపగ్రహాల కాలపరిమితి ముందే తీరిపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. దీన్ని కొంత అడ్డుకునేందుకు అంతరిక్ష పరిశోధకులు కొన్ని కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా మన పిఎస్ఎల్‌వి సి-56 రాకెట్ నాలుగో దశ పని పూర్తయిన తర్వాత కిందికి తీసుకొచ్చి భూమికి ఎటుచూసినా 300 కిలోమీటర్ల దూరంలో చేరేలా పరిశోధన చేస్తున్నారు. వృత్తాకార కక్ష్యలో ఇది ఆ స్థానంలో పరిభ్రమిస్తుంది. భూమి ఆకర్షణ శక్తికి దగ్గరగా ఉండటం వల్ల కొద్దిరోజులు తిరిగి పడిపోయే అవకాశం కూడా ఉంది. దీనివల్ల ఉపగ్రహాలకు అడ్డంకి లేకుండా ఉంటుందని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి ఆదివారం ఉదయం 6.30 గంటలకు పిఎస్ఎల్‌వి సి-56 రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఈ రాకెట్‌లో సింగపూర్ దేశానికి చెందిన ఏడు ఉపగ్రహాలను వారు కోరుకున్న నిర్ణీత కక్ష్యలోకి చేర్చడం ద్వారా ఇస్రో వాణిజ్య లాభాలను ఆర్జించనుంది. ఈ ఏడు ఉపగ్రహాల బరువు 422.5 టన్నులు మాత్రమే. తక్కువ బరువు గల ఉపగ్రహాలను ప్రయోగిస్తున్న కారణంగా కోర్ అలాన్ తరహాలో స్ట్రాపాన్లు లేకుండా ఈ రాకెట్‌ను నిర్మించారు. పిఎస్ఎల్‌వి సిరీస్‌లో ఇది 58వ ప్రయోగం కాగా, కోర్ అలాన్ తరహాలో 17వ ప్రయోగం. ఇందులో సింగపూర్ దేశానికి చెందిన ఏడు ఉపగ్రహాలలో డిఎస్-ఎస్ఎఆర్ ముఖ్యమైనది. సింగపూర్‌లోని ఎస్‌టి ఇంజనీరింగ్ వారు దీన్ని రూపొందించారు. అక్కడి స్పేస్ ఏజన్సీతో కలిసి రూపొందించిన ఈ ఉపగ్రహం రాత్రిపగలు కూడా స్పష్టమైన చిత్రాలు తీసి శాస్త్రవేత్తలకు పంపించే సామర్థ్యం కలిగి ఉంది. ఒక మీటరు రిజల్యూషన్‌తో ఫొటోలు తీయగల ఈ ఉపగ్రహం సింగపూర్ దేశానికి సుదీర్ఘకాలం సేవలు అందిస్తుందని నమ్ముతున్నారు. ఈ ఉపగ్రహం బరువు 352 కిలోలు కాగా, దీన్ని రాడార్ ఇమేజింగ్ ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్‌గా అక్కడి శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. భూమి నుంచి 535 కిలోమీటర్ల లోఎర్త్ ఆర్బిట్‌లో డిఎస్‌సార్‌తో పాటు మరో ఆరు ఉపగ్రహాలను ఒకే కక్ష్యలో చేరుస్తున్నారు. ఇందులో నాన్‌యంగ్ టెక్నలాజికల్ యూనివర్శిటీ (ఎన్‌టియు)కు చెందిన ఆర్కేడ్, వెలాక్స్‌ఎఎం, స్కూబ్-2 అనే ఉపగ్రహాలు ఉన్నాయి. ఇవి కాకుండా ఎలైనా ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ఓఆర్‌బి-12, స్ట్రైడర్, ఎన్‌యుఎస్‌కు చెందిన గెలాషియా-2, సింగపూర్‌లోని న్యూస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన నులియన్ ఉపగ్రహాలు కూడా ఉన్నాయి. శనివారం ఉదయం ఐదు గంటలకు ఈ రాకెట్ ప్రయోగానికి సంబంధించి కౌంట్‌డౌన్‌ను ప్రారంభించనున్నారు. ఈ ప్రక్రియలో రెండవ దశ, నాలుగవ దశలో ద్రవ ఇంధనం నింపుతారు. రెండవ దశలో 41 టన్నులు, నాలుగవ దశలో 1.6 టన్నుల ద్రవ ఇంధనాన్ని నింపడంతో పాటు రాకెట్‌లోని అన్ని వ్యవస్థలను సరి చూసుకొని ప్రయోగాన్ని చేపడతారు. పిఎస్ఎల్‌వి సి-56 రాకెట్‌లోని మొదటి దశ 139 టన్నుల ఘన ఇంధనంతో, మూడవ దశ 7.65 టన్నుల ఘన ఇంధనంతో ఇప్పటికే నింపి ఉన్నారు. ప్రయోగ సమయంలో ఈ రాకెట్ 44.4 మీటర్ల ఎత్తు కలిగి ఉంది. ప్రయోగం జరిగిన తర్వాత 535 సెకన్ల వ్యవధిలో ఏడు ఉపగ్రహాలను అంతరిక్ష కక్ష్యలో ప్రవేశపెట్టాల్సి ఉంది. న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ సహకారంతో ఇస్రో ప్రయోగిస్తున్న ఈ రాకెట్ పూర్తిగా కమర్షియల్ అయినప్పటికీ మన శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని మరోసారి ప్రపంచానికి చాటిచెప్పడానికి డీఆర్బిటింగ్ ఎక్స్‌పెరిమెంట్ చేస్తోంది. ఈ పరిశోధనలోనూ ఇస్రో శాస్త్రవేత్తలు విజయం సాధించాలని దేశ ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## దేశంలో కరోనా తాజా కేసులు - 52

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జులై28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 52 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,95,486కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,62,116మంది కోలుకోగా 1455 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,915కు చేరినట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,70,109కి చేరగా, 80,21,487మంది వరకు కోలుకున్నారు. 1,48,556 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,099కి చేరింది. అందులో 68,34,141మంది కోలుకున్నారు. 71,945 మంది మరణించారు.

## 19 సంవత్సరాల తరువాత మొదటి సారి ఓ మహిళకు సింగపూర్‌లో ఉరిశిక్ష అమలు!

**సింగపూర్, జులై 28:** మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కేసులో ఓ మహిళను సింగపూర్ ఉరితీసింది. స్థానికంగా ఓ మహిళకు ఉరిశిక్ష అమలు చేయడం దాదాపు 20 ఏళ్లలో ఇది తొలిసారి కావడం గమనార్హం. ఈ విషయంలో హక్కుల సంఘాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైనప్పటికీ ప్రభుత్వం ఈ శిక్షను అమలు చేసింది. సారిదేవి దామని (45)కి విధించిన ఉరిశిక్ష శుక్రవారం అమలయింది అని సెంట్రల్ నార్కోటిక్స్ బ్యూరో ఓ ప్రకటనలో తెలిపింది. 30 గ్రాముల హెరాయిన్‌ను అక్రమంగా రవాణా చేసిన కేసులో సారిదేవి దోషిగా తేలడంతో 2018లో ఆమెకు ఉరిశిక్ష విధించారు. నేరారోపణలు, శిక్షను వ్యతిరేకిస్తూ ఆమె పెట్టుకున్న అప్పీలును 2022 అక్టోబర్‌లో కోర్టు కొట్టివేసింది. అధ్యక్షుడు సైతం ఆమె క్షమాభిక్ష అభ్యర్థనను తిరస్కరించారు. అంతకుముందు 2004లో యెన్ మే వుయెన్ (36) అనే మహిళకు ఇదే తరహా కేసులో ఉరిశిక్ష అమలయింది. ఇదిలా ఉండగా సింగపూర్‌లో ప్రపంచంలోనే అత్యంత కఠినమైన మాదకద్రవ్యాల నిరోధక చట్టాలు అమలులో ఉన్నాయి. 500 గ్రాములకు మించి గంజాయి, 15 గ్రాములకుపైగా హెరాయిన్‌ను రవాణా చేస్తూ పట్టుబడితే మరణశిక్ష విధించవచ్చు. అనేక దేశాలు ఉరిశిక్ష విషయంలో వెనక్కి తగ్గినప్పటికీ సింగపూర్ మాత్రం మానవ హక్కులను కాలరాస్తూ డ్రగ్స్ సంబంధిత నేరాల్లో దోషులను ఉరితీస్తోంది అని హక్కుల సంఘాలు విమర్శిస్తున్నాయి. అయితే మరణశిక్షల అమలు సింగపూర్‌ను ఆసియాలోని సురక్షితమైన దేశాల్లో ఒకటిగా నిలుపుతోందని ప్రభుత్వం వాదిస్తోంది. డ్రగ్ ట్రాఫికింగ్ కేసులో మరో దోషిని ఆగస్టు 3న ఉరితీసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది.



## నేడు మణిపూర్‌కు ఇండియా కూటమి ఎంపిల బృందం

**న్యూఢిల్లీ, జులై 28:** మణిపుర్ అంశంపై పార్లమెంట్ ఉభయసభలు అట్టుడుకుతున్నాయి. ఈ అంశంపై ప్రధాని నరేంద్రమోడీ ప్రకటన చేయాలంటూ విపక్షాలు పట్టుబట్టడంతో ఉభయసభల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. ఈశాన్యరాష్ట్రమైన మణిపుర్‌లో ఇద్దరు మహిళల్ని నగ్నంగా ఊరేగించిన అమానవీయ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కల్లోలిత మణిపుర్‌లో పర్యటించేందుకు విపక్ష పార్టీల కూటమి ఇండియా నేతలు సిద్ధమయ్యారు. జులై 29న 20 మంది ఎంపిలతో కూడిన ప్రతినిధి బృందం విమానంలో మణిపుర్ బయల్దేరి వెళ్లనుంది. తొలిరోజు పునరావాస శిబిరాలను సందర్శించి అక్కడి బాధితులతో మాట్లాడనున్నారు. జులై 30న గవర్నర్‌ను కలవనున్నారు. ఈ మేరకు ఇప్పటికే అపాయింట్‌మెంట్ తీసుకున్నట్లు సమాచారం. మణిపుర్‌కు వెళ్లే ఎంపిలు, అధిర్ రంజన్ చౌధురి, గౌరవ్ గగోయ్, రాజీవ్ రంజన్‌సింగ్, సుస్మితాదేవ్, కణిమొళి, సంతోష్ కుమార్, ఎ.ఎ.రహీం, మనోజ్‌కుమార్ ఝా, జావేద్ అలీ ఖాన్, మహువా మజి, పిపి మహమద్ ఫైజల్, అనిల్ ప్రసాద్ హెగ్డే, ఇ.టి.మహ్మద్ బషీర్, ఎన్.కె.పేమ్‌చంద్రన్, సుశీల్‌గుప్తా, అర్వింద్ సావంత్, డి.రవికుమార్, తిరుమవలన్, జయంత్‌సింగ్, పూలోదేవినేతం తదితరులున్నారు.

## ప్రకృతి ఎంతో ఇస్తోంది.. అలాగని మన బాధ్యతలను మరవద్దు

# జి20 సమావేశంలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జులై 28:** నదులు తమ నీటిని తాగవు, చెట్లు తమ పండ్లను తినవు. మేఘాలు కూడా తమ నీటి ద్వారా ఉత్పత్తి అయిన ఆహార ధాన్యాలను తినవు. ప్రకృతి మనకు ఎంతో అందిస్తుంది. మనం కూడా ప్రకృతికి ఎంతో కొంత అందించాలి అంటూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపునిచ్చారు. మాతృభూమిని రక్షించడం, సంరక్షించడం మన ప్రాథమిక బాధ్యత. ఇవాల్టి వాతావరణ పరిస్థితులు ఇవే చెబుతున్నాయి. ఎందుకంటే ఈ బాధ్యతను చాలా మంది విస్మరించారు. విపత్తుల లాంటి పరిస్థితులు కనిపిస్తున్నాయి. పర్యావరణ పరిరక్షణ తప్పనిసరి అంటూ ప్రధాని మోడీ మరోసారి గుర్తుచేశారు. శుక్రవారం చెన్నై వేదికగా పర్యావరణం, వాతా వరణ సుస్థిరతపై జి20 మంత్రుల సమావేశం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవంలో ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రసంగించారు. చరిత్ర, గొప్ప సంస్కృతితో కూడిన చెన్నైకి విచ్చేసిన జి20 మంత్రులకు స్వాగతిస్తున్నట్లు తెలిపారు. యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ మామల్లపురంని అన్వేషించడానికి కొంత సమయం లభిస్తుందని ఆశిస్తున్నానని అక్కడున్న రాతి శిల్పాలు, గొప్పకళలను తప్పక సందర్శించాలని జి20 ప్రతినిధులకు సూచించారు. ఈ సందర్భంగా సుమారు రెండు వేల సంవత్సరాల క్రితం రాసిన తిరుకురల్ నుంచి ఉటంకిస్తూ సాధువు తిరువల్లువర్ గ్రంథంలో చెప్పిన విషయానలు ప్రధాని మోడీ ఈ సందర్భంగా వివరించారు. జలాలను పైకి లాగిన మేఘం వర్షం రూపంలో తిరిగి ఇవ్వకపోతే మహాసముద్రాలు కూడా కుంచించుకుపోతాయి అని పేర్కొన్నారు. భారతదేశంలో సాంప్రదాయ జ్ఞానం ఆధారంగా, వాతావరణ చర్య తప్పనిసరిగా అంత్యోదయను అనుసరించాలని మోడీ పిలుపునిచ్చారు. గ్లోబల్ సౌత్ దేశాలు ముఖ్యంగా వాతావరణ మార్పు, పర్యావరణ సమస్యలవల్ల ప్రభావితమ వుతాయి. యుఎన్ క్లైమేట్ కన్వెన్షన్, పారిస్ ఒప్పందం కింద ఉన్న కట్టుబాట్లపై మెరుగైన చర్య అవసరం అని ప్రధాని గుర్తుచేశారు. భారతదేశం తన ప్రతిష్టాత్మకమైన విధానాల వైపు పయనిస్తుందని నిర్దేశించిన 2030 లక్ష్యానికి తొమ్మిదేళ్ల ముందుగా శిలాజ రహిత ఇంధన వనరుల నుంచి దాని వ్యవ స్థాపించిన విద్యుత్ సామర్థ్యాన్ని సాధించిందని ప్రధాని మోడీ తెలిపారు. నేడు, వ్యవస్థాపించిన పునరుత్పాదక ఇంధన సామ ర్థ్యం పరంగా ప్రపంచంలోని మొదటి 5దేశాలలో భారతదేశం ఒకటని, 2070 నాటికి నెట్ జీరో సాధించాలనే లక్ష్యాన్ని కూడా నిర్దేశించుకున్నామని మోడీ తెలిపారు. ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్, సిడిఆర్ఐ, లీడర్‌షిప్ గ్రూప్ ఫర్ ఇండస్ట్రీ ట్రాన్సి షన్‌తో సహా భాగస్వామ్యం ద్వారా తమ భాగస్వామ్య దేశాలతో కలిసి పని చేస్తూనే ఉన్నా మన్నారు.



భారత దేశం ఒక పెద్ద వైవిధ్య దేశమని, జీవ వైవిధ్య పరి రక్షణ, రక్షణ, పునరు ద్ధరణ, సుసం పన్న తపై చర్యలు తీసుకోడంలో దేశం నిలకడగా ముం దంజలో ఉందని మోడీ పేర్కొ న్నారు. గాంధీనగర్ ఇంప్లి మెంటేషన్ రోడ్‌మ్యాప్ , ప్లాట్‌ఫారమ్ ద్వారా అడవుల్లో మంటలు, మైనింగ్ కారణంగా ప్రభావతమైన ప్రాధాన్యతా ప్రకృతి దృశ్యాలలో పునరుద్ధరణను గుర్తిస్తు న్నందుకు సంతోషిస్తున్నానన్నారు. మన గ్రహంలోని ఏడు పెద్దపులి జాతుల సంరక్షణ కోసం భారతదేశం ఇటీవల ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్ అలయన్స్ ప్రారంభించిందన్నారు. ఇది ప్రాజెక్ట్ టైగర్ నుంచి ఒక మార్గదర్శక పరిరక్షణ చొరవ అని అభిప్రాయపడ్డారు. ప్రాజెక్ట్ టైగర్ ఫలితంగా నేడు ప్రపంచంలోని 70 శాతం పులులు భారత దేశంలోనే ఉన్నాయి. ప్రాజెక్ట్ లయన్ ప్రాజెక్ట్ డాల్ఫిన్ కోసం పనిచేస్తున్నామని మోడీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మిషన్ అమృత్‌సరోవర్ నీటి సంరక్షణ కార్యక్రమం గురించి కూడా వివరించారు. ఈ మిషన్ కింద, కేవలం ఒక సంవత్స రంలోనే అరవై మూడువేలకు పైగా నీటి వనరులను అభివృద్ధి చేశారని తెలిపారు. పరస్పర సహకారం, భాగ స్వామ్యం ద్వారా సాంకేతికత సహాయంతో అమలు గురించి మోడీ వివరించారు. ప్రకృతి తల్లిపటబాధ్యతలను మరచి పోకూడదని పునరు ద్ఘాటించిన ప్రధాని తల్లి స్వభావం విచ్ఛి న్నమైన విధానాన్ని ఇష్టపడదని తెలిపారు. వసుధైవ కుటుం బకం ఒకభూమి, ఒక కుటుంబం, ఒకేరకమైన భవిష్యత్తును భూతల్లి ఇష్టపడుతుందని, ఈ సమావేశం విజయవంతం కావాలంటూ మోడీ ఆకాంక్షించారు.

## ఇండో-పసిఫిక్‌లో భారత్ విడదీయలేని భాగస్వామి: జపాన్



**టోక్యో, జులై28:** ఇండో-పసిఫిక్ జపాన్‌కు భారత్ విడదీయలేని భాగస్వామి అని ఆ దేశ విదేశీ వ్యవహారాల మంత్రి యోషిమస హయషి పేర్కొన్నారు. ఆయన రెండు రోజుల పర్యటన నిమిత్తం గురువారం ఢిల్లీకి చేరుకొన్నారు. శుక్రవారం ఇండియా-జపాన్ ఫోరమ్‌లో ప్రసంగించారు. భవిష్యత్తులో భారత్‌తో సంబంధాలను మరింత బలోపేతం చేసుకుంటామని చెప్పారు. ఇండో-పసిఫిక్ క్షేత్రంలో యధాతథ పరిస్థితిని బలవంతంగా మార్చేందుకు యత్నిస్తే ఏమాత్రం సహించేది లేదన్నారు. హిరోషిమాలో మేలో జరిగిన జీ-7 సదస్సులో సభ్యదేశాల నాయకులు చేసిన ప్రకటనను ఈ సందర్భంగా గుర్తుచేశారు. భారత్ జీ-20 నాయకత్వాన్ని విజయవంతం చేసేందుకు కలిసి పనిచేయడానికి జపాన్ చాలా ఉత్సాహంగా ఉందని హయషి పేర్కొన్నారు. తాము త్వరలో జరగనున్న ఇంటర్ గవర్నమెంటల్ ఫోరమ్‌పై దృష్టిపెట్టామన్నారు. గ్లోబల్ సౌత్‌గా అభివర్ణించే పేద దేశాల సమస్యలను తీర్చకపోతే అంతర్జాతీయ చట్టాలను గౌరవించాలనే పిలుపు కేవలం నినాదంగా ఉండిపోతుందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ మాట్లాడుతూ, భారత్‌కు జపాన్ సహజమిత్ర దేశమని అభివర్ణించారు. క్వాడ్ విషయంలో తాను ఆశాభావంతో ఉన్నట్లు వెల్లడించారు. ప్రతి క్వాడ్ సమావేశం అజెండా ఆధారంగానే జరుగుతుంది. మేము వివిధ అంశాలపై పనిచేసేలా చేస్తుంది. మేం ఎటు పయనిస్తున్నామన్న దానిపై చాలా ఆచోచనలున్నాయి. 1945-50 మధ్యలో పుట్టుకొచ్చిన అలయన్స్ వంటి మార్గంలో వెళ్లడంలేదు. మేం క్వాడ్‌ను 2017లో పునరుద్ధరించాం.

## గవర్నర్‌ను వదిలేసి వెళ్లిపోయిన విమానం

# ఎయిర్ ఏసియా క్షమాపణ



**బెంగళూరు, జులై 28:** బెంగళూరులోని కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలోని టెర్మినల్ 2 నుంచి కర్ణాటక గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్‌ను ఎక్కించుకోకుండానే ఎయిర్ ఏసియా విమానం హైదరాబాద్‌కు బయలుదేరింది. ఈ ఘటన జులై 27 మధ్యాహ్నం చోటు చేసుకుంది. గవర్నర్ టెర్మినల్‌కు చేరుకోవడంలో ఆలస్యమైందని ఎయిర్‌లైన్స్ చెబుతుండగా, గవర్నర్ విమానాశ్రయ లాంజ్‌లో వేచి ఉన్నారని అధికారులు చెబుతున్నారు. గవర్నర్‌ను ఎక్కించుకోకుండా విమానయాన సంస్థ ప్రోటోకాల్‌ను ఉల్లంగించిందని అధికారులు అన్నారు. గెహ్లాట్ హైదరాబాద్ వెళ్లడానికి ఆ రోజు మధ్యాహ్నం బెంగళూరు విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయన లగేజీని కూడా ఎయిర్ ఏసియాలో ఎక్కించారు. విఐపి లాంజ్ నుంచి ఆయన టెర్మినల్ 2కు చేరుకునేలోపు విమానం టేకాఫ్ అయినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. గవర్నర్ టెర్మినల్ వరద్ద బోర్డింగ్ గేట్‌కు చేరుకోవడం ఆలస్యం కావడం వల్ల విమానం వెళ్లిపోయిందన్నారు. గవర్నర్ ప్రోటోకాల్ టీమ్ అధికారి తెలిపిన వివరాల ప్రకారం, గవర్నర్ సమయానికి ముందవే వివిఐపి లాంజ్‌కు చేరుకుని వేచి ఉన్నారు. గవర్నర్ మధ్యాహ్నం 1.30గంటలకు విమానాశ్రయానికి చేరుకున్నారని, టెర్మినల్ 1 లోని వివిఐపి లాంజ్‌లో వేచి ఉన్నారని, ఆయన రాక గురించి ఎయిర్‌లైన్ గ్రౌండ్ సిబ్బందికి కూడా సమాచారం అందించామని ప్రోటోకాల్ ప్రకారం గవర్నర్ కోసం అన్ని ఏర్పాట్లు చేశామని అధికారి తెలిపారు. విమానం 15972, మధ్యాహ్నరం 2.05 గంటలకు టేకాఫ్ కావాల్సి ఉంది. గవర్నర్ మధ్యాహ్నం 2.06 గంటలకు టెర్నిరల్ 12 నుంచి టెర్మినల్ 2 కి చేరుకున్నారు. అయితే ఆలస్యమని పేర్కొంటూ ఎయిర్‌లైన్ సిబ్బంది ఆయన బోర్డింగ్‌ను అనుమతించడానికి నిరాకరించినట్లు అధికారి చెప్పారు. ప్రోటోకాల్ ఆఫీసర్ కథనం ప్రకారం, విమానం మధ్యాహ్నం 2.27గంటలకు బయలుదేరింది. గవర్నర్‌ను అక్కడే వదిలేసి విమానం టేకాఫ్ అయింది. 90 నిమిషాల అనంతరం మరో విమానంలో గవర్నర్ హైదరాబాద్ చేరుకున్నారు. ఎయిర్ ఏసియా సిబ్బంది నిర్వాకంపై గవర్నర్ ప్రోటోకాల్ అధికారులు విమానాశ్రయంలో ఫిర్యాదు చేసినట్లు సీనియర్ పోలీస్ అధికారి ఒకరు మీడియాకు వెల్లడించారు. దీనికి సంబంధించి విచారణ జరుపుతున్నామని, తగిన చర్యలు తీసుకుంటామని ఎయిర్‌లైన్ సంస్థ ఓ ప్రకటనను విడుదలచేసింది. గవర్నర్‌కు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నా మని, ఇందుకు క్షమాపణలు చెబుతున్నామని ఎయిర్ ఏసియా ప్రకటించింది. దర్యాప్తు చేస్తున్నామని, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. వృత్తిపరంగా అత్యున్నత ప్రమా ణాలు, ప్రోటోకాల్‌కు కట్టుబడి ఉండడానికే ప్రాధాన్యత నిస్తామని తెలిపింది. గవర్నర్ కార్యాలయంతో తమ సంబం ధాలను ఎప్పుడూ గౌరవిస్తామని, ఈ సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపింది.

## మణిపూర్‌లో హింసాత్మక ఘటనలపై

# ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయని సిబిఐ

**న్యూఢిల్లీ, జులై 28:** మణిపూర్‌లో హింసాత్మక ఘటనలకు సంబంధించిన ఆరు కేసులను దర్యాప్తు చేపట్టిన సిబిఐ ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదని శుక్రవారం అధికారులు తెలిపారు. గత నెల రాష్ట్ర పోలీసుల నుంచి ఎఫ్ఐఆర్‌లను తీసుకున్న సిబిఐ దర్యాప్తు మొదలెట్టిందని వారు అన్నారు. అయితే ఆ ఎఫ్ఐఆర్‌లను మళ్లీ నమోదు చేసుకుని నెల రోజులు కావస్తున్నప్పటికీ, సంబంధిత కేసుల సున్నిత పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని వాటిని వివరాలను సిబిఐ బహిర్గతం చేయలేదు. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ నుంచి తమకు ఆ ఆరు కేసులను అప్పగించగా వాటిని దర్యాప్తు చేయడానికి గత జూన్‌లోనే డిఐజి ర్యాంకు అధికారి నేతృత్వంలో సిట్‌ను సిబిఐ ఏర్పాటు చేసిందని వారు అన్నారు. అయితే ఈ కేసులను క్లిష్టమైన పరిస్థితుల నడుమ సిట్ బృందాలు దర్యాప్తు చేస్తున్నాయని అధికారులు తెలిపారు.

## కారు పార్కింగ్ కోసం..సిఎం కాన్వాయ్‌నే అడ్డుకున్నాడు



**బెంగళూరు, జులై 28:** మెట్రో నగరాల్లో కారు పార్కింగ్ బాధల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కుటుంబసభ్యులతో కలిసి సరదాగా బయటకు వెళ్లినప్పుడు కారు పార్క్ చేసేందుకు స్థలం దొరకడం పెద్ద సవాల్. ఇక విఐపిలు, సెలబ్రిటీలు నివసించే ప్రాంతాల్లో వారిని చూసేందుకు వచ్చే వారితో ఆ ప్రాంతం నిత్యం బిజీగా ఉంటుంది. పలు సందర్భాల్లో చుట్టుపక్కల నివసించే వారికి కూడా ఇబ్బందులు తప్పవు. సరిగ్గా ఇలాంటి పరిస్థితే ఎదురై, విసిగిపోయిన ఓ పెద్దాయన ఏకంగా సిఎం కాన్వాయ్‌నే అడ్డుకున్నాడు. మీ కోసం వచ్చే వారితో ఈ ప్రాంతంలో పార్కింగ్ దొరక్క తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సిఎంకు ఫిర్యాదుచేశాడు. బెంగళూరులో సిఎం సిద్ధరామయ్య ఇంటికి ఎదురుగా నరోత్తమ్ అనే వృద్ధుడు నివాసం ఉంటున్నాడు. శుక్రవారం ఉదయం సిఎం ఇంటి నుంచి వస్తున్న కాన్వాయ్‌ను అతడు అడ్డుకున్నారు. ఈ ఘటనతో భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. అయితే తాను సిఎంతో మాట్లాడాలని కోరడంతో అధికారులు అనుమతించారు. సిఎం ఉన్న కారు వద్దకు వెళ్లిన అతడు, మిమ్మల్ని చూసేందుకు వచ్చే వారు వాహనాలు ఇష్టం వచ్చినట్లు పార్క్ చేయడం వల్ల నేను నా కుటుంబసభ్యులు మా కార్లను బయటికి తీయలేకపోతున్నాం. ఈ ప్రాంతంలో మాకు కారు పార్కింగ్ కోసం స్థలం దొరకడం లేదు. గత ఐదేళ్లుగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఇకపై మేం దీన్ని భరించలేం అని చెప్పడంతో పార్కింగ్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సిఎం అధికారులను ఆదేశించారు. కర్ణాటక సిఎంగా ఎన్నికైన తర్వాత సిద్ధరామయ్య, తన అధికారిక నివాసానికి మారలేదు. ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఆయన నివాసం ఉంటున్న ఇంటినే ఇప్పటికే ఉపయోగిస్తున్నారు. కర్ణాటక మాజీ సిఎం బిఎస్ యడియూరప్ప సిఎం అధికారిక బంగ్లాను ఖాళీ చేయకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తినట్లు తెలిసింది.

యడియూరప్ప త్వర లోనే అధికారిక బంగ్లాను ఖాళీ చేస్తారని, ఆగస్టులో సిద్ధరామయ్య అందులోకి మారే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## చాలించండి నాటక ప్రదర్శనలు, టిఎంసి ఎంపిపై రాజ్యసభ చైర్మన్ ఆగ్రహం



**న్యూఢిల్లీ, జులై28:** పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి మణిపూర్ హింసపై చర్చ జరగాలంటూ ప్రతిపక్ష పార్టీలు ఉభయ సభలను స్తంభింపచేస్తు న్నాయి. కాంగ్రెస్, టిఎంసి, ఆప్ తదితర పార్టీల ఎంపిలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ ఘర్షణలపై స్పందించాలని డిమాండ్ చేస్తున్నాయి. శుక్రవారం కూడా ఇదే పరిస్థితి పునరావృతమైంది. టిఎంసి ఎంపి డెరెక్ ఒబ్రెయిన్, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధనఖడ్ మధ్య వాడివేడి సంభాషణ జరిగింది. చివరికి సభ అర్థాంతరంగా వాయిదా పడింది. రాజ్యసభలో అన్ని కార్యకలాపాలను వాయిదా వేసి, తాము లేవనెత్తిన అంశంపై చర్చించాలని కాంగ్రెస్, వామపక్షాలు, టిఎంసి, ఎస్పీ, ఆప్, ఎన్సీపి, డిఎంకె పార్టీలకు చెందిన 47 మంది ఎంపిలు శుక్రవారం రూల్ 267 ప్రకారం నోటీసులు ఇచ్చారు. నోటీసులిచ్చిన ఎంపిల పేర్లను రాజ్యసభ చైర్మన్ ధనఖడ్ చదివారు. సభ్యులు లేవనెత్తిన అంశంపై చర్చించేందుకు అంగీకారం తెలిపానని గుర్తుచేశారు. పార్టీలకు అతీతంగా స్వల్పకాలిక చర్చలో పాల్గొనాలని కోరారు. ప్రజలకు స్ఫూర్తిదాయకంగా సభ్యులు ప్రవర్తించాలని కోరారు. ప్రతిరోజు ఒకే విధమైన పరిస్థితి కొనసాగడం వల్ల సభ్యులకు దక్కవలసిన గౌరవం లభించదన్నారు. తాను అనేక విధాలుగా సమాచారాన్ని సేకరించారని, ఈ సమాచారం చాలా బాధాకరంగా ఉందని చెప్పారు. వరుసగా ప్రతి సమావేశాల్లోనూ, ప్రతిరోజూ రూల్267 ప్రకారం అనేక నోటీసులు వస్తున్నాయన్నారు. గడచిన 23 ఏళ్లలో ఇలాంటి ఎన్ని నోటీసులకు అనుమతి లభించిందో సభకు తెలుసన్నారు. ప్రశ్నోత్తరాల సమయం చాలా ముఖ్యమైనది. ఎంపిలు ప్రభుత్వాన్ని ప్రశ్నలు అడుగుతారు. పార్లమెంటరీ కార్యకలాపాలకు ప్రశ్నోత్తరాల సమయం హృదయం వంటిదన్నారు. దీంతో డెరెక్ ఒబ్రెయిన్ స్పందిస్తూ ఇదంతా మాకు తెలుసు అన్నారు. ఈ సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి మణిపూర్ సమస్య గురించి ప్రతిపక్షాలు లేవనెత్తుతున్నాయని, దానిని చేపట్టాలని డిమాండ్ చేశారు. ధనఖడ్ స్పందిస్తూ దీని గురించి మీకు తెలుసని నాకు తెలుసు. మీరు చెప్పనక్కర్లేదు. కేవలం వినండి చాలు.

మీరు వింటే మీకు అర్థమవుతుంది అని అన్నారు. కానీ ఒబ్రెయిన్ వెనుకంజ వేయలేదు. అప్పుడు ఆయనను తన స్థానంలో కూర్చోవాలని ధనఖడ్ కోరారు.

# 2200 కిలోమీటర్ల మైలురాయికి చేరిన లోకేష్ యువగళం పాదయాత్ర



**- ఆక్వారంగానికి రూ.1.50కి విద్యుత్ అందిస్తాం**
**- ఒంగోలు డైరీ పాడిరైతులకు అండగా నిలుస్తాం**
**- జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాం**
**- టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్**

**ఒంగోలు, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 2200 కిలోమీటర్ల మైలు రాయికి శుక్రవారం త్రోవగుంట వద్ద చేరింది. ఈ సందర్భంగా ఒంగోలు నగర సమస్యల పరిష్కారాని, అండర్‌గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థ ఏర్పాటుకు హామి ఇస్తూ శిలా ఫలకాన్ని త్రోవగుంట 1వ వార్డులో ఆవిష్కరించారు. పాదయాత్ర సందర్భంగా నిరుద్యోగయువత, రైతులు, గ్రానైట్ రంగం ప్రతినిధులు తదితరులు లోకేష్‌ను కలిసి తమ గోడును వెల్లబోసుకున్నారు. ఈ సందర్భంగా నారా లోకేష్ గ్రానైట్ రంగం ప్రతినిధులతో మాట్లాడుతూ దోపిడి దారులు, పేదలకు మధ్య యుద్ధం జరుగుతుందన్నారు. దోపిడీదారు జగన్ పాలనలో అన్ని రంగాల ప్రజలు బాధితులేనన్నారు. మైనింగ్ రంగంపై ఆధారపడినవారు కూడా జగన్ బాధితులేనని ఆయన స్పష్టంచేశారు. గ్రానైట్ పరిశ్రమపై రాష్ట్ర వ్యాప్తంగా 30లక్షల మంది ఆధారపడి ఉన్నారని, ఆ రంగాన్ని ముఖ్యమంత్రి దెబ్బకొట్టారన్నారు. జగన్ మైనింగ్ కంపెనీకోసం రాష్ట్రంలోని ఇతర మైనింగ్ కంపెనీలను వేధిస్తున్నారన్నారు. గ్రానైట్ పరిశ్రమను జగన్ మోసం చేసి సంక్షోభంలో నెట్టాడన్నారు. జిఓ 42 ను తెచ్చి రాయల్టీని 100 శాతం పెంచాడని, జివో 65 తెచ్చి డెడ్‌రెంట్‌ను 10రెట్లు పెంచాడన్నారు. జగన్ చీమకుర్తి వచ్చిన సందర్భంలో అనేక హామీలు ఇచ్చి మాటతప్పారన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెరుగైన గ్రానైట్ పాలసీని తీసుకొస్తామని, అదే విధంగా కరెంట్ ధను తగ్గిస్తామని, మైనింగ్ పరిశ్రమలను ఆదుకునే బాధ్యతను తానే తీసుకుంటామన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక 2.30 లక్షలు ఉద్యోగాలు బర్తీచేస్తామని చెప్పి ముఖం చాటేస్తామన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేస్తామని ఆయన పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు యువగళం పథకం ద్వారా ప్రతినెల 3,000 నిరుద్యోగ భృతి చెల్లిస్తామని ఆయన స్పష్టంచేశారు. ప్రభుత్వ, ప్రైవేటు స్వయం ఉపాధి రంగాల ద్వారా 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ప్రకాశం జిల్లాలను ఫార్మాహబ్‌గా తీర్చిదిద్ది యువతకు ఉద్యోగ,ఉపాది అవకాశాలు కల్పించి వలసలు తగ్గిస్తామన్నారు. వ్యవసాయంపై అవగాహన లేని ముఖ్యమంత్రి కారణంగా రాష్ట్రంలో అన్నదాతలు సంక్షోభంలో కూరుకుపోయారని తెలిపారు. ఆక్వారంగానికి ఎలాంటి షరతులు లేకుండా యూనిట్‌కు రూ.1,50 పైసలకు విద్యుత్ అందజేస్తామన్నారు. ఒంగోలు డైరీని పునరుద్ధరించి పాడిరైతులు అండగా నిలుస్తామన్నారు. అన్నదాత పథకం కింద ప్రతి రైతులకు ఏడాదికి 20వేలు ఆర్థికసహాయం అందజేస్తామన్నారు. అనంతరం పాదయాత్ర సంతనూతలపాడు నియోజకవర్గంలోకి ప్రవేశించింది. రెండు పాటు ఒంగోలులో జరిగిన పాదయాత్రకు ప్రజలనుండి విశేష స్పందన లభించింది. దామచర్ల ఆధ్వర్యంలో యువగళం పాదయాత్ర పూర్తిస్థాయిలో విజయవంతం కావడంతో పార్టీ శ్రేణులు రెట్టింపు ఉత్సాహంలో ఉన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఇపిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మడి పృథ్వీతేజ్

**విశాఖపట్నం, జూలై 28, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కురుస్తున్న కుండపోత వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ఈస్ట్రన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మడి పృథ్వీతేజ్ సూచించారు. ఈ వర్షాల కారణంగా విద్యుత్ సరఫరాలో కలుగుతున్న అంతరాయాలను పర్యవేక్షించడానికి జిల్లా కేంద్రాల్లో ఉన్న సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయంలో, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, టెక్నికల్ నియంత్రణలో ఈ పర్యవేక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే వున్న టోల్ ఫ్రీ నెంబర్ 1912కు అదనంగా ఈ కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. తుఫాను లేదా అధిక వర్షాల వలన విద్యుత్ సరఫరాలో కలుగుతున్న అంతరాయాలకు సంబంధించి అన్ని పనులు పూర్తయే య్ వరకు 24 బై 7 ఈ పర్యవేక్షణ కేంద్రాలు పనిచేస్తాయి అన్నారు. ప్రజలు తమ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతినడం, ఇతర సరఫరా సంబంధిత సమస్యలు పరిష్కరించడానికి ఆయా సర్కిల్ పరిధిలో సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్ సర్కిల్, ఏలూరు 9440812702, సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్ సర్కిల్, రాజమహేంద్రవరం 9440812583 సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్ సర్కిల్, విశాఖపట్నం 9440812487, సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్ సర్కిల్, విజయనగరం 9440812447, సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్ సర్కిల్ శ్రీకాకుళం 9440812386. ఈ నెంబర్లను సంప్రదించవల్సిందిగా వినియోగదారులకు సూచించారు.

# ఐఐటి విద్యార్థులకు ఏరియల్ సర్వేపై అవగాహన

**ఏర్పేడు(శ్రీకాళహస్తిరూరల్),జూలై 28 ప్రభాతవార్త** ఏర్పేడులోని తిరుపతి ఐఐటి విద్యార్థులకు శుక్రవారం ఏరియల్ సర్వే కార్యక్రమాలపై నవ విష్కార్ ఐ హబ్ ఫౌండేషన్ సంస్థ సారథ్యంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు.మ్యాపింగ్ ఏరియల్ సర్వే ఆర్‌వి అసోసియేట్స్ డైరెక్టర్ బివి రెడ్డి సారథ్యంలో విద్యార్థులకు చక్కటి అవగాహన కల్పించారు. ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ చొరవతో ఈ కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా సర్వే సంస్థకు చెందిన ప్రతినిధి బివి రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే ఏరియల్ సర్వే మొట్టమొదట నిర్వహిస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని వివరించారు. విద్యార్థులకు హెలికాప్టర్ వద్దకు తీసుకెళ్ళి సర్వే గురించి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న శాశ్వత భూహక్కు రక్షణ' పథకంలో భాగంగా హెలికాప్టర్ ద్వారా ఖచ్చితమైన సర్వేను నిర్వహిస్తున్నట్లు వివరించారు.దేశంలో ఎన్నో ప్రాజెక్టులు చేసినప్పటికి ఈ స్థాయిలో మొదటి నుంచి చివర వరకు భూసర్వే చేసిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు.తిరుపతి జిల్లాలో దాదాపు సర్వే పూర్తి కావచ్చిందని బివి రెడ్డి వివరించారు. ఇప్పటికే తమ సంస్థ ఆధ్వర్యంలో సత్యసాయి జిల్లా, అనంతపురం జిల్లాలో సర్వేలు పూర్తి చేసినట్లు వివరించారు. తిరుపతి జిల్లాలో కూడా అతి త్వరలో పూర్తి చేస్తున్నట్లు వివరించారు.సర్వే పూర్తి అయితే భవిష్యత్తులో భూ సమస్యలు వచ్చే అవకాశం దాదాపు ఉండదని వివరించారు.ఏదైనా హద్దులు కూడా ఒక చిన్న సెల్ ఫోన్, కంప్యూటర్ ద్వారా ఎవరైనా ఎక్కడ నుంచి అయినా సర్వే వివరాలను పరిశీలించుకోవచ్చునన్నారు. ఈ సర్వే పూర్తి అయిన వెంటనే ప్రతి ఒక్కరికి వారి భూ హద్దులను రికార్డుల రూపంలో ప్రభుత్వం ప్రకటిస్తుందన్నారు.దీనివల్ల రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.రోజుకు 400నుంచి 500 ఎకరాల్లో సర్వేలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కూడా ఏ ప్రాంతంలో ఎంత మేరకు భూమి ఉంది? వినియోగం తదితర వాటిలపై వివరాలు అందుబాటులో ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించే కాకుండా దేశంలో వివిధ విభాగాలకు ఈ డేటాను వినియోగించుకునే అవకాశం ఉందన్నారు.ఐఐటి తిరుపతి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ అసోసియేట్ ప్రొఫెసర్ రామకృష్ణగోర్తి, నవ విష్కారణ్ సంస్థ గురించి వివరించారు.హబ్ ఆధ్వర్యంలో ఎన్నో అవకాశాలున్నాయని నాలుగు విభాగాల్లో అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో డాక్టర్ పంచాక్షరి,మురళీకృష్ణ, తిరుపతి ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే రఘురామరాజు, అర్‌వి సంస్థ ప్రతినిధులుపలువురు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.




# రాష్ట్రానికి జగన్మాయ కమ్మేసింది!

## - నిధులు కేంద్రానివైతే ఫోటోలు, స్టిక్కర్లు జగన్‌వి - దిశ యాప్‌వల్ల ఉపయోగంపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి

## - బిజెపి మహిళా మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మిప్రసన్న

**ఉరవకొండ, జూలై 28 ప్రభాతవార్త** రాష్ట్రానికి జగన్మాయ కమ్మేసిందని కేంద్రం నిధుల ద్వారా నడుస్తున్న పథకాలకు కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి తన ఫోటోలు, స్టిక్కర్లు వేసుకొని ప్రచారం చేసుకొంటున్నారని బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చ ప్రధాన కార్యదర్శి లక్ష్మిప్రసన్న అన్నారు. ప్రవాస్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం ఆమె కర్నాటక రాష్ట్ర మహిళా మోర్చ ఉపాధ్యక్షులు శివకృష్ణ, అనంతపురం జిల్లా అధ్యక్షులు చంద్రకళ రాయల్ తదితర ఇతర నాయకులు, బీజేపీ నాయకులుతో కలిసి మండల పరిధిలోని చిన్నముష్టూరులో గ్రామంలో రైతులతో మాటామంతి నిర్వహించి రైతాంగ శ్రేయస్సు కోసం కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించి అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడ వసతులు, పిల్లలు, బాలింతలు, కిశోర బాలికలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం ఉరవకొండ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిని సందర్శించిన బృందం వైద్యాధికారి డాక్టర్ ఎల్లోజి, వైద్యులు డాక్టర్ శైలజ, కుముద, సాహితి తదితరులతో కేంద్ర పథకాల అమలు తీరుపై ఆరాతీసి ఎక్కడా ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటం లేకపోవడంపై వారిని ప్రశ్నించి అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళా మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మిప్రసన్న, కర్నాటక రాష్ట్ర ఉపాధ్యక్షులు శివకృష్ణ మీడియాతో మాట్లాడుతూ 28, 29 తేదీలు రెండు రోజులపాటు ప్రవాస్ కార్యక్రమం చేపట్టి కేంద్ర నిధులతో నడుస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వాసుపత్రులను సందర్శించి రైతులు, డ్వాక్రా సంఘాలు, చిరు వ్యాపారులు, ఆశవర్కర్లను పలుకరించి కేంద్ర ప్రభుత్వ పనితీరుపై ఆరాతీసి వాటివల్ల కలుగుతున్న ప్రయోజనాలను తెలుసుకొంటున్నామన్నారు. రాష్ట్రంలో స్టిక్కర్ల ప్రభుత్వం నడుస్తోందని ఎద్దేవా చేసిన వారు కేంద్రం నిధులిచ్చే పథకాలకు కూడా జగన్ తన ఫోటో పెట్టుకొని ప్రధాని మోదీ ఫోటో ఎక్కడా లేకుండా చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదని నిత్యం ఏదో ఒకచోట దాడులు, అఘాయిత్యాలు జరుగుతునే ఉన్నాయన్నారు. జగన్ తన క్యాంపు కార్యాలయానికి కూతవేటు దూరంలోనే మహిళలపై దాడులు జరిగినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఎద్దేవా చేశారు. అర్భాటంగా తీసుకొచ్చిన దిశ యాప్‌వల్ల ఇప్పటివరకు ఎలాంటి ప్రయోజనం చేకూరిందో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. షీ టీమ్ కార్యాలయాలు షల్టర్ కేంద్రాలుగా మాత్రమే పనిచేస్తున్నాయిగాని ఒరిగిందేమీ లేదన్నారు. నేనున్నాను..నేను విన్నాను అనే జగన్ ఏ సమస్యను పరిష్కరించడంలేదన్నారు.

మహిళా సంక్షేమ వసతిగృహాల్లో సైతం పురుషులను కొనసాగిస్తున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆదిలక్ష్మి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సూర్యప్రకాష్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్, జిల్లా ప్రధాన కార్యదరి ్శ సురేష్, సోషల్ మీడియా ఇంచార్జ్ బాలకృష్ణ, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు చౌహాన్ రంజిత్‌నాయక్, సీనియర్ నాయకులు కె.లాలెప్ప, మాదినేని లక్ష్మినారాయణ, మండల అధ్యక్షులు మాలపాటి హరిప్రసాద్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.



ఉరవకొండ ప్రభుత్వాసుపత్రిలో నవజాత శిశువును ఎత్తుకొన్న బీజేపీ మహిళా మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మిప్రసన్న, కర్నాటక రాష్ట్ర ఉపాధ్యక్షులు శివకృష్ణ తదితరులు

# వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుంది

## - ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను హామీ

**జగ్గయ్యపేట, జూలై 28, ప్రభాతవార్త :** ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలతో మునేరు పొంగి ప్రవహించటంతో నిరాశ్రయులైన బాధితులందరికి రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేస్తుందని, అన్ని విధాలుగా ఆదుకుంటామని ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని పెనుగంచిప్రోలులో శ్రీతిరుపతమ్మవారి వారధిపై నుండి మునేరు ప్రవహించటంతో గ్రామ తీరంలోని కాలనీలు వరద ముంపుకు గురయ్యాయి. బాధితులను అమ్మవారి సత్రం వద్దకు చేర్చి సురక్షిత చర్యలను అధికారులు చేపట్టారు. శనివారం ప్రభుత్వవిప్ ఉదయభాను వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించి బాధితులను పరామర్శించి వారికి అల్పాహారం, భోజనం, నిత్యావసర సరుకులను స్వయంగా అందజేశారు. ఉదయం ఐతవరం వద్ద విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై (ఎన్‌హెచ్-65) మునేరు ప్రవహిస్తుండటంతో వాహనాల రాకపోకలను పోలీసులు నిలివేసి ప్రత్యామ్నాయ మార్గంలో వాటిని పంపే కార్యక్రమం చేపట్టారు. దీంతో హైవేపై వాహనాలు నిలిచిపోగా ఆయా వాహనాల యజమానులకు ఉదయభాను, వైఎస్‌ఆర్‌సిపి శ్రేణులు అల్పాహారం, మంచినీరు అందజేశారు. టోల్‌గేటు వద్ద బారులు తీరిన వాహనాల వద్ద కూడా వాహన చోదకులకు ఉదయభాను-విమలాభాను దంపతులు మంచినీరు, ఆహారం అందించారు. పునరావాస కేంద్రాల్లో బాధితులకు అన్ని వసతులు సమకూరేలా అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం క్రితం రోజు మునేరు ఆవల మేకలు, గొర్రెలు కాచేందుకు వెళ్ళి, వరదలో చిక్కుకుపోయిన కాపరి వెంగనాయకునిపాలెం గ్రామానికి చెందిన కాపరి చేతుల వెంకటేశ్వర్లును కాపాడేందుకు జిల్లా కలెక్టర్ డిల్లీరావుతో సంప్రదించారు. మునేరు, వాగుల మధ్య చిక్కుకుపోయిన కాపరిని, మేకలను శనివారం ఉదయం కాపాడిన ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలను అభినందించారు. పట్టణంలోని 24వ వార్డులోగల యానది కాలనీ వాసులు తమ నివాసాలు వరద ముంపుకు గురికాగా వారికి సహాయ చర్యలను ఉదయభాను పర్యవేక్షించారు. సమీపంలోని ఉర్దూ పాఠశాలకు 15 కుటుంబాల వారిని తరలించి వసతి, భోజన సదుపాయాలు కల్పింపజేశారు. బాధితులకు జగన్న కాలనీలో స్థలాలు ఏర్పాటుఏసి తానే సొంత ఖర్చుతో గృహాలు నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చారు. బాధితులు స్థానిక కౌన్సిలర్‌కు తమ పేర్లు ఇవ్వాలని సూచించారు. ఈకార్యక్రమాల్లో ఉదయభానుతోపాటు పలువురు వైఎస్‌ఆర్‌సిపి నాయకులు కూడా పాల్గొన్నారు.



పెనుగంచిప్రోలులో మునేటి వరద ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తూ బాధితులను పరామర్శిస్తున్న సామినేని ఉదయభాను

# పవన్‌కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి జోగి రమేష్

## ఆందోళన,నిరసన వ్యక్తం చేసిన జనసైనికులు




**అమలాపురం,జూలై 28,ప్రభాతవార్త** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇన్ చార్జి మంత్రి, రాష్ట్ర గృహనిర్మాణశాఖామంత్రి జోగి రమేష్ జనసేనపార్టీ అధినేత పవన్‌కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో అమలాపురం జనసేన కార్యకర్తలు చేపట్టిన ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది.ఇందుకు సంబంధించి మంత్రి జోగి రమేష్ ఇటీవల జనసేనాని పవన్‌కల్యాణ్‌పై పరుష పదజాలంతో అనుచిత వ్యాఖ్యలు చేసారు.అమలాపురంలో శుక్రవారం జరిగే వివిద కార్యక్రమాల్లో పాల్గొంనేందుకు వస్తున్న సందర్భంను పురష్కరించుకుని మంత్రి జోగి రమేష్ పవన్‌కల్యాణ్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ జనసేన నేత లింగోలు పండు ఆద్వర్యంలో స్థానిక గడియారస్థంభం వద్ద ప్లకార్డులతో ఆందోళన చేపట్టారు.మంత్రికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేసారు.వెంటనే అలర్ట్ అయిన పోలీసులు మంత్రి దిష్ఠిబొమ్మతో పాటు,కారు,లింగోలు పండు,ముస్సివల్ ప్రతిపక్షనేత యేడిద శ్రీను,వీర మహిళలను అదుపులోకి తీసుకున్నారు.దీంతో ఆదే విషయాన్ని తెలుసుకున్న మంత్రి జోగి రమేష్ మరోసారి పవన్‌కల్యాణ్‌పై తీవ్రంగా అనుచితంగా మాట్లాడారు.ఈ విషయాన్ని తెలుసుకున్న జనసేనపార్టీలోని మరో వర్గం నియోజకవర్గ ఇన్‌చార్జి శెట్టిబత్తుల రాజబాబు ఆద్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన ఎదుట జనసేన కార్యకర్తలు బైటాయించి వీర మహిళలను విడిచిపెట్టాలని, మంత్రి రమేష్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆందోళన చేపట్టారు. ఎట్టిబత్తులతో మరి కొంతమందిని పోలీసులు అదుపులోకి తీసుకుని కాత్రేనికోట పోలీస్ స్టేషన్‌కు తరలించారు.అప్పటికే జిల్లా నలుమూలల నుండి జనసైనికులు,ముమ్మిడివరం,కొత్తపేట నియోజకవర్గాల ఇన్‌చార్జిలు పితాని బాలకృష్ణ,బండారు శ్రీనివాస్ తదితరులు అమలాపురం చేరుకుని ఆందోళనలో పాల్గొన్నారు.అనంతరం లింగోలు పండుతో పాటు వీర మహిళలను విడిచిపెట్టారు.కాత్రేనికోన పోలీస్ స్టేషన్ వద్ద శెట్టిబత్తుల రాజబాబు ఆద్వర్యంలో వినూత్న నిరసన వ్యక్తం చేసారు.

# భారీ వర్షాలతో విద్యుత్ అంతరాయాలకు కాల్‌సెంటర్‌లు

## - ఎస్‌పిడిసిఎల్ సిఎండి సంతోషరావు

**తిరుపతి,జులై 28ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయాలకు కాల్ సెంటర్‌లు ఏర్పాటు చేసినట్లు ఏపిఎస్‌పి డిసిఎల్ సిఎండి కె.సంతోష రావు తెలిపారు. భారీ వర్షాలతో విద్యుత్ సరఫరాలో అంతరాయల పర్యవేక్షణకు సర్కిల్ కేంద్రాల్లోని ఎస్ఇ కార్యాలయాల్లో ఇఇ,టెక్నికల్ నియంత్రణలో పర్యవేక్షణ కేంద్రాలు పనిచేస్తాయన్నారు. ఇప్పటికే ఉన్న టోల్‌ఫ్రీనంబర్ 1912కు అదనంగా ఈ కేంద్రాలను ఏర్పాటుచేశామన్నారు. భారీ వర్షాలతో విద్యుత్ సరషరా అంతరాయాలు నియంత్రించడానికి ,ఏదేని మరమ్మతులు పూర్తయ్యేవరకు 24గంటలూ ఈ కేంద్రాలుపనిచేస్తాయన్నారు. తిరుపతి జిల్లా 9440817412,నెల్లూరుజిల్లా 9440817468, కడప 9440817440,అనంతపురం 94910 67446, కర్నూలు 7382614308నంబర్లకు వినియోగదారులు సంప్రదించాలని సూచించారు.



# జగనన్న కాలనీలు- పేదలకు కన్నీళ్లు

## - కాలనీల మాటున వైఎస్సార్సీనేతల భూ దందా

## - జనసేన జిల్లా అధ్యక్షుడు డా॥పసుపులేటి హరిప్రసాద్

**తిరుపతి ప్రెస్‌క్లబ్,జూలై 28 ప్రభాతవార్త:** పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం..ఈ మధ్య కురుస్తున్న వర్షాలకు జగనన్న కాలనీలు మొత్తం నీటితో నిండిపోయి పేదలకు కన్నీళ్లు మిగిల్చాయని జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు డా॥పసుపులేటి హరిప్రసాద్ ఆవేదన వ్యక్తంచేశారు.శుక్రవారం ఆయన తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ పేదల కాలనీల మాటున వైసిపి నాయకులు కోట్లు దండుకుంటు న్నారని దుయ్యబట్టారు.పేదోళ్ల సొంతింటి కల మాటున వైసిపి పెద్దలు తమ ఇంటిని చక్కబెట్టుకుంటున్నారని అన్నారు.జగనన్న కాలనీల్లో ఇళ్లు చెరువులను తలపిస్తున్నాయని,కనీసం మౌళిక సదుపాయాలు కూడా కల్పించలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. కొండలు,గుట్టలు చదును చేసి ఇంటి స్థలాలు కేటాయించామని వైసిపి నేతలు గొప్పలు చెప్పుకుంటున్నారని,అయితే చిత్తూరు జిల్లాలో 6 వేల మందికి పైగా ఇళ్లు కట్టుకోలేక అనాసక్తత చూపిస్తున్నారని అన్నారు. మరో వైపు ఇచ్చిన ఇళ్ల స్థలాల్లో భారీ అవినీతి చోటు చేసుకుందన్నారు.

# అవినీతి ఆరోపణలపై అమ్మవారి ఎదుట ప్రమాణం

## - చంద్రగిరి నియోజకవర్గ ప్రజలను కాపాడండి!

## - టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొక్కల కుమార్ రాజారెడ్డి

**చంద్రగిరి, జూలై 28 ప్రభాతవార్త:** ఎంఎల్‌ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిపై తాను చేసిన ఆరోపణలకు కట్టుబడి అమ్మవారి ఆలయం ఎదుట ప్రమాణం చేస్తున్నట్లు టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొక్కల కుమార్ రాజారెడ్డి స్పష్టం చేశారు. చంద్రగిరి గ్రామదేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయం ఎదుట శుక్రవారం ఆయన చెవిరెడ్డి అవినీతిపరుడని ప్రమాణం చేశారు. చెవిరెడ్డి బారి నుండి చంద్రగిరి నియోజకవర్గ ప్రజలను కాపాడాలని అమ్మవారిని వేడుకు న్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎంఎల్‌ఏ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అవినీతిని పెంచిపోషిస్తున్నట్లు గత వారం మీడియా సమావేశంలో ఆరోపించినట్లు వివరించారు. తుడా చైర్మన్‌గా, టిటిడి ఎక్స్ అఫిషియో సభ్యుడిగా, ప్రభుత్వ విప్‌గా, ఎంఎల్‌ఏగా అవినీతిలో కూరుకుపోయినట్లు తాను చేసిన ఆరోపణలను కాదని నిరూపిస్తూ శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయం ఎదుట ప్రమాణం చేయాలని చెవిరెడ్డికి సవాల్ విసిరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు హేమాంబరధరరావు, వీరంగారి రమేష్ రెడ్డి, శివకోటిరెడ్డి, గిరిధర్‌రెడ్డి, శ్రీహరి నాయుడు, సింగు సుధ, పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, కొండూరు ప్రవీణ్‌రాయల్, గౌస్‌భాషా, సక్కూర్ ధనంజయ రెడ్డి, ఏజిపల్లి బాల, శానంబట్ల తులసిరెడ్డి, కన్నయ్య నాయుడు, రాజులగారి వినోద్‌కుమార్ రెడ్డి, లోకేష్ రాయల్, ఉమాపతిరెడ్డి, గురుమూర్తి రెడ్డి, తదితులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలను సిఎం పరిష్కరిస్తారనే నమ్మకం ఉంది

## ఎన్జీవోస్ అధ్యక్షుడు బండి శ్రీనివాస్

**విజయవాడ,జూలై 28,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగుల సమస్యలను సీఎం జగన్ పరిష్కరిస్తారనే నమ్మకం తమకు ఉందని ఏపీఎన్జీవోస్ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం విజయవాడలో మహాసభల పోస్టర్‌ను బండి శ్రీనివాస్, కార్యదర్శి చంద్రశేఖరరెడ్డితో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగేళ్ళలో రాష్ట్రంలో చోటు చేసుకున్న పరిస్థితులను గమనిస్తే ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల విషయంలో చాలా అనాసక్తిని ప్రదర్శించిందన్నారు.ఇది వాస్తవమన్నారు.ఈ పరిస్థితులను బట్టి వైకాంగ్రెస్ పార్టీ పాలనలో ఉద్యోగులు సంతోషం లేరన్నారు.ఆగస్టు 21,22 తేదిల్లో రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.మహాసభలకు సీఎం జగన్ ముఖ్య అతిధిగా హాజరవుతారని, మంత్రిమండలి ఉపసంఘం సభ్యులైన మం త్రులను కుడా ఆహ్వానించామని తెలిపారు.గతంలో ఉద్యోగుల మహాసభలకు సీఎంలు వచ్చినప్పుడు మేలు జరిగిందన్నారు.ఇప్పుడు మహాసభలకు సీఎం జగన్ వచ్చి ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చూపిస్తున్నారని ఆశిస్తున్నట్లు చెప్పారు.మేలు జరుగుతుందనే నమ్మకం ఉందన్నారు.71 డిమాండ్లపై ఇప్పటికే ప్రభుత్వానికి వినతిపత్రం ఇచ్చామన్నారు.పీఆర్సీ బకాయిలు,సరెండర్ లీవులు, ఈఎల్ ఎన్‌క్యాష్ మెంట్ ఇవ్వాలని వివరించారు.

# సేవ్ ఎస్వీ యూనివర్సిటీ క్యాంపస్

## - సేవ్ నేచర్ నినాదంతో హైకోర్టుని ఆశ్రయిస్తా - రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ నవీన్ కుమార్ రెడ్డి

**తిరుపతి (క్రీడ), జులై 28 ప్రభాతవార్త :** శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ క్యాంపస్ పరిరక్షణలో భాగంగా టీచింగ్ నాన్ టీచింగ్ విద్యార్థి సంఘాలు విద్యార్థిని విద్యార్థులు ప్రజా సంఘాలు ప్రజలు పూర్వ విద్యార్థులు అధ్యాపకులు అన్ని వర్గాల ప్రజలు రాజకీయ పార్టీలకు అతీతంగా భాగస్వాములు కావాలని రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ నవీన్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్వీ యూనివర్సిటీ వాతావరణాన్ని కలుషితం చేసే విధంగా అధికారులు అధికార పార్టీ నాయకులు నిర్ణయం తీసుకుంటే పూర్వ విద్యార్థిగా హైకోర్టుని ఆశ్రయించాల్సినటువంటి పరిస్థితులు తప్పవన్నారు. తిరుపతికి విచ్చేయు విఐపిల కోసం ఎస్వీ యూనివర్సిటీ ప్రాంగణంలో రోడ్లు వేయాల్సిన అవసరం లేదని రేణిగుంట విమానాశ్రయం నుంచి వచ్చే వివిఐపీలు తిరుచానూరు మార్కెట్ యార్డ్ గరుడ వారధి (శ్రీనివాస సేతు) పై ఓవర్ పై నుంచి కపిలతీర్థం వరకు అక్కడి నుంచి అలిపిరి చేరుకుని తిరుమలకి ప్రజలకి ఎటువంటి అసౌకర్యం లేకుండా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చేరుకుంటారన్నారు. ఎస్వీ యూనివర్సిటీ ప్రాంగణ కాంపౌండ్ వాల్ దాటి ఎన్ని అడుగుల రోడ్లు వేసుకున్నా ఎన్ని రోడ్లు వేసుకున్నా ఎవరికీ అభ్యంతరం లేదన్నారు. ఎస్వీ యూనివర్సిటీ ప్రాంగణంలో 100 అడుగుల రోడ్లు వేస్తే క్యాంపస్ వాతావరణం పూర్తిగా కలుషితమైపోతుందని ఎప్పుడు పడితే అప్పుడు టిప్పర్లు లారీలు ప్రైవేటు వాహనాలు ఆటోలు ద్విచక్ర వాహనాలు హారన్‌లు మోగించుకుంటూ రాకపోకలు సాగిస్తారని విద్యార్థిని విద్యార్థులకు అసౌకర్యం కలుగుతుందన్నారు. ఎస్వీ యూనివర్సిటీ విసి రాజా రెడ్డికి నవిన్ కుమార్ రెడ్డి వినతి పత్రం అందించారు.



ఎస్వీ యూనివర్సిటీ విసి రాజారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న నవీన్ కుమార్ రెడ్డి

# ఆగస్టు మొదటి వారంలో టెట్ నోటిఫికేషన్!

- సెప్టెంబర్ 3వ వారంలో పరీక్ష
- కసరత్తు చేస్తున్న పాఠశాల విద్యాశాఖ
- ఎన్నికల నోటిఫికేషన్ కంటే ముందే డిఎస్సీ లేదా టిఆర్‌టి?

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆగస్టు మొదటి వారంలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్)కు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడనుంది. సెప్టెంబర్ 3వ వారంలో పరీక్షను నిర్వహించే అవకాశం ఉంది. ఇందుకు సంబంధించిన కసరత్తును పాఠశాల విద్య శాఖ ప్రారంభించింది. టెట్ పరీక్షకు సంబంధించి నోటిఫికేషన్ నుంచి పరీక్ష నిర్వహణ వరకు మొత్తం 45 నుంచి 50 రోజుల్లోపు పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నారు. ఇందుకు సంబం ధించిన ప్రణాళికను పాఠశాల విద్య శాఖ అధికారులు ఇప్పటికే ప్రారం భించారు. అందులో భాగంగా ఆగస్టు మొదటి వారంలో టెట్ నోటిఫికేషన్‌ను జారీ చేయాలని చూస్తున్నారు.

ఆగస్టు 4 లేదా 5వ తేదిల్లో ఏదో ఒక రోజు నోటిఫికేషన్‌ను జారీ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. పరీక్షకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడిన అనంతరం 45 రోజుల్లోపే పరీక్ష నిర్వహణను పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నారు. అందులో భాగంగా సెప్టెంబర్ 17 లేదా 24న టెట్ పరీక్షను నిర్వహించనున్నట్టు విశ్వసనీయంగా తెలుస్తోంది. గతంలో 2016, 2017లో నిర్వహించిన రెండు టెట్ పరీక్షలను కూడా 45 రోజుల వ్యవధిలో నిర్వహించారు. 2016లో మార్చి16లో నోటిఫికేషన్‌ను జారీ చేసి.. మే1న పరీక్షను నిర్వహించాల్సి ఉండగా.. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మే 22న పరీక్షను నిర్వహించారు. అలాగే 2017లో జూన్ 10న నోటిఫికేషన్‌ను జారీ చేసి జులై 23న 43 రోజుల్లోనే పరీక్ష నిర్వహణను పూర్తి చేశారు. ఇక 2022లో మార్చి 24న నోటిఫికేషన్‌ను జారీ చేసి జూన్ 12న పరీక్షను నిర్వహించారు. ఈ మూడు పరీక్షల నేపథ్యంలో ఈసారి కూడా టెట్‌ను 45 రోజుల్లోనే పూర్తి చేసే అవకాశం కనిపిస్తోంది. ఆగస్టు 4 లేదా 5 తేదిల్లో నోటిఫికేషన్‌ను జారీ చేసి.. సెప్టెంబర్ 17 లేదా 24న పరీక్షను నిర్వహించే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్టు తెలుస్తోంది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు 3 సార్లు టెట్ పరీక్షను నిర్వహించారు. మొదటి సారి 2016 మే 22న నిర్వహించగా.. 2017 జులై 23న తిరిగి 2022 జూన్ 12న టెట్ పరీక్షను నిర్వహించారు. టెట్ పరీక్షను నిర్వహించిన అనంతరం ఉపాధ్యాయుల నియామకం కోసం టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(టీఆర్‌టీ) లేదా డిస్ట్రిక్ట్ సెలెక్షన్ కమిటీ(డీఎస్సీ) ద్వారా ఉపాధ్యాయుల నియామకాలను చేపట్టే అవకాశం ఉంటుందని తెలుస్తోంది. అయితే టెట్ పరీక్ష నిర్వహించిన అనంతరం ఎన్నికల నోటిఫికేషన్ అక్టోబర్ నెలాఖరులో వచ్చే అవకాశం ఉంటుందని చెబుతున్న నేపథ్యంలో అక్టోబర్ నెలాఖరులోపుగా టీఆర్‌టీ లేదా డీఎస్సీ నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు

## అస్వస్థతకు మిషన్ భగీరథ నీరే కారణమా?

ఆ మూడు గ్రామాల్లోనే ఎందుకు తేడా?

**దుబ్బాక, జూలై 28, ప్రభాతవార్త:** దుబ్బాక మండల పరిధిలోని బల్వంతాపూర్, పద్మశాలిగడ్డ, నర్సేంగడ్డ, పురపాలిక పరిధిలోని దుంపలపల్లి వార్డుకు చెందిన సుమారుగా 80 మందికి పైగా ప్రజలు తీవ్ర వాంతులు, విరోచనాలతో అస్వస్థకు గురై దుబ్బాక పట్టణంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రితో పాటు ప్రైవేట్ ఆసుపత్రిలో గురువారం చేరికైనారు. బాధితుల్లో సీరియస్‌గా ఉన్న 8 మందిని సిద్దిపేటలోని ప్రభుత్వం ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఇద్దరు అస్వస్థతో కారణంగా మృతి చెందడం జరిగింది. మిగత వారిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారు. బాధితుల రక్త, మూత్ర నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపడం జరిగిందని మరో రెండు రోజుల్లో ఫలితాలు వస్తాయని వైద్యులు చెబుతున్నారు. కొంత మంది మిషన్‌భగీరథ నీటిని త్రాగడం, మరికొంత మంది చెరువు తినడం, కల్లు సేవించడం వల్ల అస్వస్థకు గురైనట్లు బాధితులు చెబుతున్నారు. అయితే అస్వస్థకు గురైన బాధితుల్లో అత్యధికులు కల్లు సేవించిన వారే కావడం గమనార్హం. ఈ అస్వస్థకు ఒక వేళ మిషన్ భగీరథ నీరే కారణం అనుకుంటే ఈ గ్రామాలతో పాటుగా అన్ని గ్రామాల్లోకి నిత్యం భగీరథ నీరు వెల్లడం జరుగుతుందని అన్ని గ్రామాల్లో కాకుండా కేవలం బల్వంతాపూర్, పద్మశాలిగడ్డ, నర్సేంగడ్డ, పురపాలిక పరిధిలోని దుంపలపల్లి వార్డులోనే ఎందుకు ఇంత మంది అస్వస్థకు గురవుతారు అనే అనుమానాలు కొంత మందిలో వెల్లు వెత్తున్నాయి. ఏదిఏమైనా ఈ మూడు గ్రామాల్లో జరిగిన ఇంతటి అస్వస్థకు గురికావడం పట్ల ఎవరు బాధ్యత వహిస్తారో చూడాలి.

## తెలంగాణ బిల్లుకు జైపాల్ కీలకపాత్ర: మల్లు రవి

జైపాల్‌కు, బ్రహ్మానందరెడ్డికి కాంగ్రెస్ నేతల నివాళులు



**హైదరాబాద్, జులై 28 ప్రభాతవార్త :** తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టడంలో జైపాల్ రెడ్డి కీలక పాత్ర పోషించారని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లురవి అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో మాజీ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి జయంతి, మాజీ కేంద్ర మంత్రి జైపాల్‌రెడ్డి వర్ధంతి ఘనంగా నిర్వహించి నివాళ్ళు అర్పించారు. జైపాల్ రెడ్డి తెలంగాణకు తలమానికం వంటి వాడని ఆయన అన్నారు. జైపాల్ రెడ్డి వర్ధంతిని రాష్ట్రవ్యాప్తంగా జరుపకుంటున్నారని ఆయన అన్నారు. టిపిసిసి కోశాధికారి సుదర్శన్‌రెడ్డి, నాయకులు కుమార్ రావు, సూర్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

### ఆదివాసీ కాంగ్రెస్ మీటింగ్ వాయిదా

ఆదివాసి కాంగ్రెస్ మీటింగ్ శనివవారం జరుగాల్సినది వాయిదా వేసినట్లు ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్రకమిటి చైర్మన్ డాక్టర్ బెల్లయ్యనాయక్ తెలిపారు. మణిపూర్ ఆదివాసిలపై జరుగుతున్న మారణహోమం నిరసిస్తూ ఈ సమావేశం జరపాలని నిర్ణయించారు. మణిపూర్ ఆదివాసిలకు మద్దతుగా గాంధీ భవన్‌లో నిర్వహించే మీటింగ్ వర్షలకారణంగా వాయిదా వేశామని తెలిపారు. తిరిగి ఎప్పుడు సమావేశం వుంటదో తేది ప్రకటిస్తామని బెల్లయ్యనాయక్ తెలిపారు.

## అప్రజాస్వామికంగా విద్యాశాఖ నోటీసులు

సమస్యలు పరిష్కరించకుండా బయటి వ్యక్తులు రావొద్దనడం సరికాదు: విద్యార్థి సంఘాలు

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలతోపాటు, మోడల్ స్కూల్స్, కేజీబీవీల్లోకి డిఇఒ అనుమతి లేకుండా లోపలికి రావడానికి పర్మిషన్ లేదని పాఠశాల విద్య డైరెక్టర్ శ్రీదేవసేన జారీ చేసిన ఆదేశాలను వెంటనే ఉపసంహారించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. రాష్ట్రంలో విద్యా సంవత్సరం ప్రారంభం అయి నెలన్నర కావస్తున్నా ఇప్పటికీ విద్యార్థులకు యూనిఫామ్ ఇవ్వలేదని.. ఆశ్రమ పాఠశాలల్లో, కేజీ బీవీలు పాఠ్యపుస్తకాలు రాలేదని ఇలాంటి సమస్యలు తెలుసుకొని పోరాడే వారిని పాఠశాలలకు రావొద్దని ఆంక్షలు విధించడం సమంజసం కాదని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు మండిపడ్డారు. వెంటనే ఆదేశాలను ఉపసంహా రించుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లోకి మీడియాతోపాటు విద్యార్థి సంఘాలను రానివ్వద్దని అంటూ పాఠశాల విద్య డైరెక్టర్ ఆదేశాలు జారీ చేయడం చూస్తే అధికారులకు విద్యార్థి సంఘాలను, మీడియాను చూస్తే ఎంత భయం వేస్తుందో అర్థం అవుతుందని అఃల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చేసింది ఏమీలేదు.. కాబట్టి విద్యార్థి సంఘాలు, మీడియాను పాఠశాలలల్లోకి అను మతించకుండా ఆంక్షలు విధిస్తు న్నారని వారు మండిపడ్డారు. వెంటనే ఆదేశాలను ఉపసంహారించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఆదేశాలను ఉపసంహారించుకోకపోతే.. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమించాల్సి వస్తుందని విద్యార్థి సంఘాలు హెచ్చరించాయి.



నిందితుడు నామాల నరేందర్, అతని గన్‌మన్ మధుసూదన్‌రెడ్డి

## ఉప్పల్‌లో నకిలీ జడ్జి అరెస్ట్

పిస్టల్, కారు స్వాధీనం

**హైదరాబాద్ (ఉప్పల్), జులై 28, ప్రభాతవార్త:** జడ్జి పేరుతో చలామణి అవుతూ ప్రజలను మోసం చేస్తున్న పాత నేరస్థుడిని ఉప్పల్ పోలీసులు శుక్రవారం అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు. ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మల్కాజిగిరి డిసిపి జానకిదరావత్, ఎస్ఒటి డిసిపి ఆర్.గిరిధర్, ఎసిపి నరేష్‌రెడ్డి, ఎస్ఒటి ఎసిపి ఎన్.వాసు, ఉప్పల్ సిఐ గోవిం దరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ జిల్లా వేములవాడ, భగవంత రావునగర్‌కు చెందిన నామాల నరేందర్ (31) గ్రాడ్యుయేషన్ వరకు చదువుకుని జులాయిగా తిరుగుతూ రామంతాపూర్‌లో నివాసం ఉంటున్నాడు. చెడు వ్యసనాలకు బానిసగా మారి గతంలో పలు దొంగతనాలు చేశాడు. హైదరా బాద్, కరీంనగర్, సైబరాబాద్ పరిధిలో పలు కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని తెలిపారు. ఇదే క్రమంలో ఖమ్మంలో అసిస్టెంట్ జడ్జిగా నకిలీ ఐడిలు సృష్టించి ప్రజలను మోసంచేసి జైలుకు వెళ్లి వచ్చినట్లు తెలిపారు. నిందితుడిపై పిడి యాక్ట్ ఉందని తెలిపారు. కాగా కొద్దిరోజుల క్రితం అమీర్‌పేటలో సంతోష్ అనే వెబ్‌డిజైనర్‌ను కలిసి నకిలీ ప్రొఫైల్ తయారుచేసినట్లు తెలిపారు. రాష్ట్ర హై కోర్టులో అడిషనల్ సివిల్‌జడ్జిగా ప్రొఫైల్ రూపొందించి ప్రజలను మోసం చేస్తున్నాడని తెలిపారు. వనస్థలిపురానికి చెందిన గార్లపల్లి సోమిరెడ్డికి చెందిన మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం, ఖానాపూర్‌లోని భూమికి సంబం ధించిన వివాదం పరిష్కరిస్తానని చెప్పి రూ.పది లక్షలు తీసుకున్నట్లు తెలి పారు. రోజులు గడిచినా పని చేయకపోవడంతో సోమిరెడ్డి రామంతాపూర్‌లోని అతని ఇంటికి వెళ్లి ప్రశ్నించగా పిస్టల్‌లో బెదిరించినట్లు తెలిపారు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నకిలీ జడ్జి నామాల నరేందర్‌తోపాటు, అతనికి గన్‌మన్‌గా వ్యవహించిన మాజీ సైనికుడు చిక్కం మధుసూదన్‌రెడ్డి (41)ను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వీరి నుంచి .32 పిస్టల్‌తోపాటు, ఐదు రౌండ్ల రెండు మ్యాగజైన్లు, కారు, నకిలీ ఐడికార్డులు, రూ.7500 నగదు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఉప్పల్ పోలీ సులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మరో రెండు రోజులు అప్రమత్తంగా ఉండండి

## యూసుఫ్‌గూడ బస్తీల్లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పర్యటన



కృష్ణానగర్‌లో ముంపునకు గురైన ప్రాంతంలో పర్యటిస్తున్న కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), జులై 28, ప్రభాతవార్త:** ఎడతెరపి లేకుండా 10రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జూబ్లీహిల్స్ నియోజక వర్గంలోని పలు బస్తీల కాలనీలు వర్షపు నీరు నిలవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. విషయం తెలుసుకున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి శుక్రవారం యూసుఫ్‌గూడ డివిజన్ పరిధిలోని పలు బస్తీల్లో పర్యటించారు. ఎక్కడ చూసిన డ్రైనేజి పొంగిపొర్లడంతో మురుగు నీరంతా ఇళ్లల్లోకి చేరడంతో స్థానికంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్వయంగా మంత్రి రహదారుల వెంబడి మోకాళ్ల లోతు నీళ్లల్లో సైతం నడుచుకుంటా వెళ్లిన బాధితులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి సారి వర్షాలు పడినపుడు వరద నీరుతో పాటు డ్రైనేజి పొంగిపొర్లి ఇళ్లల్లో చేరుతున్నాయని దీని వలన దుర్వాసనతోపాటు విషజ్వరాలు సోకే ప్రమాదం ఉందని ఆయన దృష్టికి తీసుకురాగా వెంటనే ఫోన్‌లో సంబంధిత ఉన్నత అధికారులతో మాట్లాడి డ్రైనేజి సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. అదేవిధంగా మరో రెండురోజుల వరకు వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నియోజకవర్గం పరిధిలో అధికంగా డ్రైనేజి సమస్యతో పాటు రైన్ వాటర్ సరిపడే పైప్‌లైన్‌లు ఏర్పాటుచేయక పోవడం ప్రధాన సమస్యగా ఉందని తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో అధికారులు ఎప్పటికపుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో హైదారాబాద్ సెంట్రల్ జిల్లా బిజేపి అధ్యక్షులు డాక్టర్ గౌతమ్‌రావు, నియోజకవర్గం కన్వీనర్ కుంబాల గంగరాజు, యూసుఫ్‌గూడ డివిజన్ బిజేపి అధ్యక్షులు చంద్ర మోహన్, వెంగళరావునగర్ అధ్యక్షులు నందికాశీ విజయ్‌కుమార్, ప్రేమ్‌కుమార్, అట్లూరి రామకృష్ణ, కిలారీ మనోహర్, లంకల దీపక్‌రెడ్డి, బిజేపి సీనియర్ నాయకురాలు జూటూరు కీర్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చెన్నయ్య తదితరుల

## ఎస్సీ వర్గీకరణపై కేంద్రమంత్రి వ్యాఖ్యల్ని స్వాగతిస్తున్నాం

మాల ప్రజాసంఘాల జెఎసి చైర్మన్ చెన్నయ్య

**హైదరాబాద్, జులై 28,ప్రభాతవార్త:** రాజ్యసభలో ఎస్సీ వర్గీకరణపై కేంద్రమంత్రి నారాయణస్వామి చేసిన వ్యాఖ్యల్ని తాము స్వాగతిస్తున్నామని మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ జి. చెన్నయ్య అన్నారు. ఈమేరకు శుక్రవారం బంజారాహిల్స్‌లోని మాలమహానాడు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఎమ్మార్పీఎస్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సీ వర్గీకరణపై హామీ ఇచ్చిన కేంద్ర మంత్రి నారాయణస్వామి రాజ్యసభలో బిజెపి ఎంపి జివిఎల్ నర్సింహ్మారావు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వర్గీకరణపై అధ్యయనం చేయడానికి ఏర్పాటు చేసిన కమిషన్ రాజ్యాంగంలోని 341ని సవరించాలని సిఫారసు చేసిందని గుర్తుచేశారు. ఏడు రాష్ట్రాలు మాత్రమే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఉన్నాయని 14రాష్ట్రాలు ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఉన్నాయని చెప్పడాన్ని మాల ప్రజాసంఘాల జేఏసీ స్వాగతిస్తుందన్నారు. ఇప్పటికైనా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎస్సీ,వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని గౌరవించాలని..కాదని స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం దళితుల మధ్య చిచ్చుపెట్టాలని చూస్తే కిషన్‌రెడ్డి ఎక్కడ పోటీ చేస్తే అక్కడ 200 మందితో నామినేషన్లు వేసి ఓడిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వర్కింగ్ చైర్మన్ మన్నె శ్రీధర్‌రావు, కన్వీనర్లు బైండ్ల శ్రీనివాస్, బంగి ఆనంద్, కమల్, రాకేష్ ఎల్లస్వామి, గోకుల కళ్యాణ్, బూరుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ తదితరులు

## రాజ్యాంగ సవరణచేసి వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో పెట్టాలి

ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

**హైదరాబాద్, జులై 28,ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి ప్రధాన పార్టీలైన బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. ఈ మేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంద కృష్ణ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ చట్టబద్ధత కోసం పార్లమెంట్‌లో వెంటనే బిల్లు పెట్టాలని లేనిపక్షంలో వచ్చే ఎన్నికల్లో ఆయా పార్టీలకు గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. త్రిబుల్ తాలాక్, 371 ఆర్టికల్ రాజ్యాంగాన్ని సవరణ చేయడం ద్వారా రద్దయ్యాయని ..ఆర్థిక రిజర్వేషన్లు రాజ్యాంగాన్ని సవరణ చేయడం ద్వారానే అమలులోకి వచ్చాయని గుర్తుచేశారు. నిన్న లేనివి...ఇవాళ అమలు తీసుకొచ్చేందుకే రాజ్యాంగ సవరణ ముఖ్యఉద్దేశం అన్నారు. ఆగస్టు రెండోవారంలో నిర్వహించే ఈ సభకు సంబంధించిన తేదీలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. ఉత్తరాదిలో దళితుల పక్షాన పోరాటం చేస్తున్న ఆజాద్ చంద్రశేఖర్ అంటే చాలా గౌరవం ఉందని.. కానీ కెసిఆర్‌పై ఆయన చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. దళితులు కేవలం కాన్షీరాంను మాత్రమే బహుజనవాదిగా చూస్తారని ...కెసిఆర్ మాత్రం కాదని బహుజన ద్రోహి అని విమర్శించారు.

# గురుకుల టిజిటి పరీక్షా కేంద్రాల్లో గందరగోళం

## 3 పేపర్లకు 3 జిల్లాల్లో పరీక్షా కేంద్రాలు

**హైదరాబాద్, జులై 28, ప్రభాతవార్త:** ఆగస్టులో జరగబోయే గురుకుల పరీక్షల నిర్వహణలో గందరగోళం నెలకొంది. గురుకుల ట్రైయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్(టీజీటీ) పరీక్షా కేంద్రాలను గందరగోళంగా ఏర్పాటు చేశారు. టీజీటీకి సంబంధించి 3 పరీక్షలను నిర్వహిస్తుండగా.. వాటిలో ఒక్కో పరీక్షకు ఒక్కో జిల్లాలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. 3 పరీక్షలకు పరీక్షా కేంద్రాలను 3 జిల్లాల్లో ఏర్పాటు చేశారు. దాంతో పరీక్షకు హాజరయ్యే నిరుద్యోగ అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొనున్నారు. ఆగస్టు 1 నుంచి ప్రారంభం కానున్న టీజీటీ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు గురువారం రాత్రి నుంచే డౌన్‌లోడ్‌కు అవకాశం కల్పించారు. దీంతో అభ్యర్థులు హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారు. హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్న తరువాత పరీక్ష కేంద్రాలను చూసుకొని ఆందోళనకు గురయ్యారు. కొందరు అభ్యర్థులకు 3 పరీక్షలకు గానూ.. 3 జిల్లాల్లో పరీక్షా కేంద్రాలను వేశారు. పరీక్షను ఆన్‌లైన్ విధానంలో నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఒక అభ్యర్థికి ఒక పేపర్‌కు కరీంనగర్‌లో పరీక్షా కేంద్రాన్ని వేశారు.. అదే అభ్యర్థికి మరో పేపర్‌కు పెద్దపల్లిలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయగా.. మిగిలిన పరీక్షకు హైదరాబాద్‌లో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇలా మూడు పేపర్లకు మూడు జిల్లాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

# టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన వాహనాల దొంగలు



టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన వాహనాల దొంగలు.

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త:** ఇంట్లో పెద్దవారి అజమాయిషీ లేక పోవడంతో ఇద్దరు మైనర్లతో పాటు మరో ఇద్దరు యువకులు కలిసి ఒక ముఠాగా ఏర్పడి చెడు అలవాట్లకు లోనై జల్సాగా జీవించేందుకు ద్విచక్ర వాహనాలను దొంగిలించసాగారు. ఈ క్రమం లో కొన్ని నెలల వ్యవధిలోనే ఏడు ప్రాంతాలలో ఏడు ద్విచక్ర వా హనాలను దొంగిలించారు. ఈ ముఠాపై నిఘా వుంచిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఏడు ద్విచక్ర వాహనాలను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు శుక్రవారం మీడియాకు వెల్లడించారు.

పాతబస్తీలోని హుస్సేని ఆలంకు చెందిన షేక్ ముస్తఫా (21), సంతోష్‌నగర్‌కు చెందిన మహమ్మద్ అఫ్సర్ అలియాస్ అఫ్సర్ (28)లతో పాటు వీరుండే ప్రాంతాలకు చెందిన మరో ఇద్దరు మైనర్ బాలురు కలిసి ఒక ముఠాగా ఏర్పడ్డారు. ఇదే సమయంలో చెడు వ్యసనాలకు లో నయ్యారు. వీటిని అధిగమించేందుకు ద్విచక్ర వాహనాలను దొంగిలించసాగారు. ఇలా దొంగిలించిన వాహనాలను ఇతర ప్రాంతాలలో అమ్ముతూ వచ్చిన సొమ్ముతో జలా స్ గా జీవించసాగారు. కాగా ఈ ముఠా కదలికలపై పక్కా సమాచారం అందుకున్న దక్షిణ, తూర్పు మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రమేష్ నాయక్ నేతృత్వంలోని పోలీ సు బృందం గురువారం రాత్రి వీరి స్థావరంపై దాడిచేసింది. ఈ సందర్భంగా ఏడు ద్విచక్ర వాహనాలు లభ్యమయ్యాయి.

ఈ వాహనాలను హుస్సేని ఆలం, బండ్లగూడ, ఖైరతా బాద్, ఐ.ఎస్ సదన్, ఫలక్ నుమా, కాలాపత్తర్ పోలీసు స్టేషన్ల పరిధుల్లో ఈ దొంగలు దొంగిలించారు. పట్టుబడ్డ నిందితుల్లో మైనర్లయిన ఇద్దరిని జువనైల్ హోంకు తరలించగా, మిగతా ఇద్దరిని హుస్సేని ఆలం పోలీసులకు అప్పగించారు. పట్టుబడ్డ ద్విచక్ర వాహనాలను ఆయా ప్రాంతాల పోలీసులకు అప్పగించారు.

## గానుగాపూర్ దత్తాత్రేయ ఆలయ దర్శనానికి టిఎస్‌ఆర్టీసి కొత్త ప్యాకేజీ

**హైదరాబాద్ జులై 28, ప్రభాతవార్త :** కర్ణాటక ప్రముఖ పుణ్యక్షేత్రమైన గానుగాపూర్ దత్తాత్రేయ ఆలయాన్ని దర్శించుకోవాలని ఎదురుచూస్తున్న వారికి టిఎస్‌ఆర్టీసి గుడ్‌న్యూస్ తెలిపింది. హైదరాబాద్ నుంచి గానుగాపూర్ చేరు కొనేందుకు బస్సులను ఏర్పాటు చేసింది. గానుగాపూర్‌తోపాటు మహా రాష్ట్రంలోని పండరీపురం, తుల్జాపూర్ వంటి ప్రసిద్ధ ఆలయాలను సందర్శించే అవకాశం ఈ ప్యాకేజీతో కల్పించబడుతుంది. ఈ నెల జులై 31 నుంచి ప్రారంభమై ఆగస్టు 2న ముగుస్తుంది. జులై 31న హైదరాబాద్ ఎంజిబిఎస్‌లో సాయంత్రం ఆరు గంటలకు బస్సు ప్రారంభం అవుతుంది. ఆగస్టు ఒకటిన దత్తాత్రేయస్వామి ఆలయం చేరుకుంటారు. మధ్యాహ్నం 12 గంటలకు పండరిపురం బయల్దేరి సాయంత్రం 4 గంటలకు చేరుకుంటారు. అక్కడ పాండురంగస్వామి దర్శించుకుంటారు. తుల్జాపూర్ భవానీఅమ్మవారిని దర్శించుకుంటారు. మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్ తిరుగు ప్రయాణం అవుతారు. మూడోరోజు ఆగస్టు 2 ఉదయం 8:30 కు ఎంజిబిఎస్ చేరుకుం టారు. మూడురోజులపాటుసాగే ఈ యాత్రలో 2,560 రూపాయలు చార్జీగా నిర్ణయించారు. దర్శనం, భోజనం, వసతి సదుపాయాలు భక్తుల బాధ్యతే అని అధికారులు తెలిపారు.



ప్రసంగిస్తున్న జాతీయ షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ జాతీయ అధ్యక్షుడు రాగాల నాగేశ్వరరావు

## మణిపూర్ ఘటనపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జ్‌చే విచారణ జరిపించాలి

జాతీయ ఎస్సీ హక్కుల పరిరక్షణ సంస్థ జాతీయ అధ్యక్షుడు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 28, ప్రభాతవార్త:** మణిపూర్‌లో జరిగిన ఘటనపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జ్‌చే విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని, ఈ ఘటనపై యావత్ భారతదేశం ఖండించాల్సిన అవసరం ఉందని జాతీయ షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ జాతీయ అధ్యక్షుడు రాగాల నాగేశ్వరరావు అన్నారు. విద్య, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్‌లు కావవాలని మెయితి కులస్తులు తమను ఎస్టీజాబితాలో చేర్చాలని ఉద్యమంచేసిన పాపానికి మెయితీ, కుకీల మధ్య ఘర్షణలకు దారితీయడం అమానుషమని అన్నారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జాతీయ షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడఉ డి.సుదర్శన్‌బాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు కె.చెన్నకేశవులు ప్రసంగించారు. సంపన్నవర్గమైన మెయితీలకు, గిరిజన తెగలకు సంబంధించిన రిజర్వేషన్‌లను అన్వయింప చేయడాన్ని మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహా రించుకోవాలని, మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తించడంతో పాటు హత్యాకాండలో పాల్గొన్న దోషులందరిని వెంటనే బేషరతుగా ఉరితీయాలని డిమాండ్ చేశారు. రెండు నెలలుగా ఈ ప్రాంతంలో విధ్వంసకర సంఘటనలు జరుగుతున్నా కూడా రాష్ట్ర డీజీపీ, జిల్లా ఎస్పీపై చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని, వెంటనే వీరిని సస్పెండ్ చేయాలని, ఈ సంఘటనలపై పరోక్షంగా మౌనం వహిస్తూ ప్రోత్సహిస్తున్న మణిపూర్ సీఎం ఎన్.బైరేన్‌సింగ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

## స్థానిక సంస్థల పదవులకు ఎన్నికల నిర్వహణలో జాప్యంపై హైకోర్టు అసంతృప్తి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 28:** తెలంగాణలోని స్థానిక సంస్థల్లో ఖాళీగా ఉన్న స్థానాలకు ఎన్నికల నిర్వహణకు శుక్రవారంనాడు హైకోర్టులో విచారణ జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా 220 సర్పంచ్, 94 ఎంపీటీసీ, 4 జెడ్పీటీసీ, 5364 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉందని పిటీషనర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. వాదనలు విన్న హైకోర్టు... స్థానిక సంస్థల్లో ఖాళీగా ఉన్న పదవులకు ఎన్నికల నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేయడంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రభుత్వం అంగీకరిస్తే ఎన్నికలు నిర్వహించేందుకు సిద్దంగా ఉన్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం హైకోర్టుకు తెలిపింది.

### కొప్పుల ఈశ్వర్ ఎన్నిక వివాదంపై హైకోర్టులో విచారణ

మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎన్నిక వివాదంపై హైకోర్టులో విచారణ జరిగింది. కొప్పుల ఈశ్వర్ తరఫున వాదించిన న్యాయవాది... ధర్మపురి కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ పిటీషన్ కొట్టివేయాలని పేర్కొన్నారు. వివాదానికి సంబంధించి తన అభ్యంతరాలను మరోసారి పరిశీలించాలని పిటీషనర్ లక్ష్మణ్ కోరారు. ఇద్దరి మధ్యంతర పిటీషన్లపై వాదనలు విన్న ధర్మాసనం...విచారణను ఆగస్టు 2వ తేదీకి వాయిదా వేసింది.




# విజువల్ ట్రీట్‌గా 'ఖుషి' సాంగ్

డాషింగ్ హీరో ది విజయ్ దేవరకొండ, సమంత కలిసి నటిస్తున్న పాన్‌ఇండియన్ చిత్ర ఖుషి.. శివ నిర్వాణ దర్శకత్వంలో ఈసినిమా రూపొందుతోంది.. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈసినిమా సెప్టెంబర్ 1న విడుదల కాబోతోంది.. ఈ మధ్యే ఈ మూవీ షూటింగ్ పూర్తయింది.. పోస్ట్‌ప్రొడక్షన్ పనులు ప్రారంభించారు. ఇపుడు మేకర్స్ మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా ఫుల్



స్వింగ్‌లో చేపడుతున్నారు. ఈచిత్రం థర్డ్ సింగిల్‌ను రిలీజ్ చేశారు. ఖుషి అంటూ సాగే ఈ టైటిల్ సాంగ్ ఇపుడు సంగీత ప్రియులను అలరిస్తోంది.. ఈ పాటకు శివ నిర్వాణ సాహిత్యం అందించారు.. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈచిత్రాన్ని సెప్టెంబర్ 1న తెలుగుతోపాటు తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో విడుదల చేయబోతున్నారు..

# దుల్కర్ సల్మాన్ మూవీకి 'లక్కీ భాస్కర్' టైటిల్

దుల్కర్ సల్మాన్ వివిధ భాషల్లో స్టార్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు.. ఈ మలయాళ యంగ్‌స్టార్ పాన్‌ఇండియా స్థాయిలో అలరిస్తూ, ప్రస్తుత తరంఒలని ఉత్తమ నటుల్లో ఒకరిగా ఖ్యాతిని పొందారు.. ఆయన ఇపుడు పాన్‌ఇండియా పాపులర్ స్టార్ ..తన గతచిత్రం సీతారామంతో బ్లాక్‌బస్టర్ అందుకున్న ఆయన తన తదుపరి పాన్‌ఇండియా చిత్రం కోసం దర్శకుడు వెంకీ అట్లూరితో చేతులు కలిపారు. ధనుష్‌తో చేసిన సార్.. తో వెంకీ అట్లూరి బిగ్‌బ్లాక్‌బాస్టర్ అందుకున్నారు.. ఈచిత్రం సామాజిక బాధ్యత కలిగిన దర్శకుడిగా ఆయనఖ్యాతిని పెంచింది. సార్‌తో ఘన




విజయాన్ని సొంతం చేసుకున్న వెంకీ అట్లూరి ఇపుడు తన ప్రతిభను పాన్‌ఇండియా స్థాయికి తీసుకెళ్తున్నారు.. ఆయన తదుపరి చిత్రం కోసం సినీ ప్రియులుకూడ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. వంశీ అట్లూరి బ్లాక్‌బస్టర్ ఫిల్మ్ సార్ ని కూడ వారే నిర్మించటం విశేషం.. శ్రీకర స్టూడియోస్ ఈచిత్రాన్ని సమర్పిస్తోంది. దుల్కర్ సల్మాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈచిత్రాన్ని భారీస్థాయిలో రూపొందిస్తున్నారు.. ఈచిత్రం ద్వారా వెంకీ అట్లూరి మరో విభిన్న కథాంశంతో మెప్పించటానికి రెడీ అవుతున్నారు. నమ్మశక్యం కాని విధంగా ఉన్నత శిఖరాలకు చేరిన ఒక సాధారణ మనిషి కథగా ఈచిత్రం రూపొందుతోందని ప్రకటన సందర్భంగా చిత్ర నిర్మాతలు తెలిపారు. ఇపుడు ఈచిత్రానికి లక్కీభాస్కర్ అనే టైటిల్‌ను ఖరారుచేసినట్టు ప్రకటించారు.. ఇది సినిమా ప్రేమికులకు థియేటర్లలో గొప్ప అనుభూతివని కల్గించే చిత్రమవుతుందని మేకర్స్ తెలిపారు. జాతీయ అవార్డు గ్రహీత జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు.మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.




# ఆర్య పాన్‌ఇండియా మూవీ 'మిస్టర్ ఎక్స్'లో శరత్‌కుమార్

స్టార్ హీరోలు ఆర్య అండ్ గౌతమ్ కార్తీక్ ప్రధానపాత్రల్లో మను ఆనంద్ దర్శకత్వం వహిస్తున్న పాన్‌ఇండియా మూవీ మిస్టర్ ఎక్స్... ప్రముఖ నటి మంజు వారియర్ ఈచిత్రంలో కీలక



పాత్రలో నటిస్తున్నారు. ప్రిన్స్ పిక్చర్స్ పతాకంపై ఎస్.లక్ష్మణ్ కుమార్ ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈసినిమా ఫస్ట్‌లుక్ మోషన్ పోస్టర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. తాజాగా మేకర్స్ మరో బిగ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈచిత్రంలో సుప్రీం స్టార్ శరత్‌కుమార్ కీలకపాత్రలో నటిస్తున్నట్టు మేకర్స్ తెలిపారు.. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో స్టైలిష్ అండ్ ఇంటెన్స్ లుక్‌లో కన్పించారు. హై ఆక్టేవ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న మిస్టర్ ఎస్స్ యాక్షన్ సన్నివేశాలను ఇండియా, ఉగాండా, అజర్‌బైజాన్, జార్జియా దేశాల్లో చిత్రీకరిస్తున్నారు.. స్టంట్ సిల్వా యాక్షన్ కొరియోగ్రఫీ అందిస్తున్నారు. ఈచిత్రం తమిళ, మలయాళ, తెలుగు, కన్నడ, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# యూత్‌ఫుల్ ఫన్ అండ్ థ్రిల్లర్ 'జిలేబి'

ఎన్నో సక్సెస్‌ఫుల్ సినిమాలను తెరకెక్కించిన చిత్ర దర్శకుడు కె.విజయభాస్కర్ చాలావిరామం తర్వాత చేస్తున్న యూత్‌ఫుల్ ఫన్ అండ్ థ్రిల్లర్ ఎంటర్‌టైనర్ జిలేబి.. ప్రముఖ పారిశ్రామిక వేత్త గుంటూరు రామకృష్ణ, ఎస్ఆర్కే బ్యానర్‌పై ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. అంజు అశ్రాని చిత్రాన్ని సమర్పిస్తున్నారు. విజయభాస్కర్ తనయుడు శ్రీకమల్ హీరోగా పరిచ,యం అవుతున్న ఈచిత్రంలో



శివాని రాజశేఖర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. నటకిరీటి రాజేంద్రప్రసాద్ కీలకపాత్ర పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. జిలేబి హిలేరి యస్ థ్రిల్లింగ్ ఎంటర్‌టైనర్ అని టీజర్ భరోసా నిచ్చింది... తాజాగా ఈచిత్రం నుంచి ఆకు పాకు.. అనే పాటను విడుదల చేశారు.. మణిశర్మ సంగీతం ఆకట్టుకుంది.. ఈపాటలోన లీడ్ పెయిర్ కంగారు పడుతూ పరుగులు తీయటం థ్రిల్లింగ్‌గా ఉంది..

# ధనుష్ 'కెప్టెన్ మిల్లర్' టీజర్ రిలీజ్

నేషనల్ అవార్డు విన్నర్, సూపర్‌స్టార్ ధనుష్ హైబడ్జెట్ పీరియడ్ ఫిల్మ్ కెప్టెన్ మిల్లర్.. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం ధనుష్ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్ చిత్రం.2023లో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ పీరియాడికల్ ఫిల్మ్ 1930–40ల మధ్య నేపథ్యంలో తెరకెక్కుతోంది.. ఈచిత్రాన్ని టిజి త్యాగరాజన్ సత్యజ్యోతి ఫిల్మ్స్ సెంథిల్ త్యాగ రాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు.. జి.శరవరణ్, సాయి సిద్ధార్థ సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ధనుష్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు చెబుతూ చిత్ర నిర్మాతలు టీజర్‌ను విడుదల చేశ్శారు. హైదరాబాద్‌లోని ఏఏఏ సినిమాస్‌లో జరిగిన టీజర్ లాంచ్ కార్య క్రమంలో హీరో సందీప్ కిషన్‌తోపాటు పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు. అనంతరం సందీప్‌కిషన్ మాట్లాడుతూ, టీజర్ లాంచ్ హైదరాబాద్‌లో మాత్రమే జరగుతోందని, ఇది నాకు చాలా ప్రత్యేకమైన సినిమా అన్నారు. ధనుష్ అన్న స్వయంగా దర్శకత్వం వహించే 'డి50'లో నేను ఒక ప్రధాన పాత్రలో నటిస్తున్నానని, ధనుష్



అన్నకు బర్త్‌డే శుభాకాంక్షలు అంటూ తెలిపారు. టీజర్‌లో ధనుష్ బ్రిలియంట్ పెర్ఫామెన్స్‌తో ఆకట్టుకున్నారు. ప్రియాంక మోహన్, సందీప్ కిషన్, డాక్టర్ శివ రాజ్‌కుమార్‌లు టీజర్‌లో పరిచయం కావటంతో సినిమాపైభారీ అంచనాలు నెలకొన్నాయి.. ఈ ఏడాది డిసెంబర్ 15న ఈచిత్రం తెలుగు,తమిళ,హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది..

# సూపర్‌హిట్ కావాలి: 'స్లమ్ డాగ్ హజ్బెండ్' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో శ్రీలీల

సంజయ్‌రావు, ప్రణవి మానుకొండ జంటగా నటించిన చిత్రం స్లమ్ డాగ్ హజ్బెండ్.. ఈచిత్రాన్ని రిలయెన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ రిలీజ్ చేస్తోంది. మైక్ మూవీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈచిత్రానికి డాక్టర్ ఏఆర్ శ్రీధర్ దర్శకత్వం వహిస్తునానరు.. ఈనెల 29న ఈచిత్రం విడుదల కానుంది.. ఈనేపథ్యంలో తాజాగా హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ప్రముఖ దర్శకులు బాబీ, బుచ్చిబాబు సానా, కార్తీక్ దండు, స్టార్ హీరోయిన్ శ్రీలీల హాజరయ్యారు.. ప్రముఖ హీరోయిన్ శ్రీలీల మాట్లాడుతూ, భగవంత్ కేసరిలో బ్రహ్మాజీగారు, మేం సీన్స్ చేస్తున్నపుడే ఈచిత్రం గురించి తెలిసిందన్నారు. వాళ్ల అబ్బాయి సంజయ్ హీరోగా నటిస్తున్నారన్నారు బ్రహ్మాజీ గారి లాగే మంచి పెర్ఫామెన్స్ చేసి ఉంటారన్నారు. ప్రణవి తెలుగమ్మాయి




..ఇదొక గౌరవం ఉన్న ఇండస్ట్రీ అన్నారు. మన హద్దుల్లో మనం ఉండి సినిమాలు సెలక్ట్ చేసుకుంటే హద్దేదీ ఉండదన్నారు. ఎలాంటి ఇబ్బందులు రావని తెలిపారు. టీం అందరికీ ఆల్‌దిబెస్ట్ అని అన్నారు. కార్యక్రమంలో బ్రహ్మజీ, హీరో సంజయ్‌రావు, ప్రముఖ దర్శకుడు బాబీ, హీరోయిన్ ప్రణవి, చిత్ర దర్శకుడు ఏఆర్ శ్రీధర్, దర్శకుడు బుచ్చిబాబు సానా,విరూపాక్ష దర్శకుడు కార్తీక్ చందు, నిర్మాత అప్పిరెడ్డి, నిర్మాత వెంకట్ అన్నపరెడ్డి, సంగీత దర్శకుడు బీమ్స్, కమెడియన్ సప్తగిరి, హీరో సోహైల్ తదితరులు మాట్లాడారు.

# 'నీతోనే నేను' టైటిల్ పోస్టర్ లాంచ్

'సినిమా బండి' ఫేమ్ వికాష్ వశిష్ట హీరోగా మోక్ష, కుపిత కళ్లపు, హీరో యిన్లుగా శ్రీమామిడి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అంజిరామ్ దర్శకత్వంలో ఎం. సుధాకర్‌రెడ్డి నిర్మిస్తున్న చిత్రం 'నీతోనే నేను'.. ఈసినిమా టైటిల్ పోస్టర్‌ను చిత్ర నిర్మాత ఎం.సుధాకర్‌రెడ్డి బర్త్‌డే సందర్భంగా హైదరా బాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా ఆవిష్కరించారు. చిత్ర నిర్మాత ఎం. సుధా కర్‌రెడ్డి మాటాడుతూ, చదువు కునే టైంలోనే సినిమా తీయాలనే కల ఉండేదన్నారు. నాకు మంచి టీం దొరకటంతో ఇలా మీ ముందుకు రాగలిగానని అన్నారు. తమ్ముడు ప్రభాకర్‌రెడ్డి, స్నేహితుడు నవీన్‌కుమార్‌లకు థాంక్స్ అన్నారు. అంజి రామ్ గారితో నాగరాజు ఇదివరకు పనిచే శారని, అందువల్లే ఈ ప్రాజెక్టు కుదిరిందన్నారు. ఈచిత్రానికి పనిచేసిన అందరికీ థాంక్స్ అన్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతు న్నాయని, త్వరలోనే సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామ న్నారు. కార్యక్రమంలో హీరో వికాస్ వశిష్ట, దర్శకుడు అంజిరామ్, హీరోయిన్ మోక్ష, హీరోయిన్ కుషిత, ప్రభాకర్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ నవీన్, సినిమాటోగ్రాఫర్ మురళీ మోహన్, మ్యూజిక్ డైరెక్టర్ కార్తీక్ బి.కడగండ్ల, చంద్రశేఖర్‌రెడ్డి, ఆకేళ్ల పాల్గొన్నారు..



# 'మాధవే మధుసూదనా' సక్సెస్ కావాలి: విష్ణు మంచు

ఓ అమ్మాయి అబ్బాయి మనస్ఫూర్తిగా ప్రేమించుకుంటారు. వారి మధ్య అంతరాలు వారి ప్రేమకు అడ్డంకిగా ఎలా మారింది? దాన్ని వారెలా దాటి ముందుకెళ్లారు.. వారి ప్రేమ సక్సెస్ అయ్యిం దా? అనే విషయం తెలుసుకోవాలంటే మాధవే మధుసూదనా..సినిమా చూడాలంటున్నారు దర్శక, నిర్మాత బొమ్మదేవర రామచంద్రరావు.. బొమ్మదేవర శ్రీదేవి సమర్పణలో సాయి రత్న క్రియేషన్స్ పతాకంపై తేజ్ బొమ్మదేవర, రిషిక లోక్రే జంటగా బొమ్మదేవర రామచంద్రరావు దర్శక, నిర్మాణ సారథ్యంలో తెరకెక్కిన చిత్రమిది.. టీజర్‌ను తాజాగా ప్రముఖ నటుడు విష్ణు మంచు విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడారు.. ఈచిత్రం టీంకు ఆల్‌దిబెస్ట్ అన్నారు. సినీ ఇండస్ట్రీలో ఓ యాక్టర్‌కి, మేకప్‌మెన్‌కు ఉన్న బంధం భార్యాభర్తల్లాంటిదన్నారు.. నేను చిన్నతనం నుంచే చంద్రగారిని చూస్తున్నానని, ఓ రైటర్‌గా, డైరెక్టర్‌గా నిర్మాతగా సినిమా చేయటం అంత సామాన్య మైన విషయం కాదన్నారు. ఆయన మంచి మనసుకి అంతా మంచే జరుగుతుం దన్నారు.. హీరో తేజకి అభినందనలు అన్నారు.. సినిమా పెద్ద సక్సెస్ కావాలని కోరుకుం టున్నానని అన్నారు. కార్యక్రమంలో దర్శక, నిర్మాత బొమ్మదేవర రామచంద్రరావు మాట్లాడుతూ, నన్ను ఈస్థాయిలో నిలబెట్టిన మా అన్నపూర్ణ స్టూడియోస్ సంస్థకు, నాగార్జునగారికి రుణపడి ఉంటానని అన్నారు. అలాగే మోహన్‌బాబుగారికి ఫోన్ చేయగానే, నాకు అండగా ఉంటానిని చెబుతూనే సింగపూర్‌లో ఉండటం వల్ల రాలేనని



అన్నారని చెప్పారు. కార్యక్రమంలో కె.దామోదర ప్రసాద్, హీరోయిన్ రిషిక లోక్రే, హీరో తేజ్ బొమ్మదేవర, సంగీత దర్శకుడు వికాస్ బాడిన, దర్శకుడు సముద్ర, ఆదిత్య నిరంజన్, సురేష్ కొండేటి, ప్రసన్నకుమార్, వైవిఎస్ చౌదరి తదితరులు యూనిట్‌కు అభినందనలు తెలిపారు.

# విదేశీయులకు ఆన్‌లైన్‌లో యోగా నేర్పిస్తూ..



పెళ్లై.. ఇద్దరు పిల్లలు పుడితే మన ఆకృతి మన చేతిలో లేదనుకుంటాం. ఆరోగ్య సమస్యల్ని సహజమేలే అని సరిపెట్టుకుంటాం. కరణం దేవిక ఈ అభిప్రాయాన్ని తప్పని నిరూపించారు. యోగాతో తన ఆరోగ్యాన్ని చక్కదిద్దుకోవడమే కాదు చైనాలో ఎంతోమందికి ఈ విద్యని పంచి, యోగా గురువుగా మారారు. ఆ విశేషాలు తెలుసుకుందాం..

పదేళ్ల క్రితం మా పాప పుట్టినప్పుడు. శస్త్ర చికిత్స జరిగింది. ఆ తర్వాత నుంచీ భరించలేని వెన్నునొప్పి మాత్రలు వేసుకుంటే తగ్గడం. తిరిగి రావడం. ఇదే తంతు. ఇక నా జీవితం ఇంతే అనుకున్నా నిజానికి నాకు ఇంట్లోనే పరిష్కారం ఉందని తెలియలేదు. మావారు కరణం బాబూరావు యోగాసనాలు నేర్పుతారు. నా సమస్య చెబితే యోగా చేయమని సలహా ఇచ్చారు. నొప్పి తగ్గుతుందన్న ఆశతో నేర్చుకున్నా. క్రమం తప్పకుండా వేసిన ఆసనాలు నడుంనొప్పి నుంచి సాంత్వన ఇచ్చాయి. దాంతో యోగాపై ఆసక్తి పెరిగింది. 2014లో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో డిప్లొమా, పిజి డిప్లొమా ఇన్ యోగా కోర్సులు చేశా. ఇవి పూర్తయ్యాక 2016లో చైనా వెళ్లి.. 2019 వరకు అక్కడే యోగా శిక్షకురాలిగా పనిచేశా. చైనాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు గంట నుంచి రెండు గంటల పాటు యోగా సాధన చేయిస్తారు. దీనివల్ల వారికి ఒత్తిడి దూరమై పనితీరు మెరుగవుతుందని విశ్వసిస్తారు. అలా ఐటి రంగంలో పనిచేసేవారికి యోగా గురువుగా వెళ్లి నాలుగేళ్లపాటు ఆ దేశంలోనే పనిచేశా. కొవిడ్ సమయంలో అనకాపల్లి తిరిగి వచ్చేశా. అక్కడే యోగాలైఫ్ కేంద్రాన్ని ఏర్పాటుచేశా. స్థానిక యువత, ఉద్యోగులు, మహిళలు ఇలా అన్ని వర్గాల వారికీ యోగాసనాలు నేర్పిస్తున్నా. ఎనిమిది నెలలక్రితం మా రెండో పాప పుట్టింది. గతంలో నడుంనొప్పి వచ్చిందన్నా కదా తిరిగి ఆ సమస్య రాకుండా ఉండేందుకు గర్భిణిగా తగు జాగ్రత్తలు తీసుకుంటూ యోగాసనాలు సాధన చేసి రికార్డులు సాధించా. నాకు సాధ్యమైన అసనాలు మీకూ సాధ్యమవుతాయి. కాకపోతే తగిన సాధన అవసరం. ప్రస్తుత జీవనశైలి కారణంగా మహిళలకు ఎన్నో రకాల గైనిక్ సమస్యలు వేధిస్తున్నాయి. దీనికి యోగానే మంచి పరిష్కారం. ప్రస్తుతం నేను లండన్, అమెరికా, ఇండోనేషియా, థాయలాండ్ దేశాల వారికి ఆన్‌లైన్‌లో యోగా నేర్పిస్తూ, ఆదాయం పొందుతున్నా. ❑



# మధ్యాహ్నం కునుకు తీస్తున్నారా ?



మధ్యాహ్నం భోజనం తర్వాత కాసేపు నడుంవాల్చితే ప్రాణానికి ఎంత హాయో! ఆ కాసేపు విశ్రాంతి తర్వాత మెదడు పనిచేసే వేగం పెరగడమే కాదు. బడలిక తీరి శరీరమూ ఉత్తేజితమవుతుంది. అయితే, ఆ నిద్ర పరిమితికి మించితే ఆరోగ్యానికి చేటు అని ఓ తాజా అధ్యయనం. మధ్యాహ్నం నిద్ర ఎక్కువైతే స్థూలకాయం రావొచ్చు. అంతేకాదు, రక్తపోటు పెరగడం, శరీరంలో చక్కెర శాతం ఎక్కువ కావడం, నడుముచుట్టూ కొవ్వు చేరడం. లాంటి పరిణామాలే తలెత్తుతాయి. మొత్తంగా అసాధారణమైన కొవ్వులు పెరగడంవల్ల గుండె జబ్బులు, పక్షవాతం, మధుమేహం వచ్చే ముప్పు ఎక్కువవుతుంది. స్పెయిన్‌కు చెందిన 3275 మందిపైన ఈ పరిశోధన చేశారు. వీరి సగటు వయసు 40 ఏళ్లు. వీళ్లలో మహిళలు 78 శాతం. మధ్యా హ్నం నిద్రతోపాటు, వారి ఇతర జీవనశైలి అలవాట్లనీ అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం 30 నిమిషాలకు మించి నిద్రపోయే వారిలో బిఎమ్ఐ పెరుగుదల, జీవక్రియ సమస్యలు (రక్తపోటు, పక్షవాతం, టైప్-2 మధుమేహం) వచ్చే ముప్పు ఆ సమయంలో అస్సలు నిద్రపోని వారికంటే ఎక్కువని తేల్చారు. మధ్యాహ్నం నిద్ర ఎక్కువైతే.. రాత్రిళ్లు ఆలస్యంగా తినడం, లేటుగా నిద్రపోవడం లాంటి పరిస్థితులకు దారితీస్తోందట. 30 నిమిషాల్లోపు కునుకు తీసేవాళ్లలో ఈ సమస్యలేవీ లేవట. ❑

# శారీకి క్రాప్‌టాప్‌తో కొత్త లుక్

చీరకట్టు హుందాతనం మనకు సుపరిచితమే. సంప్రదాయ వేడుకలైతే డిజైనర్ బౌజ్‌లే ఇప్పుడు హంగామా, క్యాజువల్ లుక్‌కి ప్లెయిన్ బ్లౌజ్‌తో మ్యాచింగ్ మార్పులెన్ని చేసినా శారీ డ్రేప్ సెల్యూట్ చేయిస్తుంది. క్యాజువల్‌గానూ, పార్టీవేర్‌గానూ మురిపించే శారీ టాప్స్‌తో ఇప్పుడు స్టైలిష్‌గా వెలిగిపోతోంది.









## చెలి చిట్కా



దుస్తుల మీద టమాటా సాస్ పడితే.. ఆ ప్రాంతంలో గ్లిజరిన్, సబ్బు నీళ్ల చల్లి గంటయ్యాక రుద్ది ఉతికితే మరకలు మాయం. ❑

## ఆరోగ్య భాగ్యం

# పిల్లల్లో నోటి సమస్యలు



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి



పిల్లల నాలుక, చిగుళ్లు, గొంతు, దవడ లోపల, పెదవుల లోపల ఎరుపు, పసుపు, బూడిద రంగులో ఉండే చిన్న గుండ్రని పుండ్లు లేదా పొక్కుల్ని వకాత్ అల్సర్స్, నోటి పుండ్లు, నోటి పూత, స్టమటైటిస్ అని అంటారు. ఇవి 1మి.మి. నుండి కొన్ని సెం.మీ. వరకు పెరుగుతాయి. ఇవి ఒకటి లేదా ఎక్కువగా రావచ్చు దీనివల్ల నోటిలోని మ్యూకస్ పొర (ఓరల్ ఎపిథిలియమ్) డామేజ్ అవుతుంది. ఇది దాదాపు 9% పిల్లల్లో కన్పించే సాధారణ సమస్య. ఇవి 6 నెలల పసిపిల్లల నుంచి 5 సంవత్సరాల పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తుంది. 10-19 సంవత్సరాల వారిలో వ్యాధి తీవ్రత తక్కువగా ఉంటుంది. ఇవి ఎలాంటి హాని కలిగించకపోయినా నోటికి కారం, పులుపు తగిలినా చాలా ఇబ్బందిగా ఉండి తినలేరు. 1-2 వారాలకి తగ్గిపోతుంది. ఇది అంటువ్యాధి కాదు.

**కారణాలు :** చాలా వరకు ఎలాంటి కారణం కన్పించదు. ఇవి ఇన్‌ఫ్లమేషన్, ఇంటేషన్, రేడియేషన్, ఇన్ఫెక్షన్స్ వల్ల వస్తాయి. నోటి అపరిశుభ్రత, మలబద్ధకం, హార్మోన్‌లలో మార్పులు ఎసిడిటీ, విటమిన్ బి,సి, ఐరన్, ఫోలిక్ ఆసిడ్ లోపం, జలుబు, వల్ల, పోషకాహార లోపం, రక్తహీనత వల్ల వస్తుంది. క్షయ, ఎయిడ్స్ ఆస్మా, మలేరియా వంటి దీర్ఘకాలిక వ్యాధుల వల్ల, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిలో ఎక్కువగా కన్పిస్తుంది. తినేటప్పుడు, మాట్లాడేటప్పుడు అనుకోకుండా నోటిలోపలి చర్మంను దంతాలతో కొరుక్కోవడం వల్ల, పెదవులు, నోటి చుట్టూ పగలడం వల్ల, పిల్లలు ఆడుకునేటప్పుడు ఆటవస్తువుల్ని నోట్లో పెట్టుకోవడం, మురికి చేతుల్ని నోట్లో పెట్టుకోవడం, కొరకడం వల్ల కూడా నోటి పుండ్లు వస్తాయి. పోతపాలు త్రాగే పిల్లల్లో సరిగా శుభ్రపర్చని బాటిల్ వల్ల కూడా నోటి పొక్కులు వస్తాయి. దంతాలు వచ్చేటప్పుడు, వంకర, పదునుగా ఉండే దంతాలు గ్రుచ్చుకోవడం వల్ల గాట్లు పండి పుండ్లు వస్తాయి. దంతాల్ని ఎక్కువగా రుద్దడం, టూత్ బ్రష్ తగిలి చిగుళ్లకి గాయం కావడం టూత్ పేస్ట్, మౌత్ వాష్‌లోని రసాయనాల వల్ల, ఎలర్జీ, నోటి బాక్టీరియా వల్ల పొక్కులు వస్తాయి. అరుదుగా నోటి కేన్సర్ వల్ల వస్తుంది. కారంగా ఉండే ఆహార పదార్థాల్ని తినడం, మసాలాలు, వేడి సూప్‌లు తీసుకోవడం, సరిపడని పదార్థాలు తినడం వల్ల కూడా పొక్కులు వస్తాయి. జన్యుపరమైన లోపాల వల్ల కూడా నోటి పూత వస్తుంది. చాక్లె ట్, వేరు శనగ గింజలు, నట్స్, గ్రుడ్లు, చిక్కుళ్లు, స్ట్రాబెర్రీ, సిట్రస్ పండ్లు, జెల్స్, బాదం, జున్ను వంటి ఆహార పదార్థాల ఎలర్జీ వల్ల కూడ నోటి పూత వస్తుంది. సీలియాక్ డీసీజ్, క్రోన్స్ డిసీజ్, మాల్ అబ్జర్షన్ సింద్రోమ్, అజీర్తి వంటి జీర్ణాశయ, ప్రేగు వ్యాధులు, ఎసిడిటీ వల్ల కూడా నోటి సమస్యలు వస్తాయి. పెయిన్ కిల్లర్స్, బీటా బ్లాకర్స్, ఆంటి బయాటిక్స్ వంటి వందులు దుష్ప్రభావం వల్ల కూడా నోటి సమస్యలేర్పడతాయి. ఆందోళన, డిప్రెషన్, బత్తిళ్ళ వల్ల, స్ట్రెస్, భయాలవల్ల, నిద్ర సరిగా లేకపోవడం, డీ హైడ్రేషన్ వల్ల కూడా నోటిపూత వస్తుంది. స్ట్రెప్టోకాకస్, హెర్పిస్ వంటి బాక్టీరియా, వైరల్ ఇన్ఫెక్షన్స్ వల్ల, ఫెమ్ఫిగస్, హిస్టోప్లాస్మోసిస్, ఓరల్ థ్రష్ వంటి ఫంగల్ ఇన్ఫెక్షన్స్ వల్ల కూడా నోటి పొక్కులు, పండ్లు కల్గుతాయి. ❑

# ప్రసవ ఇబ్బందుల్ని తీర్చే మునగ

ప్రొటీన్లూ, విటమిన్‌లూ.. ఇతర పోషకాలు ఖరీదైన ఆహారం లో మాత్రమే ఉంటాయనుకోవడం పొరబాటు. అందుబాటులో ఉండే కూరగాయలూ, ఆకుకూరల్లోనూ పుష్కలంగా లభిస్తాయి. అలాంటివాటిల్లో మునగ ప్రత్యేకమైనది. మరిదాని గురించి తెలుసుకుందామా..

- మునగలో క్యాల్షియం, ఐరన్‌లతో పాటు ఇతర ఆరోగ్యకరమైన ప్రొటీన్‌లు, విలువైన ఖనిజాలు అధికమోతాదులో లభిస్తాయి. ఇవి ఎముక బలాన్ని పెంచుతాయి. ముఖ్యంగా మహిళల్లో ఆస్టియో పోరోసిస్ సమస్య రాకుండా కాపాడుగలవు.
- వీటి గింజలకూ రక్త శుద్ధికి తోడ్పడే లక్షణాలు ఉన్నాయి. మధుమేహ బాధితులు మునగాకు తింటే రక్తంలోని గ్లూకోజ్ నిల్వలు నియంత్రణలో ఉంటాయి.
- మునగలోని విటమిన్ సి వ్యాధి నిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. నెలసరి సమయంలో వచ్చే నొప్పులు అదుపులో ఉంటాయి.
- శ్వాసకోశ ఇబ్బందులతో బాధపడేవారికి చక్కని ఔషధం మునగ, శరీర వ్యర్థాలను బయటకు పంపించే శక్తి ఇందులోని పోషకాలకు ఉంది. ప్రసవ ఇబ్బందుల్ని తగ్గించగలవు. తల్లిపాలను వృద్ధి చేయగలవు. ❑

# రాజు పదవి



ఏ రాజ్యానికి, దేశానికి రాజు అంటే అతనిపై గురుతరమైన బాధ్యత ఉంటుంది. ప్రజల సంక్షేమమే రాజు విధి. తాను ఏ పరిస్థితులలో ఉన్న ప్రజలే ముఖ్యం అనే భావన కలిగి ఉండాలి. అందుకే రాజు పదవి అతి పవిత్రమైనది. ఏలుబడిలో రాజు అంటే శ్రీరాముని తర్వాతనే ఎవరైనా. ప్రజలకు ఏ కష్టం రాకుండా పరిపాలన సాగించింది రాములవారొక్కరే. ఆయన కాలంలో పౌరుల గృహాలకు తాళాలు వేసినట్లు ఎక్కడా కనపడదు. పౌరులు కూడా నీతి వర్తనులయి ఉండే వాళ్ళు. ఎందుచేతనంటే రాజు నీతిమంతుడు, ఆదర్శప్రాయుడు కనుక ప్రజలు కూడా అలాగే ఉండే వాళ్ళు పౌరులకు కావలసిన వస్తువులు కూడా యాదేచ్ఛగా తీసుకుని, వాళ్ళ పని అయిన తరువాత వాళ్లకు ఇచ్చేసేవాళ్ళు. వాళ్లు కూడా ఒక వస్తువు కనపడలేదు అంటే ఎవరైనా ఉపయోగార్థం తీసుకుని వెళ్లారేమో అనుకునే వాళ్ళు. అంటే పౌరులకు వాళ్లపై ఎంత నమ్మకమో అర్థం అవుతుంది. ఇదంత శ్రీ రాముని పరిపాలన మహిమ అనుకునే వాళ్ళు. అసలు శ్రీ రామరాజ్యంలో దోపిడీలు, దొంగతనాలు జరిగినట్లు కనపడదు. కోట్లాటలు, కుటుంబ కలహాలు తక్కువే. ఒక్క చాకలి వాని కుటుంబ కలహం తప్పితే మరెక్కడ కలహాలు కనిపించవు. ఆ చాకలి వాడు ఆ యెర్రి రాముడు కాబట్టి సీతమ్మను ఎలుకున్నాడు. అనే మాట శ్రీరాముల వారి మనస్సు కలచివేసింది అందుకే రాజ్య ప్రజల మనోభావాలు తెలుసుకుని శ్రీరాముల వారు ప్రవర్తించారు. రాజు అన్న తరువాత ఎవరిని కష్టపెట్టకూడదు. ఆ విధంగా రాముల వారు సీతమ్మ వారిని త్యజించాడు. తరువాత సీతమ్మవారు తన ప్రాతివత్యం నిరూపించుకోవడం జరిగింది. ఇక్కడ ప్రజల భావాలు రాముల వారు పాటించారు. అందుకే రాజు పదవి పవిత్రం పరమ పవిత్రం.



- కనుమ ఎల్లారెడ్డి

ఆధ్యాత్మికం

# తెరకు దూరంగా ..



కొవిడ్ వల్ల ఆన్‌లైన్ విద్యపై ఆధారపడ్డ వారి సంఖ్య పెరిగి పోయింది. మహమ్మారి ఉద్ధృతిలో తప్పక చేసిన డిజిటల్ పరికరాల వినియోగం ఇప్పుడు కొనసాగించాల్సి వస్తోంది. మారుతున్న సాంకేతికతను పిల్లలు అందిపుచ్చుకోవాలంటూ చాలా పాఠశాలలు ఫోన్లు, ట్యాబ్‌ల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నాయి. దీనివల్ల ఒత్తిడి, కళ్ల పొడిబారడం, తలనొప్పి లాంటి సమస్యలను పిల్లలు ఎదుర్కొంటున్నారు. వాటి నుంచి బయటపడాలంటే తల్లులు ఈ జాగ్రత్తలు పాటించాల్సిందే..

- 20 నిమిషాలకు స్క్రీన్ నుంచి విరామం తీసుకోమనండి. డిజిటల్ పరికరాలు చూసే సమయం రెండు గంటల కంటే ఎక్కువగా లేకుండా చూసుకోండి.
- 20/20 నియమాన్ని అమలులోకి తీసుకురండి. 20 నిమిషాలు స్క్రీన్ చూస్తే తర్వాతి 20 సెకన్లు దూరంగా ఉన్న వస్తువులను చూసే విధంగా దృష్టి పెట్టమని పిల్లల్ని ప్రోత్సహించండి. కళ్ల విశ్రాంతికి ఈ వ్యాయామం బాగా పనిచేస్తుంది.
- కంటి ఒత్తిడిని తగ్గించడానికి తెర వెలుతురు, కాంట్రాస్ట్ సెట్టింగులను సర్దుబాటు చేయండి. బ్లూలైట్ ఫిల్టర్‌ను ఉపయోగించండి.
- పిల్లలను స్నేహితులతో బయట ఆడుకునేలా చూడండి. డిజిటల్ పరికరాల వల్ల వచ్చే మయోపియా ప్రమాదాన్ని తగ్గించిన వారవుతారు.
- కళ్ల పొడిబారడం, నీరు కారడం, దురదలు, తలనొప్పి వంటి సమస్యలు వస్తే ప్రాథమిక దశలోనే వైద్యుల్ని సంప్రదించండి. ❑

# స్వీట్‌కార్న్ వడలు

**కావాల్సిన పదార్థాలు :** స్వీట్ కార్న్ పెద్దది- ఒకటి, జీలకర్ర - 1 టేబుల్ స్పూన్, ఎండుమిర్చిపొడి-1 టేబుల్ స్పూన్, సెనగపిండి-3 టేబుల్ స్పూన్, బొంబాయి రవ్వ-1 టేబుల్ స్పూన్, బియ్యపిండి- 1 టేబుల్ స్పూన్, సన్నగా తరిగిన కొత్తిమీర, వెల్లుల్లి, పచ్చిమిర్చి, క్యాప్సికమ్

**తయారీ :** స్వీట్‌కార్న్ ఉడికించుకుని వలిచి మెత్తగా రుబ్బుకోవాలి. ఆ తర్వాత పైన చెప్పినవి ఓ మిక్సింగ్ బౌల్‌లోకి తీసుకుని, రుబ్బిన స్వీట్‌కార్న్ మిశ్రమంలో కలుపుకోవాలి. రుచికి సరిపడా ఉప్పు వేసి వడలు మాదిరగా చేసుకోవాలి. ఆ తర్వాత వాటిని డీప్ ఫ్రై చేసుకోవాలి లేదా నాన్‌స్టిక్ పాన్‌లో కొద్ది మోతాదులో ఆయిల్ వేసుకుని డీప్ ఫై చేసుకోవాలి. ఆ తర్వాత వాటిని టమాటా, పుదీనా చెట్నీగానీ, టమాటా కెచప్‌తో గాని తింటుంటే ఆ రుచే వేరబ్బా. ❑



# మా ఘోర పరాజయానికి కారణం అదే : షై హోప్




**బ్రిడ్జ్‌టౌన్:** పిచ్ కండిషన్స్‌కు తగ్గట్లు ఓపికగా బ్యాటింగ్ చేయకపోవడమే టీమిండియాతో తొలి వన్డేలో తమ ఘోర పరాజయానికి ప్రధాన కారణమని వెస్టిండీస్ కెప్టెన్ షైహోప్ అన్నాడు. ఈ దారుణ ఓటమిపై మాట్లాడటానికి మాటలు రావడం లేదన్నాడు.

నిన్న జరిగిన తొలి వన్డేలో టీమిండియా 5 వికెట్ల తేడాతో వెస్టిండీస్‌ను చిత్తు చేసింది. ఈ విజయంతో మూడు వన్డేల సిరీస్‌లో 1,0తో ఆధిక్యంలో నిలిచింది. భారత స్పిన్నర్లు రవీంద్రజడేజా, కుల్దీప్ యాదవ్ ధాటికి ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 23 ఓవర్లలో 114 పరుగులకే కుప్ప కూలింది. విండీస్ బ్యాటర్లలో షై హోప్ మినహా అంతా విఫలమయ్యారు. భారత స్పిన్నర్లకు తోడుగా హార్దిక్ పాండ్యా, ముకేష్‌కుమర్, శార్దూల్ ఠాకూర్ తలో వికెట్ తీసారు. అనంతరం లక్ష్య ఛేధనకు దిగిన భారత్ 22.5 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 118 పరుగులుచేసి గెలుపొందింది. ఇషాన్ కిషన్ హాఫ్ సెంచరీతో రాణించాడు. స్వల్ప లక్ష్యం కావడంతో టీమిండియా బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు చేసింది.

ఈ ఘోర పరాజయంపై మ్యాచ్ అనంతరం స్పందించిన షై హోప్ ప్రపంచకప్ క్వాలిఫయర్స్ ప్రదర్శననే మళ్లీ పునరావృతం చేస్తూ చిత్తుగా ఓడిపోవడం తీవ్ర అసహనానికి గురి చేసిందన్నాడు.

ఈ ఓటమిపై ఏం మాట్లాడాలో అర్థం కావడం లేదు. అసలు మాటలు రావడం లేదు. విజయం కోసం మేం ఆడలేదనేది వాస్తవం. ఇలాంటి పిచ్‌లపై పరుగులు చేయాలంటే కాస్త ఓపికగా ఆడాలి. కానీ మా బ్యాటింగ్‌లో అదే లోపించింది. ఉరుకులాట కొంపముంచింది. సీల్స్ అత్యుత్తమ పేసర్. తప్పకుండా భవిష్యత్తులో వెస్టిండీస్ క్రికెట్‌కు అతను ఆయుధంగా మారతాడు.

ఇక భారత బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారు. ఈ తప్పుల నుంచి పాఠాలు నేర్చుకుని రెండో వన్డేల్లోనైనా కనీస పోటీనిచ్చే ప్రయత్నం చేస్తాం అని షైహోప్ చెప్పుకొచ్చాడు. ఇరు జట్ల మధ్య రెండో వన్డే శనివారం జరగనుంది. వన్డే ప్రపంచకప్ క్వాలిఫయర్స్‌లోను పేలవ ప్రదర్శన కనబరిచిన వెస్టిండీస్ తొలిసారి వన్డే ప్రపంచకప్ అర్హత సాధించలేకపోయింది.




# మూడు ఓవర్లలో 4 వికెట్లు

## జడేజా, కుల్‌దీప్ ద్వయం అరుదైన ఘనత

**న్యూఢిల్లీ:** వెస్లిండీస్‌తో తొలి వన్డేలో భారత్ భారీ విజయానికి కుల్‌జా ద్వయం అదిరిపోయే బౌలింగ్ ఓ కారణం. ఇద్దరూ కలిపి ఏడు వికెట్లు తీసి వన్డే సిరీస్ శుభారంభానికి కారణమయ్యారు. ఈ మ్యాచ్ తర్వాత కుల్‌దీప్, జడేజాల మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది. దానికి సంబంధించిన వీడియోను బిసిసిఐ షేర్ చేసింది. బంతి అందుకోగానే మూడు ఓవర్లు ముగించేలోపే నాలుగు వికెట్లు తీశావ్ ఏంటి సంగతి? అంటూ జడేజా ప్రశ్నలు వేశాడు. దానికి కుల్‌దీప్ గూగ్లీలాంటి సమాధానాలు కూడా ఇచ్చాడు. నా కంటే ముందు బౌలింగ్ చేసిన ఫాస్ట్ బౌలర్లు మంచి ఆరంభాన్ని ఇచ్చారు. ముకేశ్‌కు తొలి మ్యాచ్ అయినా కూడా చక్కగా బౌలింగ్ చేశారు. ఇక నీ బౌలింగ్‌లో వరుస వికెట్లు తీశావు. నేను కూడా వికెట్లు తీయాలనే బౌలింగ్ చేశాను. అదృష్టం కొద్దీ మూడు ఓవర్లలోనే నాలుగు వికెట్లు పడ్డాయి. ఒక టీమ్‌కు బౌలింగ్ బృందం ఇలా ఉంటేనే బాగుంటుంది అని కుల్‌దీప్ తన వికెట్ల వేట వెనుక ఆలోచన చెప్పాడు. వెస్టిండీస్‌ను తక్కువ పరుగులకే ఆలౌట్ చేయాలనే ఉద్దేశంతోనే బౌలింగ్ చేశా. రెండో ఇన్నింగ్స్‌లో బంతి ఈ విధంగా బౌన్స్ అయితే పరుగులు చేయడం కష్టం అనిపించింది అని జడేజా తన ఆలోచనలను వివరించాడు. విరాట్ కోహ్లి అద్భుతమైన క్యాచ్ పట్టాడని, ఏ బౌలర్‌కైనా తన బౌలింగ్‌లో అలాంటి క్యాచ్ పడితే ఎంతో ఆనందంగా ఉంటుంది.

ఫీల్డర్ల నుంచి ఇలాంటి మద్దతు వస్తే ఖచ్చితంగా బౌలర్లు మరింత ఆత్మవిశ్వాసంతో బౌలింగ్ చేస్తారు అని కోహ్లి క్యాచ్ గురించి జడేజా చెప్పాడు. ఆఖరిగా నీతో కలిసి వికెట్లు తీయడం చాలా ఆనందంగా ఉంది. మనిద్దరం కలిసి వికెట్లు పడగొడుతూనే ఉందాం అంటూ కుల్‌దీప్ తన ఆనందాన్ని వ్యక్తం చేశాడు. కుల్‌చా గురించి ఇన్నాళ్లు అందరూ మాట్లాడుకున్నారు. ఇప్పుడు ఈ మ్యాచ్‌తో కుల్‌దీప్, జడేజాను కలిపి కుల్‌జా అని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

# పవర్‌గ్రిడ్ ఇంటర్ రీజినల్ చెస్ టోర్నమెంట్ ప్రారంభం



**హైదరాబాద్, జులై 28,ప్రభాతవార్త:** భారత ప్రభుత్వ సంస్థ పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జులై 28నుంచి 30వరకు జరిగే పవర్‌గ్రిడ్ ఇంటర్ రీజినల్ చెస్ టోర్నమెంట్ పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. బంజారాహిల్స్‌లోని తాజ్‌డెక్కన్‌లో నిర్వహిస్తున్న ఈపోటీలను సదరన్ రీజియన్ 1 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజేష్ శ్రీవాస్తవ ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితం ఒక చెస్ గేమ్ లాంటిదని ..ఎటువంటి కదలిక, ఆలోచన ఎక్కడికి దారితీస్తుందో తెలియదన్నారు. ఈసందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులను, తమ విలువైన సమయాన్ని వెచ్చించిన క్రీడాకారులను అభినందించారు. ఈకార్యక్రమంలో ఛీఫ్ జనరల్ మేనేజర్ (అసెట్‌మెంట్) అలోక్‌కుమార్ శర్మ, ఛీఫ్ జనరల్ మేనేజర్ (ప్రాజెక్టు) సంజయ్ కుమార్‌గుప్త, చీఫ్ జనరల్ మేనేజర్ (మానవ వనరులు ) పికె హరినారాయణన్‌లతోపాటు టోర్నమెంట్ ఛీఫ్ అర్బిట్రేటర్ ఆర్.చంద్రమౌళి రాష్ట్ర చెస్ అసోసియేషన్ పాల్గొన్నారు.కాగా ఈటోర్నమెంట్‌లో పురుషులు, మహిళలతో కూడిన పవర్‌గ్రిడ్‌లోని అన్ని ప్రాంతాల నుంచి జట్లు పాల్గొంటున్నాయి. 18జట్లు (11పురుషుల -4ఆటగాళ్లు, 7మహిళ జట్లు-ఇద్దరు ఆటగాళ్లు ) మొత్తం పురుషుల-మహిళల విభాగాల్లో వ్యక్తిగత మరియు జట్టు టైటిల్ కోసం పోరాడుతున్నారు. ఈమ్యాచ్‌లన్నింటిని హైదరాబాద్‌లోని తెలంగాణ స్టేట్ చెస్ అసోసియేషన్ సమన్వయం చేస్తుంది.

# అబ్బెబ్బే నాకు అలాంటి బలహీనత లేదు

## బుకాయిస్తున్న బాబర్!

**కొలంబియా:** శ్రీలంకపై పాకిస్థాన్ టెస్టుసిరీస్ నెగ్గింది. యేడాదిగా టెస్టు విజయం లేని పాక్‌కు ఇది శుభవార్తే. అయితే ఆ టీం కెప్టెన్, స్టార్ ప్లేయర్ బాబర్ ఆజమ్ మాత్రం ఈ సిరీస్‌లో తేలిపోయాడు. ఒక్కటంటే ఒక్క ఇన్నింగ్స్‌లో కూడా పెద్దగా ఆకట్టుకోలేదు. ముఖ్యంగా లంక స్పిన్నర్ ప్రభాత్ జయసూరియను బాబర్ ఏ మాత్రం ఎదుర్కోలేకపోయాడు. ఈ సిరీస్‌లో మూడు ఇన్నింగ్స్‌ల్లో బ్యాటింగ్ చేసిన బాబర్ కేవలం 25.33 సగటుతో 76 పరుగులే చేశాడు. ఈ మూడు సార్లు ప్రభాత్ బౌలింగ్‌లోనే బాబర్ అవుటయ్యాడు. దీంతో ప్రభాత్‌ను బాబర్ ఎదుర్కోలేడని విమర్శలు వచ్చాయి. అయితే అలాంటిదేమీ లేదని బాబర్ తేల్చి చెప్పాడు. గతేడాది నుంచి ఇప్పటివరకు ప్రభాత్ బౌలింగ్‌లో బాబర్ ఏకంగా ఆరుసార్లు అవుటయ్యాడు. దీంతో బాబర్ బలహీనతను ప్రభాత్ పట్టేశాడని ఫ్యాన్స్ అంటున్నారు. అయితే ఈ వ్యాఖ్యలు ఏ మాత్రం కరెక్ట్ కాదని బాబర్ అన్నాడు. ఒక మ్యాచ్‌లో ప్రభాత్ ఏకంగా 50 ఓవర్లు వేస్తే ఏదో ఒక టైంలో నేను పొరపాటు చేయడం సహజమే అని చెప్పాడు. తను శ్రీలంక బెస్ట్ బౌలర్లలో ఒకడు. తన బౌలింగ్‌లో నేను చాలాసార్లు అవుటవడం నిజమే. అయితే దీనిపై నేను కూడా బాగా వర్క్ చేశా. చివరి ఇన్నింగ్స్‌లో పరుగులు కూడా చేశా అని బాబర్ అన్నాడు. అలాగే కేవలం తను మాత్రమే ప్రభాత్ బౌలింగ్‌లో కొంత తడబడ్డానని, మిగతా పాక్ బ్యాటర్లు మాత్రం చెలరేగారని గుర్తుచేశాడు. నేనొక్కడినే ప్రభాత్ బౌలింగ్‌లో అవుటయ్యా. కానీ మా బ్యాటర్లు అతన్ని చక్కగా ఎదుర్కోవడమే కాదు. బాగా డామినేట్ చేశారు కూడా. ఇది ఒక కెప్టెన్‌గా మంచి పాజిటివ్ విషయమే అని నవ్వేశాడు.

# చిల్లర పోగేసి కొన్న లాటరీకి జాక్‌పాట్

**తిరువనంతపురం, జులై28:** అదృష్టం ఎప్పుడు ఎవరి తలుపు తడుతుందో చెప్పలేం. లక్ కలిసొస్తే రాత్రికి రాత్రే కోటీశ్వరులవుతారు. అది కొందరు మహిళల విషయంలో నిజమైంది. కనీసం ఒక్కొక్కరి చేతిలో రూ.25 రూపాయలు కూడా లేని 11 మంది మహిళలు తమ దగ్గరున్న చిల్లరంతా జమచేసి రూ.250తో లాటరీ టికెట్ కొన్నారు. అదృష్టం కలిసి రావడంతో వీరి టికెట్‌కే లాటరీ తగిలి ఏకంగా రూ.10 కోట్ల జాక్‌పాట్ కొట్టేశారు. కేరళలోని మలప్పురం జిల్లాలో గల పరప్పనగాడి మున్సిపాలిటీలో హరిత కర్మ సేన అనే విభాగం ఉంది. ఈ బృందంలోని సభ్యులు భూమిలో కలిసిపోని వ్యర్థాలను ఇళ్లు, ఆఫీసుల నుంచి సేకరించి రీసైక్లింగ్ కోసం యూనిట్లకు పంపిస్తారు. ఇందులో పనిచేస్తున్న 11 మంది మహిళలు కొద్ది వారాల క్రితం లాటరీలో తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలనుకున్నారు. కానీ ఆ లాటరీ టికెట్ ధర రూ.250గా ఉంది. ఆ మహిళలెవరి వద్దా అంత మొత్తం డబ్బు లేదు. దీంతో తమ దగ్గరున్న చిల్లరంతా పోగు చేశారు. ఓ మహిళ అయితే ఆ చిల్లర కూడా లేక తెలిసిన వారి నుండి చేబదులు తీసుకుంది.

అలా ఆ 11 మంది రూ.250 జమచేసి లాటరీ టికెట్ కొన్నారు. కేరళ లాటరీ డిపార్ట్‌మెంట్ డ్రా తీయగా మహిళలు కొన్న టికెట్‌కు జాక్‌పాట్ తగిలింది. ఈ లాటరీ ప్రైజ్ మనీ రూ.10 కోట్లు కావడంతో ఆ మహిళల ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. మేం అంతకుముందు కూడా చాలాసార్లు లాటరీ టికెట్ కొన్నాం. కానీ ఈ సారి మేమంతా డబ్బులు జమచేసుకున్న టికెట్‌కు లాటరీ తగిలింది. మాకు జాక్‌పాట్ తగలడం సంతోషంగా ఉంది. మేమంతా కుటుంబం కోసం ఎంతో కష్టపడుతున్నాం. మాకొచ్చే జీతం డబ్బుతోనే కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాం. ఆడపిల్లల పెళ్లిళ్లు,అప్పులు, చికిత్సలు ఇలా ఆర్థికంగా ఎన్నో సమస్యలున్నాయి. ఈ డబ్బుతో మా సమస్యలు తీరుతాయి అని మహిళలు ఆనందం వ్యక్తం చేశారు.

# చైనా కంపెనీ హాయర్ ఆఫీసుల్లో ఐటి సోదాలు!

**చైనా, జులై 28:** ఇటీవలి కాలంలో అనేక చైనా సంస్థలపై భారతదేశంలో ఆదాయపు పన్ను అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కొన్నింటిలో పన్ను అవకతవకలను వారు గుర్తించారు. చైనాకు చెందిన గృహోపకరణాల తయారీ సంస్థ హాయర్ కార్యాయాలపై ఆదాయపు పన్ను శాఖ శుక్రవారం దాడులు నిర్వహించింది. ప్రధానంగా ఢిల్లీ, ముంబై, నోయిడా, పుణెతో పాటు మరికొన్ని ప్రాంతాల్లో కంపెనీకి చెందిన ప్రాంగణాల్లో ఈ దాడులు కొనసాగుతున్నాయి. కంపెనీ పెద్దఎత్తున పన్ను ఎగవేతలకు పాల్పడినట్లు అనుమానాల నేపథ్యంలో దాడులు కొనసాగుతున్నట్లు తెలిసింది. ఆదాయపు పన్ను శాఖ నిబంధనలకు అనుగుణంగా కంపెనీ ఆర్థిక రికార్డులు, లావాదేవీలు కొనసాగుతున్నాయా లేదా దానిపై పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ముంబై, పుణె రెండు ప్రాంతాల్లోనూ ఏకకాలంలో సోదాలు ప్రారంభమయ్యాయి. ఇవి ఇతర ప్రాంగణాల్లో కూడా ప్రస్తుతం కొనసాగుతున్నాయి. ఈ దాడులపై ఇప్పటి వరకు కంపెనీ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. గృహోపకరణాల మార్కెట్లో దేశంలో మంచి గుర్తింపును పొందిన హాయర్ ఇండియా చైనాకు చెందిన సంస్థ. ఇది ప్రపంచ వ్యాప్తంగా 14 యేళ్లుగా నంబర్‌వన్ బ్రాండ్‌గా కొనసాగుతోంది. ఈ క్రమంలో దేశంలో హాయర్ ఇండియా కోల్డ్ చైన్ సొల్యూషన్స్, మెడికల్ ఫ్రీజర్స్, కమర్షియల్ ఎయిర్ కండిషనింగ్ వంటి అనుబంధ విభాగాలను కూడా పరిశీలిస్తోంది. అలాగే రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌పై కూడా భారీగా పెట్టుబడిపెడుతోంది. ఇక్కడి అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తులను ఆవిష్కరిస్తున్నట్లు కంపెనీ ఏప్రిల్‌లో ప్రకటించిన విషయం విదితమే.




# రతన్‌టాటాకు 'ఉద్యోగ రత్న' అవార్డు

**ముంబై, జులై 28:** టాటా గ్రూపు అధినేత రతన్ టాటా దేశానికి అందిస్తున్న సేవల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వివిధ కంపెనీలు నెలకొల్పి, లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్నారు. ఆ సంస్థలు ఇండియా అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. దేశ, విదేశాల్లో పలు అవార్డులు, రివార్డులు ఆయనకు దాసోహం అయ్యాయి. తాజాగా మరో అవార్డు ఆయన ఖాతాలో చేరింది. 'మహారాష్ట్ర భూషణ్' తరహాలో 'ఉద్యోగ రత్న' పేరిట మరో ప్రఖ్యాత అవార్డును ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ టాటాకు తొలి అవార్డును ఇస్తున్నట్లు వెల్లడించింది. పరిశ్రమల విభాగంలో దీనిని ప్రవేశపెట్టినట్లు తెలుస్తోంది. అయితే రతన్ టాటాకు తొలి అవర్డు ఇవ్వాలన్న నిర్ణయంపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. సాహిత్యం, కళలు, సైన్స్ రంగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి మహారాష్ట్ర భూషణ్ అవార్డును ప్రభుత్వం అందచేస్తోంది. ఇదేక్రమంలో ఈ యేడాది నుంచి ఉద్యోగరత్నను కూడా ఇవ్వనున్నారు. ఏదేమైనా మొదటి అవార్డును సరైన లెజెండ్‌కు ఇవ్వడం పట్ల పారిశ్రామిక వర్గాలు హర్షం వ్యక్తంచేస్తున్నాయి. దేశంలోని అతిపెద్ద వ్యాపార సామ్రాజ్యాల్లో టాటా గ్రూప్ ఒకటి. అంచెలంచెలుగా దానిని అభివృద్ధి చేస్తూ, విజయవంతంగా ముందుకు తీసుకెళ్లడంలో రతన్ టాటా ప్రధాన పాత్ర పోషించారు. ఇప్పటికీ గ్రూప్ గౌరవ చైర్మన్‌గా ఆయన కొనసాగుతున్నారు. అయినప్పటికీ ఎంతో సింపుల్ జీవన విధానంలో పలువురికి ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు.



## ఇంటెలెక్ట్ డిజైన్ ఎరీనా లాభం రూ.93 కోట్లు

**ముంబై, జులై 28:** ఇంటెలెక్ట్ డిజైన్ ఎరీనా కంపెనీ ఈ ఆర్థిక సంవత్సరం ఫలితాలను విడుదల చేసింది. ఫలితాల తర్వాత కంపెనీ షేర్లలో భారీ ర్యాలీకి కారణమైంది. కొత్త ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో నికర ఆదాయం యేడాది ప్రాతిపదికన 36 శాతం పెరగడమే దీనికి కారణంగా తెలుస్తోంది. ఇంట్రాడేలో స్టాక్ గరిష్టంగా రూ.689.15 మార్కును తాకింది. దీంతో కంపెనీపై బెట్టింగ్ పెట్టే ఇన్వెస్టర్ల సంఖ్య భారీగా పెరుగుతోంది. కంపెనీ త్రైమాసిక పనితీరు ఆదాయం 19 శాతం పెరిగి రూ.644 కోట్లకు చేరుకున్నట్లు కంపెనీ ప్రకటిం చింది. గత యేడాది ఇదే త్రైమాసికంలో ఇంటెలెక్ట్ డిజైన్ ఎరీనా ఆదాయం కేవలం రూ.540 కోట్లుగా ఉంది. అలాగే ఈ యేడాది జూన్ త్రైమాసికం నికర లాభం రూ.93 కోట్లు కాగా, గత యేడాది ఇదే కాలంలో నికర లాభాలు 69 కోట్ల రూపాయలుగా ఉన్నట్లు వెల్లడైంది. కంపెనీ ప్రపంచవ్యాప్తంగా కొత్త డీల్స్ కుదుర్చుకోవడం ఆదాయాల పెరుగుదలకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఎవరైనా ఇన్వెస్టర్ ఈ కంపెనీ షేర్లలో ఆరు నెలల కిందట పెట్టుబడి పెట్టి దానిని ఇప్పటి వరకు కొనసాగించి ఉన్నట్లయితే వారు దాదాపు 58 శాతం రాబడిని పొందేవారు. పైగా ప్రపంచవ్యాప్తంగా కొన్ని సెంట్రల్ బ్యాంకులు, రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా, దేశ విదేశాలకు చెందిన ప్రైవేటు బ్యాంకులకు అవసరమౌన సాఫ్ట్‌వేర్లను ఈ ప్రొడక్ట్ బేస్డ్ కంపెనీ తయారుచేస్తుంటుంది. ఆర్‌బిఐ ఈ సంస్థకు అనేక సంవత్సరాలు నమ్మదగిన కస్టమర్‌గా కొనసాగడం కంపెనీకి మంచి గుర్తింపును తెచ్చిందని చెప్పుకోవచ్చు.




# వాణిజ్యం


# భారత్‌లో 'ఎఎండి' భారీ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, జులై 28:** భారత్‌లో వచ్చే ఐదేళ్లలో 400 మిలియన్ డాలర్లు అంటే రూ.3,200 కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు సెమీకండక్టర్ల తయారీ దిగ్గజ సంస్థ ఎఎండి (అడ్వాన్స్‌డ్ మైక్రో డివైజెస్) శుక్రవారం ప్రకటించింది. తాజాగా గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జరుగుతున్న 'సెమీకాన్ ఇండియా కాన్ఫరెన్స్ 2023'లో ప్రధాని నరేంద్రమోడీ సమక్షంలో ఎఎండి ఈ ప్రకటన చేసింది. ఈ పెట్టుబడుల్లో భాగంగా బెంగళూరులో ఎఎండి క్యాంపస్ నిర్మించనున్నట్లు పేర్కొంది. దీనిలో కంపెనీకి చెందిన అతిపెద్ద డిజైనింగ్, ఆర్అండ్‌డి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. 2028 నాటికి మూడు వేల మంది ఇంజినీర్లకు ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు తెలిపింది. ఈ విషయాన్ని కంపెనీ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ మార్క్ పేపర్‌మాస్టర్ పేర్కొన్నారు. '2001లో అతి తక్కువ మంది ఉద్యోగులతో ప్రారంభించాం. ఇప్పుడు 6,500 మంది ఉన్నారు. స్థానికంగా మా సమర్థ నాయకత్వంతో భారత్‌లో ఎఎండి తనదైన ముద్ర వేస్తోంది' అని మార్క్ వెల్లడించారు. సరికొత్త ఎఎండి క్యాంపస్‌ను 2023 పూర్తయ్యే లోపు ప్రారంభించే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తంచేసింది. భారీ ల్యాబ్‌తో పాటు టీమ్ వర్క్‌ను వేగవంతం చేసేందుకు అవసరమైన అత్యాధునిక పరికరాలు అందుబాటులో ఉంటాయి' అని ఎఎండి వెలువరించిన ప్రకటనలో పేర్కొంది. 5 లక్షల చదరపు అడుగుల్లో నిర్మిస్తున్న ఈ క్యాంపస్ అందుబాటులోకి వస్తే దేశవ్యాప్తంగా బెంగళూరు, ఢిల్లీ, గురుగావ్, హైదరాబాద్, ముంబైల్లో 10 చోట్ల ఎఎండి క్యాంపస్‌లున్నట్లవుతుంది. సెమీకాన్ ఇండియా కాన్ఫరెన్స్ 2023లో ఇన్వెస్టర్లను ఉద్దేశించి ప్రధాని మోడీ ప్రసంగించారు. దేశీయంగా సెమీకండక్టర్ ప్లాంట్ ఏర్పాటు చేసే వారికి ప్రభుత్వం తరపున 50శాతం ఆర్థిక సాయం అందిస్తామని ఈ సందర్భంగా మోడీ తెలిపారు. భారతీయుల కోసం సెమీకండక్టర్ల తయారీ వ్యవస్థను నెలకొల్పాలి. తొలుత ఎవరు ముందుకొస్తారో వారికే తొలి అడుగు ఆధిక్యం లభిస్తుంది. భారత్ వేగంగా సాంకేతికతను అందిపుచ్చుకొని అన్వయించుకొంటుంది. గ్రామాల్లో కూడా చౌకగా లభించే ఇంటర్నెట్, నాణ్యమైన డిజిటల్ ఇన్‌ఫ్రా, నిరంతరం విద్యుత్తు సరఫరాతో భారత్‌లో డేటా వినియోగం ఎక్కువగా ఉంది' అని అన్నారు.




# క్రిప్టో బిలియనీర్ దారుణ హత్య!

**అర్జెంటీనా, జులై 28:** అర్జెంటీనాలో దారుణ ఘటన చోటు చేసుకుంది. క్రిప్టో కరెన్సీ ఇన్ఫ్లుయెన్సర్, బిలియనీర్ ఫెర్నాండో పెరెజ్ అల్గాబా దారుణ హత్యకు గురయ్యాడు. వారం రోజులుగా ఆయన కనిపించకుండా పోయారు. చివరకు అర్జెంటీనా రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లోని ఒక కాలువ పక్కన విగత జీవిగా కనిపించాడు. ఒక సూట్ కేసులో ముక్కలు ముక్కలుగా చేయబడిన ఆయన శరీర భాగాలను గుర్తించారు. కొంతమంది పిల్లలు ఆడుకుంటుండగా వారికి రెడ్ కలర్ సూట్ కేసు కనిపించింది. ఈ విషయాన్ని వారు వారి తల్లిదండ్రులకు తెలిపారు. వారు ఈ విషయాన్ని పోలీసులకు తెలియచేశారు. పోలీసులు సూట్ కేసును తెరిచి చూడగా అందులో ఫెర్నాండో కాళ్లు, ఒక చేయి, కొన్నిభాగాలు కనిపించాయి. మరో చేయిని కాలువ సమీపంలో పోలీసులు గుర్తించారు. ఆ తర్వాత అతని తల, ఇతర భాగాలను కూడా గుర్తించారు. శరీర భాగాలను అటాప్సీకి పంపించగా కీలక విషయాలు వెలుగుచూశాయి. ఒక ప్రొఫెషనల్ ఆయన శరీరాన్ని ముక్కలు చేశాడని తేలింది. ఆయన శరీరాన్ని ముక్కలుగా నరికే ముందు మూడు సార్లు ఆయనను తుపాకీతో కాల్చారు. ఫింగర్ ప్రింట్స్, శరీరంపై ఉన్న టాటూల ఆధారంగా అది ఫెర్నాండో డెడ్ బాడీ అని నిర్ధారించారు.



# ఇండిగోకు డిజిసిఎ రూ.30 లక్షల ఫైన్

**న్యూఢిల్లీ, జులై 28:** ప్రముఖ దేశీయ విమానయాన సంస్థ ఇండిగోకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) జరిమానా విధించింది. కార్యకలాపాలు, శిక్షణ, ఇంజినీరింగ్ విధానాలకు సంబంధించిన డాక్యుమెంటేషన్‌లో వ్యవస్థీకృత లోపాలను గుర్తించిన డిజిసిఎ, రూ.30 లక్షల జరిమానా చెల్లించాలని ఇండిగోను ఆదేశించింది. ఈ మేరకు నియంత్రణ సంస్థ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఇటీవల ఇండిగోకు చెందిన ఏ321 విమానం తోక భాగం రన్‌వేను తాకింది. ఈ యేడాది తొలి ఆరు నెలల్లో ఇలాంటి ఘటన నాలుగు సార్లు చోటు చేసుకుంది. దీంతో డిజిసిఎ ఎయిర్‌లైన్‌పై ప్రత్యేక ఆడిట్ చేపట్టింది. ఈ తనిఖీల్లో సంస్థ కార్యకలాపాలు, ఇంజినీరింగ్, శిక్షణ, ఫ్లైట్ డేటా మజానిటరింగ్ వంటి విధానాల డాక్యుమెంటేషన్‌ను పరిశీలించింది. ఈ డాక్యుమెంటేషన్‌లో కొన్ని వ్యవస్థీకృత లోపాలు ఉన్నట్లు డిజిసిఎ గుర్తించింది. దీనిపై వివరణ ఇవ్వాలని ఆ మధ్య ఇండిగోకు షోకాజ్ నోటీసులు జారీచేసింది. దీంతో ఎయిర్‌లైన్ తమ స్పందనను సమర్పించింది. దీన్ని పలు స్థాయిల్లో పరిశీలించిన డిజిసిఎ, ఇండగో స్పందనతో సంతృప్తి చెందలేదు. ఈ క్రమంలోనే విమానయాన సంస్థకు 30 లక్షల రూపాయలు ఫైన్ విధిస్తున్నట్లు డిజిసిఎ తాజా ప్రకటనలో వెల్లడించింది.




# స్టాక్ సూచీలకు తప్పని నష్టాలు

**ముంబై, జులై 28:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం కూడా నష్టాల్లోనే ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాల నేపథ్యంలో వరుసగా రెండో రోజూ సూచీలు నష్టపోయాయి. ఉదయం సెన్సెక్స్ 66,266 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు చివరికి సెన్సెక్స్ 106.62 పాయింట్లు క్షీణించి 66,160.20 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 13.85 పాయింట్లు క్షీణించి 19,646.05 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో విలువ రూ.82.25గా ఉంది. బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టాటా మోటార్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టిసిఎస్ వంటి షేర్లు క్షీణించాయి. ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, మహీంద్రా అండ్ మహీంద్రా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.